RNI No. APTEL/2008/23088

తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తులసి గోల్డ్ లోన్
ఫ్రాంచైజీ ఇవ్వబడును.
మీ సొంత బిజినెస్ కు అద్భుత అవకాశం
9247758597, 9666688146

EDITOR :Boorla Venkatesham KARIMNAGAR VOLUME:18 ISSUE:140 SATURDAY ,OCTOBER 31 ,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :140 శనివారం, అక్టోబర్ 31, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

తింటే ఆసుపత్రి పాలే
మురికి కూపాల్లో ఫుడ్ తయారీ..

9 సంస్థల లైసెన్సులు రద్దు..

రాష్ట్రంలో నిబంధనలు పాటించకుండా ఆహార పదార్థాలు తయారు చేసే సంస్థలకు ఫుడ్ సేఫ్టీ అధికారులు చెక్ పెడుతున్నారు. తాజాగా జరిపిన దాడుల్లో 5,555 కిలోల పదార్థాలు సీజ్ చేశారు.



తెలంగాణలో ఫుడ్ సేఫ్టీ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. ఉమ్మడి వరంగల్, రంగారెడ్డి జిల్లాల్లో టీజీసేఫ్ అధికారులు తనిఖీలు చేపట్టారు.

యూపీలో మళ్లీ కమల వికాసం

త్వరలోనే ఉమ్మడి పౌరస్మృతి అమలు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ధీమా..



తెలంగాణ పత్రిక ప్రతినిధి: ఉత్తరప్రదేశ్‌లో మరోసారి బీజేపీ అధికారంలోకి వస్తే ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ)ని అమలు చేస్తామని కేంద్ర హోంమంత్రి ప్రకటించారు. ఉత్తరప్రదేశ్‌లో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో కేంద్ర హోంమంత్రి 2లో



బీఆర్ఎస్‌పై విమర్శల బాణాలు..
కాంగ్రెస్‌పై ప్రశ్నల అస్త్రాలు..!

ఇందిరవెల్లి వేదికగా కవిత రాజకీయ గర్జన మాటల తూటాలు పేల్చిన కవిత.. భారీగా హాజరైన జనం

పదేళ్ల పాలనలో ఆదిలాబాద్‌కు ఏం చేశారు? రైతులను పంటలు వేయొద్దంటున్న ముఖ్యమంత్రి పదవిలో ఎందుకు ఉండాలి?

బీఆర్ఎస్ పాలనపై నిలదీత

కేటీఆర్‌కు ప్రశ్నల సవాల్

రైతులను పంటలు వేయొద్దంటున్న ముఖ్యమంత్రి ఎందుకు?

రెండు పార్టీలకు ప్రశ్నల వేదికగా ఇందిరవెల్లి

తెలంగాణ పత్రిక ప్రతినిధి అదిలాబాద్ జిల్లా: తెలంగాణ రాజకీయాల్లో కల్వకుంట్ల కవిత తనదైన శైలిలో విమర్శల వాడిని పెంచారు. ఆదిలాబాద్ జిల్లా ఇందిరవెల్లి వేదికగా జరిగిన భారీ సభలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను లక్ష్యంగా చేసుకుని ప్రశ్నల వర్షం కురిపించారు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పాలనపై విమర్శలు గుప్పిస్తూనే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాలపైనా తీవ్రంగా స్పందించారు. రెండు పార్టీల రాజకీయ వైఖరిని ప్రశ్నిస్తూ తన ప్రసంగంతో సభలో రాజకీయ వేడిని పెంచారు. 2లో



రూ.1.50 లక్షల కోట్ల ప్రభుత్వ భూములను కాపాడాం

ప్రభుత్వ భూముల పరిరక్షణపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు రూ. 50 వేల కోట్ల మియాపూర్ భూముల స్వాధీనం..!

కక్షతో జైలుకు పంపారు ఎమ్మెల్యేకు నజరానాగా అప్పగిస్తే హరీశ్ రావు మామ కబ్జా పద్మాలయ స్టూడియో, ల్యాంకో భూములపై కేసులు సీఎం సూచనలతోనే విలువైన భూములు కాపాడాం

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్: మియాపూర్‌లోని 550 ఎకరాల భూములను ప్రజాప్రయోజనాలకే ఉపయోగిస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. వీటిని కొల్లగొట్టేందుకు కేసీఆర్, ఆయన బంధువులు ప్రయత్నించారని ఆరోపించారు. మియాపూర్‌లోని 550 ఎకరాల భూములను కొల్లగొట్టేందుకు కేసీఆర్, ఆయన బంధువులు అనేక రకాలుగా ప్రయత్నించారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. భూములను కొట్టేసేందుకు గోల్డ్‌స్టోన్ ప్రసాదరావు ప్రయత్నించారన్న మిగతా2లో

బియ్యం ధరల పిడుగు..

హాస్టళ్లపై భారం, విద్యార్థులకు బెంగ..!

హైదరాబాద్‌లో బియ్యం ధరలు ఆకాశాన్నంటుతున్నాయి..

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్:

సామాన్య కుటుంబాల బడ్జెట్‌ను తలకిందులు చేస్తున్న ఈ పెరుగుదల వందలాది మంది విద్యార్థులకు ఉద్యోగులకు ఆశ్రయం ఇచ్చే హాస్టళ్లపై మరింత తీవ్రంగా పడుతోంది. రోజూ వందల కిలోల బియ్యం వండే హాస్టళ్లకు ఈ ధరలు పిడుగుపాటుగా మారాయి. హైదరాబాద్ రిటైల్ మార్కెట్‌లో సన్నబియ్యం ధరలు దసరా నవరాత్రుల ముందే కిలోకు రూ.85 నుంచి రూ.90కి చేరాయి. త్వరలో రూ.100 తాకవచ్చని వ్యాపారులు అంచనా వేస్తున్నారు. కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ గణాంకాల ప్రకారం జులై నుంచి సెప్టెంబర్ మధ్య తెలంగాణలో బియ్యం రిటైల్ ధరలు 13.3 శాతం పెరిగాయి. ఈ ధరలు మరికొంత కాలం తగ్గే సూచనలు లేవని మధ్యతరగతి జేబులపై ఒత్తిడి పెరుగుతోందని నివేదికలు చెబుతున్నాయి. సరఫరా తగ్గడమే ప్రధాన కారణం. వరి సాగు విస్తీర్ణం తగ్గడం డిమాండ్ పెరగడం ఇతర రాష్ట్రాల వ్యాపారులు పెద్ద ఎత్తున కొనుగోలు చేయడంతో నిల్వలు మిగతా2లో

కరవు కాటు.. బతుకు చేటు

ఎల్ నినో ఉగ్రరూపం..! అడుగంటుతున్న భూగర్భ జలాలు, ఎండుతున్న బావులు, చుక్క నీటికి కటకట

- అసలు ఎల్ నినో అంటే ఏమిటి?
- తగ్గిన వాన.. తరుముకొస్తున్న కరవు
- వట్టిపోతున్న బావులు, బోర్లు
- బిందెలతో బారులు.. భారం మోస్తున్న మహిళలు
- ఈశాన్య రుతుపవనాలు ఆదుకుంటాయా?

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్ : ప్రకృతి వికృత రూపం దాల్చింది. ఎల్ నినో ప్రభావంతో వానలు ముఖం చాటేయడంతో రాష్ట్రంలో కరవు ఛాయలు కమ్ముకుంటున్నాయి. బావులు ఎండిపోతున్నాయి, బోర్లు వట్టిపోతున్నాయి, గ్రామాల్లో బిందెలతో బారులు తీరుతున్నారు. ఇది కేవలం నీటి సమస్య మాత్రమే కాదు. రైతు పంట నుంచి గృహిణి వంటింటి బడ్జెట్ వరకు, కరెంటు బిల్లు నుంచి కూరగాయల ధర వరకు ప్రతి జీవితాన్నీ ఈ విపత్తు తీవ్రంగా తాకుతోంది.

అసలు ఎల్ నినో అంటే ఏమిటి?

పసిఫిక్ మహాసముద్రం మధ్య, తూర్పు భాగాల్లో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు అసాధారణంగా 2లో



ప్రభుత్వ భూముల
ఆక్రమణలకు పాల్పడితే ఉపేక్షించం


హైదరాబాద్, అక్టోబరు 30 : ప్రభుత్వ భూముల పరిరక్షణలో రాజీ పడేది లేదని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. కంచె గచ్చిబౌలి నుంచి మియాపూర్ వరకు ప్రభుత్వానికి దక్కిన వరుస న్యాయ విజయాలు అని పేర్కొన్నారు. కంచె గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమిపై సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వానికి అనుకూల తీర్పు వచ్చిందని మిగతా2లో

ఎమ్మెల్సీ బరిలో వామపక్షాల చెరోదారి..!


కాంగ్రెస్‌కు మద్దతుపై తేల్చని సీపీఐ.. కొత్త ఫ్రంట్ వైపు ఇతర లెఫ్ట్ పార్టీల చూపు

డివైడ్ కానున్న గ్రాడ్యుయేట్ ఓట్లు.. కాంగ్రెస్ అభ్యర్థి విజయావకాశాలపై ఉత్కంఠ..





తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్: రాష్ట్రంలో త్వరలో జరగనున్న పట్టభద్రుల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రధాన రాజకీయ పార్టీల్లో ముందస్తు సమీకరణలు వేగవంతమయ్యాయి. ఈ ఎన్నికల్లో వామపక్షాల వైఖరి అత్యంత ఆసక్తికరంగా మారింది. గతంలో వలే ఈసారి వామపక్ష పార్టీలన్నీ ఒకే తాటిపైకి రాకుండా 'ఎవరి దారి వారిదే' అన్నట్లుగా వ్యవహరిస్తుండటంతో అధికార మిగతా2లో



ఎల్ నినో పంజా
తెల్ల బంగారం

- నల్లగొండ జిల్లాలో.. అడియాసలవుతున్న పత్తి రైతుల ఆశలు..
- ఎండల తీవ్రత, వర్షాభావంతో ఎండిపోతున్న ఎకరాల కొద్దీ చేలు
- దిగుబడి లేక, పెట్టిన పెట్టుబడులు రాక దిక్కుతోని స్థితిలో అన్నదాతలు

రాష్ట్రంలో అన్నదాతలను ప్రకృతి కన్నెర్ర మరోసారి కోలుకోలేని దెబ్బతీస్తోంది. ఒకప్పుడు రైతుకు సిరులు కురిపించి, బంగారు భవిష్యత్తును ఇచ్చిన 'తెల్ల బంగారం' ఈసారి కన్నీటి వ్యథను మిగులుస్తోంది.

2

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
GENERAL NEWS

రూ.1.50 లక్షల కోట్ల ప్రభుత్వ భూములను కాపాడాం

మియాపూర్‌లోని 550 ఎకరాల భూములను కొల్లగొట్టేందుకు కేసీఆర్, ఆయన బంధువులు అనేక రకాలుగా ప్రయత్నించారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. భూములను కొట్టేసేందుకు గోల్డ్‌స్టోన్ ప్రసాదరావు ప్రయత్నించారన్న ఆయన ఈ భూముల విషయంలోనే బీఆర్?ఎస్ రాజ్యసభ ఎంపీ దామోదరరావుకు ప్రసాదరావు ఖరీదైన కారు బహుమతిగా ఇచ్చారని అన్నారు. కొందరు అధికారులను అడ్డంపెట్టుకుని భూములు కొట్టేయాలని బీఆర్?ఎస్? నేతలు చూశారన్న సీఎం రేవంత్ రెడ్డి ఈ వివాదంలో ఆ అధికారులు కూడా అరెస్టయ్యారని తెలిపారు. మియాపూర్‌లోని 550 ఎకరాలను కాపాడేందుకు కేసీఆర్ సర్కారు ఏ ప్రయత్నం చేయలేదని అన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ఈ కేసుపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు తెలిపారు. సుప్రీంకోర్టులో బలమైన వాదనలు వినిపించి రూ.50 వేల కోట్ల ఆస్తిని కాపాడుకోగలిగామని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పు రాగానే ఈ భూములు స్వాధీనం చేసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. అవసరమైతే ఈ భూములను వేలం వేసి దళిత, బహుజనుల కోసం ఖర్చు చేస్తామని ప్రకటించారు.

కక్షతో జైలుకు పంపారు

గతంలో తాను ఎంపీగా ఉన్నప్పుడు భూ కబ్జా వ్యవహారాలపై పోరాడితే, జైలుకు పంపారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. భూములను విక్రయించి నీటిపారుదల, విద్యా, వైద్యం వంటి తదితర రంగాలకు కేటాయిస్తామన్నారు. ఈ అంశంపై క్యాబినెట్ లో చర్చిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ. 1.50 లక్షల కోట్ల విలువైన భూములు రక్షించినట్లు వెల్లడించారు.

ఎమ్మెల్యేకు నజరానాగా అప్పగిస్తే

బీఆర్?ఎస్ నాయకులు కంచె గచ్చిబౌలి, మామిడిపల్లి భూములను కొట్టేసేందుకు ప్రయత్నిస్తే న్యాయ పోరాటంలో గెలిచామని సీఎం అన్నారు. గుర్రంగూడలో అటవీ భూములను కేటీఆర్ అనుచరులు కబ్జాకు ప్రయత్నిస్తే సుప్రీం కోర్టుకు వెళ్లి కాపాడినట్లు తెలిపారు. మంచిరేవులలో 143 ఎకరాల భూమిని కేటీఆర్ రాయలసీమ బిల్డర్స్?తో కలిసి కబ్జాకు ప్రయత్నిస్తే దానిని రక్షించామన్నారు. అందులో ప్రస్తుతం పోలీసుల పిల్లల కోసం స్కూల్ నిర్మించినట్లు తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 400 ఎకరాల అటవీ భూమిని బీఆర్ఎస్?లోకి ఫిరాయించిన ఎమ్మెల్యేకు నజరానాగా అప్పగిస్తే స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

హరీశ్ రావు మామ కబ్జా

మాజీమంత్రి హరీశ్? రావు మామ హనుమంత రావు కబ్జా పెట్టిన భూములను అధికారులు సర్వే చేయకుండా అడ్డుకుంటున్నారని చెప్పారు. పైగా కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారని సీఎం రేవంత్ చెప్పారు. భూముల ఆక్రమణపై బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వంపై అనేక తప్పుడు ఆరోపణలు చేశారని ధ్వజమెత్తారు. శాసనసభలో చర్చ పెట్టి చర్యలకు దిగితే తేలు కుట్టిన దొంగల్లా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మియాపూర్ భూములపై ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వస్తే ఎందుకు బీఆర్ఎస్ నాయకులు స్పందించడం లేదని ప్రశ్నించారు. కనీసం రెవెన్యూ అధికారులను ఎందుకు బీఆర్ఎస్ నాయకులు అభినందించడం లేదని అన్నారు.

పద్మాలయ స్టూడియో, ల్యాంకో భూములపై కేసులు

ఉమ్మడి రాష్ట్రంలో పద్మాలయ స్టూడియో, ల్యాంకో భూములపై కేసులు వేసిన కేసీఆర్, హరీశ్? రావు అధికారంలోకి వచ్చిన తర్వాత ఎందుకు వాటిని స్వాధీనం చేసుకోలేదని సీఎం ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఎవరిపై కేసులు వేశారో వారితోనే కేసీఆర్, హరీశ్ రావు లాలూచీ పడ్డట్లు తెలిపారు. మియాపూర్ భూములపై ఇప్పటికైనా కుట్రలు మానుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ నేతలు భూ ఆక్రమణలపై చర్చించేందుకు అసెంబ్లీకి రావాలని సీఎం సవాల్ విసిరారు. “కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత తెలంగాణలో ఎక్కడైతే అత్యంత విలువైన ప్రభుత్వ భూములున్నాయో వాటిని తన కుటుంబ సభ్యులు, అనుచరుల మీదకు బదిలీ చేసి కొట్టేసేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. కానీ మా ప్రభుత్వం వచ్చిన తర్వాత వాటన్నింటితో పాటు మియాపూర్?లోని రూ.50 వేల కోట్ల విలువైన ఆస్తి(550 ఎకరాలు)ని న్యాయస్థానాల్లో పోరాటం చేసి కాపాడాం” - రేవంత రెడ్డి, ముఖ్యమంత్రి ఎల్బీనగర్‌లో 150 ఎకరాలను అటవీ ప్రాంతంగా మార్చామన్న సీఎం ఈ మూడేళ్లలో రూ.లక్షా 50 వేల కోట్ల విలువైన భూములను కబ్జా చెర నుంచి కాపాడినట్లు వెల్లడించారు. భూములను ఇలాగే వదిలేస్తే కేసీఆర్ ముఠా మళ్లీ కబ్జా చేస్తుందని అన్నారు. మియాపూర్? భూములను ప్రజాప్రయోజనాలకే ఉపయోగిస్తామని స్పష్టం చేశారు. భూ కబ్జాకు యత్నిస్తే ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందన్న ఆయన ఉన్నది లేనట్టుగా లేనిది ఉన్నట్టుగా కాంగ్రెస్ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్?ఎస్?కు చెందిన వార్తా పత్రికలు, టీవీల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని ఆక్షేపించారు. దొంగలందరూ ఒక్కటై కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆక్షేపించారు.

సీఎం సూచనలతోనే విలువైన భూములు కాపాడాం

సీఎం రేవంత్ రేవంత్ రెడ్డి ఆదేశం మేరకు మియాపూర్ భూములను రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి పరిశీలించారు. సర్వే నంబర్? 100,101 భూములను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఆ భూములు హెచ్ఎండీఏ అధీనంలోనే ఉన్నాయని తెలిపారు. 400 ఎకరాల భూమికి ఫెన్సింగ్ వేశామన్న ఆయన మరికొంత భూమికి ఫెన్సింగ్ త్వరలో పూర్తి చేస్తామని చెప్పారు. సెటిల్‌మెంట్ రికార్డులో ప్రభుత్వ భూమిగా ఉందని, మియాపూర్ భూమి 1949లోనే జాగీర్‌దార్ నుంచి ప్రభుత్వ పరమైందన్నారు. 1995లో ప్రారంభమైన వివాదం 23 ఏళ్ల పాటు కోర్టులో నడిచిందని వివరించారు. కోర్టుకు అన్ని రికార్డులు సమర్పించడం వల్లే భూమి దక్కిందన్నారు. సీఎం సూచనలతో విలువైన భూములు కాపాడామని కలెక్టర్ నారాయణరెడ్డి తెలిపారు. ఈ సర్వే నంబర్లలో ఉన్న నిర్మాణాల జోలికి వెళ్లడం లేదని స్పష్టం చేశారు.

బీఆర్ఎస్‌పై విమర్శల బాణాలు.. కాంగ్రెస్‌పై ప్రశ్నల అస్త్రాలు..!

తెలంగాణ రాజకీయాల్లో కల్వకుంట్ల కవిత తనదైన శైలిలో విమర్శల వాడిని పెంచారు. ఆదిలాబాద్ జిల్లా ఇందిరవెల్లి వేదికగా జరిగిన భారీ సభలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను లక్ష్యంగా చేసుకుని ప్రశ్నల వర్షం కురిపించారు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పాలనపై విమర్శలు గుప్పిస్తూనే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాలపైనా తీవ్రంగా స్పందించారు. రెండు పార్టీల రాజకీయ వైఖరిని ప్రశ్నిస్తూ తన ప్రసంగంతో సభలో రాజకీయ వేడిని పెంచారు.

బీఆర్ఎస్ పాలనపై నిలదీత

పదేళ్ల పాటు అధికారంలో ఉండి ఆదిలాబాద్ ప్రజలకు ఏమి చేశారని కవిత ప్రశ్నించారు. ప్రజల సమస్యలను పరిష్కరించకుండా, అభివృద్ధిని గాలికొదిలేసిన బీఆర్ఎస్ పార్టీ ఇప్పుడు ప్రతిపక్షంలో ఉండి గర్జన సభలు నిర్వహించడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఆదిలాబాద్ ప్రాంత అభివృద్ధి, ప్రజల సమస్యలపై గత పాలకులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని ఆమె స్పష్టం చేశారు.

కేటీఆర్‌కు ప్రశ్నల సవాల్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఉద్దేశించి కూడా కవిత ప్రశ్నలు సంధించారు. ఆదిలాబాద్‌కు వచ్చే ముందు ఈ ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని సవాల్ విసిరారు. పదేళ్ల పాలనలో ఈ ప్రాంతానికి చేసిన అభివృద్ధి ఏమిటి? ప్రజల సమస్యల పరిష్కారానికి తీసుకున్న చర్యలేమిటి? అనే అంశాలపై స్పష్టత ఇవ్వాలని నిలదీశారు.

రైతులను పంటలు వేయొద్దంటున్న ముఖ్యమంత్రి ఎందుకు?

మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వంపై కవిత చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి. రైతులను పంటలు వేయొద్దని చెప్పే ముఖ్యమంత్రి పదవిలో ఎందుకు ఉండాలని ఆమె ప్రశ్నించారు. చరిత్రలో ఏ ముఖ్యమంత్రీ రైతులను పంటలు సాగు చేయవద్దని చెప్పలేదని వ్యాఖ్యానించారు. వ్యవసాయాన్ని నమ్ముకుని జీవించే రైతులకు సాగు విషయంలో ఆంక్షలు విధిస్తే వారి పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. పంటలు వేయవద్దని చెబుతున్న ప్రభుత్వం రైతులకు ఎంత నష్టపరిహారం చెల్లిస్తుందో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. రైతుల శ్రమ, పెట్టుబడి, కుటుంబాల జీవనాధారాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు.

రెండు పార్టీలకు ప్రశ్నల వేదికగా ఇందిరవెల్లి

ఇందిరవెల్లి వేదికగా కవిత చేసిన విమర్శలు తెలంగాణ రాజకీయాల్లో చర్చకు దారితీశాయి. ఒకవైపు గత బీఆర్ఎస్ పాలనను ప్రశ్నిస్తూ, మరోవైపు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రైతుల సమస్యలపై నిలదీస్తూ ఆమె ప్రసంగం సాగింది. ముఖ్యంగా రైతుల సాగు, నష్టపరిహారం అంశాలను ప్రస్తావించడం సభలో రాజకీయ చర్చకు కేంద్రబిందువుగా నిలిచింది. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ఒకే వేదికపై నుంచి ప్రశ్నలు సంధించిన కవిత వ్యాఖ్యలు రానున్న రోజుల్లో తెలంగాణ రాజకీయాల్లో ఎలాంటి పరిణామాలకు దారితీస్తాయన్నది ఆసక్తికరంగా మారింది.

ఎమ్మెల్సీ బరిలో వామపక్షాల చెరోదారి..!

రాష్ట్రంలో త్వరలో జరగనున్న పట్టభద్రుల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రధాన రాజకీయ పార్టీల్లో ముందస్తు సమీకరణలు వేగవంతమయ్యాయి. ఈ ఎన్నికల్లో వామపక్షాల వైఖరి అత్యంత ఆసక్తికరంగా మారింది. గతంలో వలే ఈసారి వామపక్ష పార్టీలన్నీ ఒకే తాటిపైకి రాకుండా ‘ఎవరి దారి వారిదే’ అన్నట్లుగా వ్యవహరిస్తుండటంతో అధికార కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో కలవరం మొదలైంది.

కాంగ్రెస్‌కు మద్దతుపై సీపీఐ మౌనం

కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చే అంశంపై సీపీఐ నాయకత్వం ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. క్షేత్రస్థాయిలో సీపీఐ వైఖరి కాంగ్రెస్‌కు సానుకూలంగానే ఉన్నప్పటికీ, నిర్ణయాన్ని ప్రకటించడంలో జరుగుతున్న ఆలస్యం రాజకీయ వర్గాల్లో పలు అనుమానాలకు తావిస్తోంది. గతం కంటే భిన్నంగా ఈసారి మద్దతు ఇచ్చే క్రమంలో సీపీఐ కొన్ని స్పష్టమైన హామీలను ఆశిస్తోందా? లేక అంతర్గత చర్చల వల్లనే ఆలస్యమవుతుందా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

కొత్త ఫ్రంట్ దిశగా ఇతర వామపక్షాలు:

మరోవైపు, సీపీఐ మినహా ఇతర వామపక్ష పార్టీలు సీపీఎం నేతృత్వంలో ప్రత్యేక ఫ్రంట్‌గా ఏర్పడి తమ స్వతంత్ర అభ్యర్థిని బరిలోకి దింపే ప్రయత్నాల్లో ఉన్నాయి. శిఇక్కడ ఫ్రంట్‌లోని భాగస్వామ్య పార్టీల పేర్లు, అభ్యర్థి పేరు రాయాలిరి ఈ బహుముఖ పోటీ వల్ల ప్రధానంగా గ్రాడ్యుయేట్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్‌కు పడాల్సిన వామపక్ష సానుభూతిపరుల ఓట్లు చీలిపోయే ప్రమాదం కనిపిస్తోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

ప్రతి ఓటూ కీలకమే.. రంగంలోకి కాంగ్రెస్ పెద్దలు:

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాల్లో ప్రతి ఓటూ ఎంతో విలువైనది కావడంతో, వామపక్షాల మద్దతు ఏ వైపు మళ్లుతుందనేది తుది ఫలితాలను ప్రభావితం చేయనుంది. శిఇక్కడ ఎన్నికల పోలింగ్ తేదీ, పోటీలో ఉన్న ప్రధాన పార్టీల అభ్యర్థుల వివరాలు రాయాలిరి ఈ నేపథ్యంలో నష్ట నివారణ చర్యలు చేపట్టిన కాంగ్రెస్ అగ్రనేతలు, వామపక్ష నాయకులతో చర్చలు జరిపి మద్దతు కూడగట్టేందుకు తీవ్రంగా యత్నిస్తున్నారు. సీపీఐ నాయకత్వం రాబోయే రెండు మూడు రోజుల్లో తమ తుది నిర్ణయాన్ని వెల్లడించే అవకాశం ఉంది. అప్పటివరకు వామపక్షాల మద్దతు ఎవరికి దక్కుతుందనే అంశంపై రాజకీయ ఉత్కంఠ కొనసాగనుంది...

కరవు కాటు.. బతుకు చేటు

పసిఫిక్ మహాసముద్రం మధ్య, తూర్పు భాగాల్లో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు అసాధారణంగా పెరగడాన్ని ఎల్ నినో అంటారు. ఈ వేడి వల్ల వాతావరణ గాలుల వ్యవస్థ దెబ్బతిని, భారత్‌కు తేమను మోసుకొచ్చే గాలులు బలహీనపడి వర్షాలు తగ్గుతాయి. గతంలో తీవ్ర కరవు ఏర్పడిన సంవత్సరాలు ఎల్ నినోతో ముడిపడి ఉన్నాయి. అయితే ప్రతిసారీ ఇదే ఫలితం వస్తుందని చెప్పలేమని, ఇతర వాతావరణ అంశాలు ప్రభావాన్ని పెంచవచ్చు లేదా తగ్గించవచ్చని వాతావరణ రంగ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

తగ్గిన వాన.. తరుముకొస్తున్న కరవు

ఈ ఏడాది ఎల్ నినో బలపడుతున్న సంకేతాలు ముందునుంచే కనిపించాయి. నైరుతి రుతుపవనాల సీజన్ దేశవ్యాప్తంగా వర్షపాత లోటుతో ముగిసింది. తెలంగాణలో జులై ప్రారంభంలోనే పరిస్థితి ఆందోళనకరంగా మారింది. వర్షపాతం గణనీయంగా తగ్గి రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో తీవ్ర లోటు ఏర్పడింది. జిల్లా స్థాయి వర్షపాత వివరాలు సైతం పరిస్థితి తీవ్రతను స్పష్టం చేస్తున్నాయి.

వట్టిపోతున్న బావులు, బోర్లు

వర్షాలు తగ్గడంతో భూగర్భ జలాల రీఛార్జి తీవ్రంగా దెబ్బతింది. అనేక జిల్లాల్లో భూగర్భ జలమట్టం గణనీయంగా పడిపోయింది. రాష్ట్రంలో వందలాది గ్రామాలు అత్యంత ప్రమాదకర స్థితిలో ఉండగా, వేలాది గ్రామాలపై ఓ మోస్తరు ప్రభావం ఉందని అధికారులు వర్గీకరించారు. బావుల్లో చుక్క నీరు లేకపోవడం, కొత్తగా బోర్లు వేయించేందుకు పొలాల్లో రాత్రింబవళ్లు డ్రిల్లింగ్ యంత్రాలు తిరగడం ఈ సంక్షోభానికి సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి. రైతులు బోర్ల లోతు పెంచుతూ వేలాది రూపాయల అదనపు భారాన్ని మోస్తున్నారు.మరోవైపు వర్షాభావం, ఎల్ నినో కారణంగా జలాశయాల్లో నీటి నిల్వలు పడిపోయి తాగునీటి సంక్షోభం పొంచి ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే నీటి కష్టాలు మొదలవ్వడంతో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

బిందెలతో బారులు.. భారం మోస్తున్న మహిళలు

నీటి కొరత ఉన్నచోట ఆ భారం ఎక్కువగా మహిళలు, పిల్లలపైనే పడుతోంది. నీటి ట్యాంకర్ వచ్చే సమయానికి బిందెలు, బకెట్లతో గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోంది. రోజువారీ కూలి పనులు మానుకుని నీటి కోసం మైళ్ల దూరం తిరగడం వల్ల కుటుంబ ఆదాయం కూడా దెబ్బతింటోందని బాధిత మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రైతు గుండెల్లో గుబులు

తెలంగాణ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయమే వెన్నెముక, వానాకాలంలో వరి ప్రధాన పంట. గతంలో ఎల్ నినో ఏర్పడిన సంవత్సరాల్లో రాష్ట్రంలో పంట ఉత్పత్తులు, దిగుబడులు గణనీయంగా తగ్గాయి. ఈసారి యాసంగి (రబీ) పంటలపైనా ముప్పు పొంచి ఉంది. ఎల్ నినో ప్రభావం సుదీర్ఘ కాలం కొనసాగే అవకాశం ఉండటంతో, నేలలో తేమ తగ్గడం, భూగర్భ జలాలు అడుగంటడం, సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదు కావడం పంటలకు, రైతు జీవనోపాధికి తీవ్ర ఇబ్బందులు తెచ్చిపెడతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

జేబుకు చిల్లు.. కూరగాయల నుంచి కరెంటు వరకు

ఈ సంక్షోభం పట్టణ ప్రజలకూ తప్పదు. పంట దిగుబడి తగ్గితే కూరగాయలు, నూనెలు, ఇతర నిత్యావసరాల ధరలు ద పెరిగే ప్రమాదం ఉంది. ఎల్ నినో వల్ల ఆహార ధరల పెరుగుదలతో పాటు ద్రవ్యోల్బణం పెరిగే అవకాశముందని పలు పరిశోధన నివేదికలు పేర్కొంటున్నాయి. అధిక ఉష్ణోగ్రతల వల్ల విద్యుత్ డిమాండ్ అనూహ్యంగా ఎగబాకుతోంది. మరోవైపు జలాశయాల్లో నీటిమట్టం తగ్గడం వల్ల జలవిద్యుత్ ఉత్పత్తి కూడా తగ్గే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

ఈశాన్య రుతుపవనాలు ఆదుకుంటాయా?

ఈ ప్రశ్నకు నిరాశాజనక సమాధానమే వినిపిస్తోంది. ఈశాన్య రుతుపవనాలు తమిళనాడు, కోస్తాంధ్ర ప్రాంతాలకు కొంత ఊరట ఇవ్వవచ్చు కానీ, తెలంగాణ ప్రాంతానికి పెద్దగా ప్ర యోజనం ఉండకపోవచ్చని వాతావరణ నిపుణులు భావిస్తున్నారు.

ముందున్న మార్గం ఏమిటి?

కరవును పూర్తిగా ఆపడం మనచేతుల్లో లేకపోయినా, దాని ప్రభావాన్ని తగ్గించుకునే చర్యలు చేపట్టాలని నిపుణులు సూచిస్తున్నారు. నీటి సంరక్షణ, బిందు, తుంపర సేద్యం పద్ధతులు పాటించడం, ఎక్కువ నీరు తాగే పంటల నుంచి ప్రత్యామ్నాయ పంటలకు మారడం, వాతావరణానికి అనుగుణమైన వ్యవసాయ పద్ధతులను వేగవంతం చేయడం అత్యవసరం. ఇప్పటికే శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ఎల్ నినో ప్రభావాన్ని తట్టుకునేందుకు రైతుల కోసం పంటల ప్రత్యామ్నాయ ప్రణాళికను విడుదల చేసింది. ముందు జాగ్రత్తగా గ్రామాల వారీగా నీటి లభ్యతను అంచనా వేసి తాగునీటికి ప్రథమ ప్రాధాన్యం ఇవ్వడం, చెరువులు, కుంటల పునరుద్ధరణ వంటి చర్యలను ప్రభుత్వం వేగవంతం చేయాల్సి ఉంది. కరవు కాటు పడకుండా, ప్రజల బతుకు దెబ్బతినకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం, సమాజంపై ఉంది...

బియ్యం ధరల పిడుగు..

సరఫరా తగ్గడమే ప్రధాన కారణం. వరి సాగు విస్తీర్ణం తగ్గడం డిమాండ్ పెరగడం ఇతర రాష్ట్రాల వ్యాపారులు పెద్ద ఎత్తున కొనుగోలు చేయడంతో నిల్వలు తగ్గాయని వ్యాపార వర్గాలు అంటున్నాయి. ఈ ఏడాది ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తగ్గడం కూడా ధరలపై ప్రభావం చూపింది. నిల్వల దాచివేత అనుమానాలు వినిపిస్తున్నాయి. హైదరాబాద్‌లో వేలాది హాస్టళ్లు ఉన్నాయి. ఇతర జిల్లాల నుంచి వచ్చి చదువుకునే విద్యార్థులు ఉద్యోగాల కోసం వచ్చే యువతులు యువకులు వీటిపైనే ఆధారపడుతున్నారు. ఎక్కువ మంది నెలవారీ రుసుముతో భోజనం వసతి కలిపి తీసుకుంటారు. అంటే బియ్యం ధర పెరిగినా రుసుము వెంటనే పెంచలేని పరిస్థితి నిర్వాహకులకు ఉంటుంది. నిర్వాహకులు నష్టం భరించలేక కొన్నిచోట్ల మెనూలో మార్పులు చేస్తున్నారని మరికొన్నిచోట్ల రుసుము పెంచక తప్పదని చెబుతున్నారని సమాచారం. రుసుము పెరిగితే ఆ భారం ఎక్కువగా మధ్యతరగతి పేద కుటుంబాల తల్లిదండ్రులపై పడుతుంది. పిల్లలను చదివించేందుకు ఇప్పటికే అప్పులు చేస్తున్న కుటుంబాలకు ఇది మరో దెబ్బ. భోజన నాణ్యత తగ్గుతుందేమోనన్న ఆందోళన విద్యార్థుల్లో కనిపిస్తోంది. ధరల నియంత్రణకు ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకుంటోంది. హైదరాబాద్‌లో బియ్యం వ్యాపారులు తమ దుకాణాల్లో రకం నిల్వ కిలో ధర వివరాలను బోర్డులపై ప్రదర్శించాలని ఆదేశాలు జారీ అయ్యాయి. నిల్వల దాచివేతపై ప్రభుత్వం నిఘా పెట్టింది. అయితే హాస్టళ్లు మెస్‌లు చిన్న హోటళ్ల వంటి సంస్థాగత వినియోగదారులకు ప్రత్యేక ఊరట కల్పించాలని లేదంటే రేషన్ బియ్యం రూపంలో సాయం చేయాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. వచ్చే సీజన్‌లో కొత్త పంట ఎంత వస్తుందనే దానిపైనే ధరల భవిష్యత్తు ఆధారపడి ఉందని మిల్లర్లు అంటున్నారు. అప్పటివరకు ఈ భారం తప్పదనే ఆందోళన హాస్టల్ నిర్వాహకుల్లో ఉంది. విద్యార్థులకు నాణ్యమైన భోజనం నిర్వాహకులకు గిట్టుబాటు రెండూ దక్కేలా ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు....

ఎల్ నినో పంజా తెల్ల బంగారం

రాష్ట్రంలో అన్నదాతలను ప్రకృతి కన్నెర్ర మరోసారి కోలుకోలేని దెబ్బతీస్తోంది. ఒకప్పుడు రైతుకు సిరులు కురిపించి, బంగారు భవిష్యత్తును ఇచ్చిన ‘తెల్ల బంగారం’ ఈసారి కన్నీటి వ్యథను మిగులుస్తోంది. గ్లోబల్ వార్మింగ్, ఎల్ నినో ప్రభావం కారణంగా నల్లగొండ జిల్లాలో పత్తి సాగు చేసిన రైతులు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు. ఆశలతో వేల రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేసిన పంట కళ్లెదుటే ఎండిపోతుండటంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు.

పగుళ్లు తేలిన నేలలు.. వాడిపోయిన మొక్కలు: పత్తి పంట ఎదుగుదలకు అత్యంత కీలకమైన సమయంలో వానలు మొహం చాటేశాయి. దీనికితోడు ఎండల తీవ్రత పెరగడంతో పొలాలు నెర్రెలు బారి, పగుళ్లు తేలాయి. మొక్కలు ఎదగకుండానే వాడిపోయి నేలచూపులు చూస్తున్నాయి. పూత, పిందె దశలో వర్షాభావం తీవ్ర ప్రభావం చూపడంతో కాయలు సరిగా ఏర్పడలేదు. ఒకవేళ కొద్దిపాటి కాయలు కాసినప్పటికీ, అందులో పింజ నాణ్యత పూర్తిగా దెబ్బతిన్నదని రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. **తడిసిమోపెడైన పెట్టుబడులు.. అంతులేని అప్పులు:** విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు, కూలీల ఖర్చులు విపరీతంగా పెరిగిపోయిన ఈ రోజుల్లో.. ఎకరా సాగుకు రైతులు తడిసిమోపెడైన మొత్తాన్ని వెచ్చించారు. కానీ క్షేత్రస్థాయి పరిస్థితులు చూస్తే కనీసం పెట్టుబడి పెట్టిన రూపాయి కూడా వెనక్కి వచ్చే పరిస్థితి లేదు. గతంలో ఎకరాకు వచ్చే దిగుబడిలో కనీస భాగం కూడా దక్కేలా లేదని, పెరిగిన అప్పులకు వడ్డీలు ఎలా కట్టాలో తెలియక రైతులు మనోవేదనకు గురవుతున్నారు. **ప్రభుత్వ తక్షణ జోక్యం అవసరం:** అన్నదాతలను ఆదుకునేందుకు ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన రంగంలోకి దిగాలని వ్యవసాయ రంగ నిపుణులు, రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా పత్తి పంట నష్టపోయిన ప్రతి ఎకరాను వ్యవసాయ, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే చేయాలని కోరుతున్నారు. నష్టపోయిన రైతులను ఆదుకునేలా ఎకరాకు తగిన ఆర్థిక పరిహారాన్ని ప్రకటించాలని, భవిష్యత్తులో ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా సర్వస్వం కోల్పోతున్న పత్తి రైతును ఆదుకోకపోతే, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలే ప్రమాదం ఉందని విశ్లేషిస్తున్నారు..

ప్రభుత్వ భూముల ఆక్రమణలకు పాల్పడితే ఉపేక్షించం

సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వానికి అనుకూల తీర్పు వచ్చిందని వెల్లడించారు. హైదరాబాద్‌లో ఈరోజు (శుక్రవారం) మీడియాతో మంత్రి పొంగులేటి మాట్లాడారు. తాజాగా మియాపూర్ భూముల విషయంలోనూ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో విజయం వరించిందని తెలిపారు. ప్రభుత్వ భూములను కాపాడుతాం.. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న భూ వివాదాల పరిష్కారంపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా దృష్టి సారించారని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. రెవెన్యూ, న్యాయశాఖ, ప్రభుత్వ న్యాయవాదుల మధ్య సమన్వయంతో న్యాయపోరాటం చేస్తున్నామని చెప్పుకొచ్చారు. పాత భూ రికార్డులు, రెవెన్యూ ఆధారాల పరిశీలనతో ప్రభుత్వ హక్కులను పరిరక్షిస్తు న్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములు.. రాష్ట్ర ప్రజల ఉమ్మడి ఆస్తి అని ఉద్ఘాటించారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరి ంచారు. న్యాయపోరాటంలో కీలక పాత్ర పోషించిన రెవెన్యూ అధికారులు, న్యాయ నిపుణులకు మంత్రి అభినందనలు తెలిపారు. భవిష్యత్తు తరాల ప్రయోజనాల కోసం ప్రభుత్వ భూములను కాపాడుతామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు.

యూపీలో మళ్లీ కమల వికాసం..

శుక్రవారం కీలక వ్యాఖ్యలు చేశారు. యూపీలో మళ్లీ బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అప్పుడు రాష్ట్రంలో ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ)ని అమలు చేస్తామని ప్రకటించారు. ఇప్పటికే దీనిని అనేక రాష్ట్రాల్లో అమలు చేస్తున్నామని వెల్లడించారు.

మమ్మల్ని ఎవరూ కదిలించలేరు!

ప్రస్తుతం యూపీలో బీజేపీ ప్రభుత్వం సుస్థిరంగా ఉందని, దానిని ఎవరూ కదిలించలేరని అమిత్ షా అన్నారు. “యూపీలో బీజేపీ ప్రభుత్వం అంగదుడి పాదం లాంటిది. దీనిని ఎవరూ కదిలించలేరు. బీజేపీ మళ్లీ యూపీలో ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. ఇందులో ఎలాంటి సందేహం లేదు” అని పేర్కొన్నారు. మరోవైపు సమాజ్?వాదీ పార్టీ ఇకపై యూపీలో అధికారంలోకి రాదని అమిత్ షా అన్నారు. “అఖిలేశ్? బాబూ, గుర్తుంచుకోండి. వచ్చే 30 ఏళ్ల వరకు మీ పార్టీ ఉత్తరప్రదేశ్?లో ప్రభుత్వం ఏర్పాటు చేయలేదు. ప్రజలు మీ మూడో తరానికి కూడా క్షమించరు” అని అన్నారు. ఈ సందర్భంగా 1990 అక్టోబర్? 30న అయోధ్యలో కరసేవకులపై పోలీసులు జరిపిన కాల్పులను అమిత్ షా ప్రస్తావించారు. అయోధ్య రామమందిర నిర్మాణం కోసం పోరాడుతున్న కరసేవకులపై సమాజ్?వాదీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పోలీసులు కాల్పులు జరిపారని ఆయన గుర్తు చేశారు. “నేను సమాజ్?వాదీ పార్టీని అడగాలని అనుకుంటున్నాను. ఏ ప్రాతిపదికన మీరు ప్రభుత్వం ఏర్పాటు గురించి మాట్లాడుతున్నారు? మీరు రామభక్తులపై కాల్పులకు ఆదేశించారు. కానీ మేము రామమందిరాన్ని నిర్మించాం” అని పేర్కొన్నారు.

పట్వారిగూడెం పాఠశాలలో చిన్నారుల కోసం ప్రత్యేక తరగతి గది ప్రారంభం

-ఆటపాటలతో విద్యాబోధనకు ప్రత్యేక ఏర్పాట్లు చేసిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

తెలంగాణ పత్రిక -- దమ్మపేట, అక్టోబర్ 30





దమ్మపేట మండలం పట్వారిగూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చిన్నారులకు ఆటపాటలతో విద్యాబోధన అందించేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక తరగతి గదిని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శుక్రవారం ప్రారంభించారు. చిన్నారుల వయసుకు తగినట్లుగా ఆట వస్తువులు, ఆకర్షణీయమైన బోధనా సామగ్రిని అందుబాటులో ఉంచారు. ఆటపాటల ద్వారా విద్యను నేర్చుకునే విధానం చిన్నారుల్లో చదువుపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు ఆలోచనా శక్తి, సృజనాత్మకతను అభివృద్ధి చేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతా ల్లోని ప్రభుత్వ పాఠశాలల్లోనూ నాణ్యమైన విద్యతో పాటు ఆహ్లాదకరమైన విద్యా వాతావరణాన్ని కల్పించేందుకు ఇలాంటి ఏర్పాట్లు దోహదపడతాయన్నారు. చిన్నారులకు చిన్ననాటి నుంచే చదువుపై మక్కువ పెరిగేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కూరం అర్జున్ రావు, మండల విద్యాశాఖ అధికారి జగపతి రావు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి, ఉపసర్పంచ్ బొల్లికొండ నాగేశ్వరరావు, వాసం శ్రీనివాసరావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు రెడ్డిమల్ల వెంకటేశ్వరరావు, కోటగిరి యుగేంద్రరావు, చెలికాని ప్రసాద్, వాసం వేణు తదితరులు పాల్గొన్నారు.

జనగణనలో బీసీ కులగణన కాలం చేర్చాలి

-ఎస్సీ--ఎస్టీ, బీసీ, రైతు డిక్లరేషన్ హామీలను అమలు చేయాలి..!

-బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ డిమాండ్

కామారెడ్డి ,అక్టోబర్ 30, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కేంద్ర ప్రభుత్వం నిర్వహించనున్న 2027 జనగణనలో బీసీ కులగణన కాలమ్‌ను చేర్చాలని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రకటించిన బీసీ, ఎస్సీ--ఎస్టీ, రైతు డిక్లరేషన్ల హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని బహుజన లెఫ్ట్ ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ఈ డిమాండ్ల సాధన కోసం బహుజన లెఫ్ట్ ఫ్రంట్ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 2026 అక్టోబర్ 23 నుంచి నవంబర్ 2 వరకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లా కేంద్రాల్లో నిర్వహించనున్న రౌండ్ టేబుల్ సమావేశాలను జయప్రదం చేయాలని ఆయన ప్రజాస్వామికవాదులు, సామాజిక న్యాయ ఉద్యమకారులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ సంఘాలు, రైతు సంఘాలు, కార్మిక సంఘాలు, విద్యార్థి, యువజన సంఘాలకు విజ్ఞప్తి చేశారు. ఈరోజు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో దండి వెంకట్ మాట్లాడుతూ, దేశంలో సామాజిక న్యాయం సాధించాలంటే కులాలవారీగా జనాభా లెక్కలతో పాటు ప్రజల సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి స్థితిగతులపై సమగ్ర సమాచారం సేకరించి ప్రజల ముందుంచాల్సిన అవసరం ఉందన్నారు. బిఎల్ ఎఫ్ రాష్ట్ర నాయకులు ఎస్. సిద్ది రాములు మాట్లాడుతూ దేశ జనాభాలో బీసీలకు సంబంధించిన కచ్చితమైన గణాంకాలు అందుబాటులో ఉంటేనే విద్య, ఉద్యోగాలు, రాజకీయ ప్రాతినిధ్యం, సంక్షేమ పథకాలు, బడ్జెట్ కేటాయింపుల్లో జనాభా దామాషా ప్రకారం న్యాయం చేయడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. బిఎల్ ఎఫ్ రాష్ట్ర నాయకురాలు సబ్బని లత మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్వహించే జనగణనలో బీసీల కులాలవారీ జనాభా వివరాలను నమోదు చేయడానికి ప్రత్యేక కాలమ్‌ను చేర్చాలని ఆమె డిమాండ్ చేశారు. బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కోయడ నర్సింహులు మాట్లాడుతూ కులగణన ద్వారా వెలుగులోకి వచ్చే సామాజిక, ఆర్థిక అసమానతలను తొలగించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పష్టమైన విధానాలను రూపొందించాలని కోరారు. బిఎల్ ఎఫ్ రాష్ట్ర కమిటి సభ్యులు మేత్రి రాజశేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ప్రకటించిన బీసీ, ఎస్సీ--ఎస్టీ, రైతు డిక్లరేషన్ల హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరించకుండా, వాటి అమలుకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి బిఎల్ ఎఫ్ జిల్లా కన్వీనర్లు కె.మధు, కె. శ్రీనివాస్ లు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమం లో బిడిఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు తెల్లారే సంజయ్, బిఎల్ ఎఫ్ నగర నాయకులు హైమద్ హుస్సేన్, చంద్రా గౌడ్, మాధవ్, లక్ష్మి, దుర్గా, గీతా ంజలి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

నిమ్మగూడెంలో రూ.55 లక్షలతో 11 సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం

-కొబ్బరికాయ కొట్టి పనులకు శ్రీకారం చుట్టిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య

మంగపేట, అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక):



మంగపేట మండలంలోని నిమ్మగూడెం గ్రామపంచాయతీలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనల మేరకు ఐటీడీఏ (ట్రైబల్ వెల్ఫేర్ గ్రాంట్) నిధుల నుంచి మంజూరైన 11 సీసీ రోడ్ల నిర్మాణ పనులను శుక్రవారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఒక్కో రోడ్డుకు రూ.5 లక్షల చొప్పున మొత్తం రూ.55 లక్షల నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గుమ్మడి సోమయ్య మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని అన్నారు. ఆమె కృషితో ఇప్పటికే అనేక గ్రామాల్లో నూతన సీసీ రోడ్లు మంజూరయ్యాయని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో కనీస అభివృద్ధి పనులు కూడా జరగలేదని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల్లో దాదాపు 80 శాతం అంతర్గత రోడ్ల నిర్మాణ పనులు పూర్తయ్యాయని తెలిపారు. రానున్న రెండేళ్లలో మిగిలిన రోడ్ల పనులను కూడా పూర్తి చేసేందుకు కృషి చేస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మైల జయరామ్ రెడ్డి, టీపీసీసీ సోషల్ మీడియా కార్యదర్శి కర్రి నాగేంద్రబాబు, ములుగు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమరం బాలన్న, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు పెద్ది నర్సింహారావు, సింగిల్ విండో డైరెక్టర్ కోడం బాలకృష్ణ, మాజీ ఎంపీటీసీ కొమరం సారయ్య, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ గంగినేని శేషగిరి, కొమరం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బడిపై మమకారం..అందిన సహకారం!

-అందిన అక్షర జ్ఞానానికి పూర్వ విద్యార్థుల కృతజ్ఞత

-విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నా.. మాతృభూమిపై మమకారం మరువని పూర్వ విద్యార్థులు

-తమ ఎదుగుదలకు పునాది వేసిన పాఠశాల విద్యార్థుల ఆరోగ్యానికి భరోసా

నంగునూరు, అక్టోబరు 30(తెలంగాణ పత్రిక):



తాము చదువుకున్న పాఠశాలను మరువకుండా, తమకు విద్యాబుద్ధులు నేర్పిన బడికి తిరిగి సేవ చేయాలనే ఉదాత్త ఆలోచనతో ఇద్దరు పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చారు. తాము విద్యనభ్యసించిన ప్రాథమిక పాఠశాలకు రూ. 50 వేల విలువైన వాటర్ ఫిల్టర్‌ను అందజేసి మానవీయతకు, సామాజిక బాధ్యతకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల గ్రామానికి చెందిన దండ బోయిన తిరుపతి ప్రస్తుతం సింగపూర్‌లో హోటల్ మేనేజ్‌మెంట్ విభాగంలో అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేస్తుండగా, కాటారం మధుసూదన్ ఎక్స్టెండ్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. వేర్వేరు రంగాల్లో బాధ్యతలు నిర్వర్తిస్తూ జీవితంలో ముందుకు సాగుతున్న ఈ ఇద్దరూ తమ విజయానికి పునాది వేసిన ప్రాథమిక పాఠశాలను గుర్తు చేసుకున్నారు. తాము చదువుకున్న బడిలోని విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందాలనే సదుద్దేశంతో రూ. 50 వేల విలువైన వాటర్ ఫిల్టర్‌ను బహూకరించారు.

బడితో అనుబంధం.. సమాజం పట్ల బాధ్యత!

ఒక మనిషి జీవితంలో ప్రాథమిక పాఠశాల పాత్ర ఎంతో కీలకం. అక్షరజ్ఞానంతో పాటు క్రమశిక్షణ, విలువలు, జీవితంలో ముందుకు సాగాలనే తపనకు పునాది పడేది అక్కడే. అలాంటి పాఠశాలలో చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకున్నవారు తమ మూలాలను గుర్తుంచు కొని, అక్కడ చదువుకుంటున్న పిల్లల అవసరాలకు స్పందించడం అభినందనీయం. తాము పొందిన విద్యావకాశాలను భావితరాలకు మరింత మెరుగ్గా అందించాలనే ఆలోచనతో తిరుపతి, మధుసూదన్ చేసిన ఈ సేవ పలువురికి స్ఫూర్తినిస్తోంది. విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించడం ద్వారా వారి ఆరోగ్య పరిరక్షణకు తోడ్పడటమే కాకుండా, పాఠశాల అభివృద్ధిలోనూ భాగస్వాములయ్యారు. ఇది కేవలం ఒక వాటర్ ఫిల్టర్ బహూకరణ మాత్రమే కాదు.. తమ బాల్య జ్ఞాపకాలను పదిలపరుచుకుంటూ, తమ ఎదుగుదలకు తోడ్పడిన విద్యాసంస్థకు కృతజ్ఞత చాటుకున్న మానవీయ ప్రయత్నం.

మంచి మనసే నిజమైన సంపద!

విదేశాల్లో ఉద్యోగం చేస్తున్నా సొంతూరును, తాము చదువుకున్న పాఠశాలను మరువకపోవడం తిరుపతి, మధుసూదన్‌ల సామాజిక స్పృహకు నిదర్శనం. సమాజం నుంచి పొందిన అవకాశాల్లో కొంతైనా తిరిగి సమాజానికి అందించాలనే ఆలోచన ప్రతి ఒక్కరిలో కలిగితే ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతమవుతాయి. ముఖ్యంగా పూర్వ విద్యార్థులు తమ పాఠశాలల అవసరాలను గుర్తించి స్పందిస్తే విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు అందుబాటులోకి వస్తాయి. వీరి సేవను ఆదర్శంగా తీసుకొని మరింత మంది పూర్వ విద్యార్థులు తమ పాఠశాలల అభివృద్ధికి ముందుకు రావాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు. తమను తీర్చిదిద్దిన బడికి తిరిగి సేవ చేయడం ద్వారా తిరుపతి, మధుసూదన్ ఒక గొప్ప సందేశాన్ని ఇచ్చారు. ఎదగడం గొప్పతనం.. మన ఎదుగుదలకు తోడ్పడిన వారిని, స్థలాలను గుర్తుంచుకొని సేవ చేయడం అంతకంటే గొప్పతనం అని తమ చేతలతో చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్ రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత, గ్రామ సర్పంచి ఓజాలు యాదవ్, మాజీ సర్పంచి ఎల్లంకి రవీందర్ రెడ్డి, వేణు, మహేశ్, సాగర్, రవీందర్ రెడ్డి, ఏటి పరమేశ్వర్‌తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి



ధర్మసాగర్, అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక):

త్వరలో తెలంగాణలో జరగనున్న వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులంతా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గుర్రపు రాజేంద్రప్రసాద్, ధర్మసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెసరు రమేష్, ఎలుకుర్తి గ్రామ శాఖ అధ్యక్షుడు కొలిపాక రమేష్ కోరారు. పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియకు నవంబర్ 6వ తేదీ తుది గడువు కావడంతో అర్హులైన పట్టభద్రులు గడువులోగా తమ ఓటును నమోదు చేసుకోవాలని సూచించారు.ఓటు నమోదు చేసుకోవాలనుకునే పట్టభద్రుల కోసం ధర్మసాగర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయంలో ఉచిత ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని అర్హులైన పట్టభద్రులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న పార్టీ ఇన్‌చార్జీలు పట్టభద్రుల ఓటరు నమోదుకు తమ పూర్తి సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.

భూ రీ-సర్వే పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్ చెన్నయ్య



తెలంగాణ పత్రిక చారకొండ, అక్టోబర్ 30:

భూ రీ-సర్వేలో భాగంగా చారకొండ మండలంలోని గోకారం గ్రామ శివారులో కొనసాగుతున్న భూ సర్వే పనులను నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ చెన్నయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా చంద్రాయణపల్లి--బైరాపూర్ గ్రామాల మధ్య ఉన్న సరిహద్దులను తహసీల్దార్ ఉమతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.సర్వే పనుల పురోగతి, గ్రామాల సరిహద్దుల నిర్ధారణ, భూ హద్దులకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సర్వే ప్రక్రియను పారదర్శకంగా, పక్కాగా నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ సుజాత, సర్వేయర్ అనూష, జిపిఓ ఆంజనేయులు ,ప్రైవేట్ సర్వేయర్, చంద్రాయణపల్లి సర్పంచ్ చిలికేశ్వరం శంకర్ ముదిరాజ్, గోకారం సర్పంచ్ పంజుగుల పరుశురాములు, పలువురు రైతులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయండి

--స్పెషల్ ఆఫీసర్ సింధు



మెదక్ జిల్లా చిన్నశంకరంపేట (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 30

ప్రతి నిరుపేద గుడిసే ఉన్న వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని ఇందులో భాగంగానే శుక్రవారం టీ.మాందాపూర్ గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ ఎన్ సింధు ఎంపీడీవో దామోదర్ గ్రామ సర్పంచ్ అశోక్ నాయక్ ఆధ్వర్యంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోశారు. అనంతరం వారు మాట్లాడుతూ, రెండోవ విడత ఇందిరమ్మ ఇళ్లకు నిర్మాణాల ప్రకారం డబ్బులు చెల్లించాలని సర్పంచ్ అశోక్ నాయక్ అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్లను వేగవంతం చేయుటకు లబ్ధిదారులు ఉన్నారని సూచించారు. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లిరోహిత్ కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అశోక్ నాయక్, పంచాయతీ కార్యదర్శి స్వర్ణలత, ఉపసర్పంచ్ లాలూ నాయక్, వార్డు సభ్యులు మోహన్, గణేష్, శేఖర్, బాబు, అంబ్రియ, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు పెంట్యా నాయక్, రవి, సుమన్, కిషన్, రామ్ సింగ్ , తో పాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బలం

మల్లూరు ఆలయ హుండీ ఆదాయం రూ.6.84 లక్షలు

-90 రోజుల కానుకలు, మొక్కుబడుల లెక్కింపు.. తొమ్మిది హుండీల ద్వారా రూ.6,84,975 ఆదాయం

మంగపేట, అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక):





ములుగు జిల్లా మంగపేట మండల ంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనృసింహ స్వామివారి దేవస్థానంలో భక్తులు సమర్పించిన కానుకలు, మొక్కుబడుల ద్వారా రూ. 6, 84,975 ఆదాయం సమకూరింది. 2026 జూలై 31 నుంచి అక్టోబర్ 29 వరకు 90 రోజుల పాటు భక్తులు స్వామివారికి సమర్పించిన కానుకలను తొమ్మిది హుండీల ద్వారా లెక్కించగా మొత్తం రూ. 6,84,975 ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమ ంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ పర్యవేక్షణ అధికారి, దేవస్థానం కార్యనిర్వహణాధికారి పి. ప్రసాద్, ఆలయ అర్చకులు, సిబ్బంది, మణుగూ రు, కొత్తగూడెం ప్రాంతాలకు చెందిన శ్రీవారి సేవా బృందం సభ్యులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కోటంచ శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే గండ సత్యనారాయణ రావు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి: తెలంగాణ పత్రిక: అక్టోబర్ 30

రాష్ట్ర ఐటీ పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు భూపాల భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రేగొండ మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కోటంచ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న మంత్రికి అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య మంత్రికి వేదాశీర్వచనం అందించి, తీర్థప్రసాదాలు, శేషవస్త్రాన్ని బహూకరించి స్వామివారి చిత్రపటాన్ని అందజేసి ఆశీర్వదించారు. అంతకుముందు ఆలయ పరిసరాల్లో నూతనంగా నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్‌ను మంత్రి పరిశీలించారు. కాంప్లెక్స్ నిర్మాణం, నిర్వహణ, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆలయ కమిటీ చైర్మన్ సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజాబాబు, భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

-పెద్దవంగరలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

-సన్న వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్.. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రైతులకు భరోసా

పెద్దవంగర, అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక):



రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధే లక్ష్యంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం రైతులకు అం డగా నిలుస్తోందని పేర్కొంటూ పెద్దవంగర మండల కేంద్రంలో శుక్రవారం ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ ముద్దసాని పారిజాత సురేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధరతో పాటు అర్హత కలిగిన సన్న వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్ పొందాలని సూచించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రైతులకు మెరుగైన కొనుగోలు సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి రైతుల సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధర, బోనస్ అందించడం ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం మహబూబ్ పాషా, విఓ, సిఏ ముద్దసాని సురేష్,చిలుక సంపత్ ధనుంజయ్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

బాలల కథల పోటీలో నర్మెట్ట కేజీబీవీ విద్యార్థిని సత్తా!

-రెండు తెలుగు రాష్ట్రాల 252 కథల్లో 'కృతజ్ఞత'కు గుర్తింపు

-బాల చెలిమి కథల పోటీలో ఎస్. రవళికి బహుమతి

-కథా రచనలో మెళకువలు నేర్పిన తెలుగు సీఆర్టీ డి.జ్యోతి

నంగునూరు, అక్టోబరు 30:



పఠశాల చదువులతోనే ఆగిపోకుండా.. తన ఆలోచ నలకు అక్షర రూపమిచ్చి, కథా రచనలోనూ ప్రతిభ చాటింది. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్ట కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానికి చెందిన విద్యార్థిని ఎస్.రవళి. బాలల దినోత్సవం సందర్భంగా ప్రముఖ బాలల మాసపత్రిక 'బాల చెలిమి' ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి బాలల కథల పోటీలో రవళి రచించిన 'కృతజ్ఞత' కథ బహుమతి పొందింది. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 82 పాఠశాలలకు చెందిన విద్యార్థులు పంపిన 252 కథల్లో 63 ఉత్తమ కథలను ఎంపిక చేశారు. వాటిలో రవళి కథకు చోటు దక్కడం విశేషం. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్ట కేజీబీవీ విద్యార్థిని సాధించిన ఈ విజయం పాఠశాలకు, మార్గదర్శకత్వం వహించిన ఉపాధ్యాయురాలికి గర్వకారణంగా నిలిచింది.

'బాల చెలిమి' వేదికగా బాలల ప్రతిభకు ప్రోత్సాహం

బాలల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడం, పఠనాసక్తిని పెంపొందించడం, కథా రచనపై మక్కువ కల్పించడం లక్ష్యంగా ప్రముఖ బాలల మాసపత్రిక 'బాల చెలిమి' ఈ పోటీలను జాతీయ స్థాయిలో నిర్వహించింది. సంపాదకుడు మణికొండ వేదకు మార్ ఆధ్వర్యంలో వెలువడుతున్న ఈ మాసపత్రిక బాలల సాహిత్యానికి వేదికగా నిలుస్తోంది. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ పోటీ విద్యార్థులకు తమలోని సాహిత్య ప్రతిభను ప్రదర్శించే అవకాశాన్ని కల్పించింది. విస్తృత స్థాయిలో వచ్చిన కథల్లో ఉత్తమ రచనలను ఎంపిక చేయడం పోటీ ప్రాధాన్యాన్ని చాటుతోంది.

ఉపాధ్యాయురాలి ప్రోత్సాహం.. విద్యార్థిని విజయానికి సోపానం

ప్రతిభకు సరైన మార్గదర్శకత్వం తోడైతే అద్భుత ఫలితాలు సాధ్యమవుతాయనే దానికి రవళి విజయం నిదర్శనం. నర్మెట్ట కేజీబీవీలో తెలుగు సీఆర్టీగా పనిచే స్తున్న డి.జ్యోతి విద్యార్థినిలోని రచనా ఆసక్తిని గుర్తిం చి, కథలు రాయడంలో అవసరమైన మెళకువలను నేర్పించారు. కథను ఎలా ప్రారంభించాలి, భావాలను ఎలా వ్యక్తీకరించాలి, కథనాన్ని ఆసక్తికరంగా ఎలా ముందుకు తీసుకెళ్లాలి వంటి అంశాల్లో ఆమె అం దించిన మార్గదర్శకత్వం రవళికి తోడ్పడింది. ఉపా ధ్యాయురాలి ప్రోత్సాహాన్ని స్ఫూర్తిగా తీసుకున్న రవళి తన రచనతో బహుమతి సాధించడం అభినందనీయం.

'కృతజ్ఞత' కథతో విలువల సందేశం

'కృతజ్ఞత' అనే శీర్షికే మానవ సంబంధాల్లో కృతజ్ఞతా భావానికి ఉన్న ప్రాధాన్యాన్ని గుర్తుచేస్తోంది. బాల్యం లోనే కథలు చదవడం, స్వయంగా కథలు రాయడం వంటి అలవాట్లు విద్యార్థుల్లో భాషా నైపుణ్యాలను పెంపొందిస్తాయి. ఆలోచనా శక్తి, ఊహాశక్తి, భావ వ్యక్తీకరణ సామర్థ్యాలను అభివృద్ధి చేస్తాయి. ఇలాంటి పోటీలు విద్యార్థుల్లో సాహిత్యాభిరుచిని పెంపొందించి సామాజిక విలువలను అర్థం చేసుకునే అవకాశాన్ని కల్పిస్తాయి.

ప్రతి విద్యార్థిలోనూ ఓ రచయిత!

పిల్లల్లో ప్రతిభను గుర్తించి, వారికి తగిన ప్రోత్సాహం అందిస్తే తరగతి గదుల నుంచే మంచి రచయితలు, సృజనాత్మక ఆలోచనా పరులు ఎదిగే అవకాశం ఉంది. పాఠ్యాంశాల బోధనతోపాటు కథలు చదివిం చడం, రచనలు చేయించడం, సాహిత్య పోటీల్లో పాల్గొనేలా ప్రోత్సహించడం ఉపాధ్యాయుల పాత్రను మరింత కీలకంగా మారుస్తాయి. ఈ నేపథ్యంలో డి.జ్యోతి అందించిన మార్గదర్శకత్వం, రవళి చూపిన ఆసక్తి ప్రశంసనీయం.

82 పాఠశాలలు.. 252 కథలు.. 63 ఉత్తమ రచనల్లో రవళి 'కృతజ్ఞత'కు ప్రత్యేక గుర్తింపు!

ఈ విజయం ఒక విద్యార్థిని సాధించిన బహుమతికే పరిమితం కాదు. సరైన ప్రోత్సాహం లభిస్తే బాలికలు సాహిత్య రంగంలోనూ తమదైన ముద్ర వేయగలరనే సందేశాన్ని ఇస్తోంది. రవళి విజయం మరెందరో విద్యార్థినులకు కథా రచనపై ఆసక్తి పెంచి, తమ ప్రతిభను వెలికి తీసుకునేందుకు స్ఫూర్తినివ్వాలని ఆశిద్దాం.

హైదరాబాద్ రంగారెడ్డి మహబూబ్ నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ

బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిగా లక్ష్మి నరసింహారెడ్డికి అవకాశం కల్పించాలి

కల్వకుర్తి అక్టోబర్.30 తెలంగాణ పత్రిక



హైదరాబాద్ రంగారెడ్డి మహబూబ్నగర్ ఎమ్మెల్సీ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిగా లక్ష్మీనరసింహారెడ్డి కి బి ఆర్ ఎస్ పార్టీ టికెట్ కేటాయించాలని కల్వకుర్తి నియో జకవర్గం బి ఆర్ ఎస్ నాయకులు తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ను కోరుచున్నారు లక్ష్మీన రసింహారెడ్డికి మద్దతు పెరుగుతుంది పట్టభద్రుల సమస్యల పరిష్కారం నిరుద్యోగ యువతకు అండగా నిలవడం విద్యావంతుల గొంతుకగా శాసనమ ండలిలో తమ గళం వినిపించాలని ఆకాంక్షతో ఆయ న అభ్యర్థి త్వానికి బి ఆర్ ఎస్ శ్రేణులు నుంచి సను కుల స్పందన లభిస్తుంది కల్వకుర్తి నియోజకవర్గం లోమంచి పేరున్న నాయకుడు రాష్ట్ర ప్రభుత్వంపై గర్జించే నాయకుడు ఎప్పుడు చూసినా రాష్ట్ర ప్రజల సమస్యలపై టీవీ ఛానల్ ల ద్వారా పత్రికల ద్వారా తన గళం ఇప్పుతూ సమస్యలపై మాట్లాడుతున్న వ్యక్తి ఎల్ ఎన్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ నియోజకవర్గ స్థాయిలో ఏ సమస్య వచ్చినా ముందుండి ఆ సమస్యను పరిష్కరి స్తూ తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా పని చేసి సర్పంచుల హక్కులపై పోరాటం చేసి హక్కులు సాధించి వ్యక్తి మాజీ సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీ నరసింహ రెడ్డి తలకొండపల్లి మండలంలో జరిగిన బి.ఆర్.ఎస్ పార్టీ సమావేశంలో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి కల్వ కుర్తి ఎమ్మెల్సీ ఇన్చార్జి రజిని సాయిచంద్ తెలంగాణ మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ నియోజకవర్గానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు ఎల్ ఎన్ రెడ్డికి మద్దతుగా ఏకగ్రీవ తీర్మా నం చేసినట్లు ప్రకటించారు పార్టీ శ్రేణులు ఈ నిర్ణయం అభ్యర్థి త్వానికి మరింత బలం చేకూర్చను ందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతుంది ప్రజా సమస్యలపై అవగాహన పట్టభద్రుల హక్కులపై పరిర క్షణ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న ఎల్ ఎన్ రెడ్డి వివిధ వర్గాల నుంచి మద్దతు పెరుగుతుందని పార్టీ శ్రేణులు పేర్కొంటున్నాయి పట్టభద్రుల ఆకాంక్షలకు ప్రతినిధిగా యువత భవిష్యత్తుకు భరోసాగా ఎల్ ఎన్ రెడ్డి నిలు స్తారని విశ్వాసంతో కల్వకుర్తి నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు ఆయన అభ్యర్థి త్వానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు రానున్న రోజులలో మరిన్ని నియోజక వర్గాల నుంచి కూడా మద్దతు వెలువెత్తు తుందని పార్టీ నాయకులు ఆశ భావం వ్యక్తం చేస్తున్నారు

అంగన్వాడీలకు కనీస వేతనం రూ.30 వేలు ఇవ్వాలి

-ఎన్నికల హామీలను అమలు చేయాలి: సీఐటీయూ మండల కన్వీనర్ మురహరి రఘు

తెలంగాణ పత్రిక దమ్మపేట అక్టోబర్ 30




దమ్మపేట: అంగన్వాడీ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, కనీస వేతనంగా నెలకు రూ.30 వేల చొప్పున చెల్లించాలని సీఐటీయూ మండల కన్వీనర్ మురహరి రఘు డిమాండ్ చేశారు. శు క్రవారం దమ్మపేట మండలం మల్కారంలో నిర్వహి ంచిన అంగన్వాడీ ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రజలకు విశేష సేవ లు అందిస్తున్న అంగన్వాడీలు అంగన్వాడీ ఉద్యోగులు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతో పాటు ఆరోగ్య సేవలు అందిస్తు న్నారని రఘు పేర్కొన్నారు. ప్రజారోగ్యం, చిన్నారుల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ ప్రభుత్వం వారికి తగిన గుర్తింపు, గౌరవం కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీ వ్యవస్థను నిర్వీర్యం చేసే ప్రయత్నాలు ఆపాలి సమగ్ర శిశు అభివృద్ధి పథకానికి నిధులను భారీగా తగ్గించడం ద్వారా కేంద్ర ప్రభుత్వం అంగన్వాడీ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తోందని విమర్శిం చారు. అంగన్వాడీ ఉద్యోగులను కార్మికులుగా గుర్తి ంచి, వారికి కార్మిక చట్టాలను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.

ప్రధాన డిమాండ్లు

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలి. అంగన్వాడీ ఉద్యోగులకు నెలకు రూ.30 వేల కనీస వేతనం చెల్లించాలి. అంగన్వాడీ ఉద్యోగు లను కార్మికులుగా గుర్తించాలి. కార్మిక చట్టాలను వర్తింపజేయాలి. అంగన్వాడీ ఉద్యోగులకు గ్రాట్యుటీ చట్టాన్ని అమలు చేయాలి. సమగ్ర శిశు అభివృద్ధి పథకానికి తగిన నిధులు కేటాయించాలి. ఈ సమావ ేశంలో కౌలు రామకృష్ణ, కృష్ణవేణి, శాంతి, నాగలక్ష్మి, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చలో ఢిల్లీ: రాహుల్ గాంధీ పోరాటానికి మద్దతుగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్, మాజీ ఎంపిటిసి రాములు ఆరిఫ్ శ్రీనివాస్

కల్వకుర్తి అక్టోబర్. 30 తెలంగాణ పత్రిక




కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ గారు ప్రజల హక్కుల కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణకై ఢిల్లీలో చేపట్టిన పోరాటానికి పూర్తి మద్దతుగా తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కదిలాయి. మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్ మరియు మాజీ ఎంపిటిసి రాములు మైనారిటీ మండల అధ్యక్షులు ఆరిఫ్ యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో 'చలో ఢిల్లీ' కార్యక్రమానికి తరలివెళ్లారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్ మాట్లాడుతూ.. దేశంలో రైతులు, యువత, అణగారిన వర్గాల గొంతుకగా మారి కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై రాహుల్ గాంధీ గారు రాజీలేని పోరాటం చేస్తున్నారని కొనియాడారు. రాహుల్ గాంధీ గారి నాయకత్వంలో నడుస్తున్న ఈ ప్రజాపోరాటానికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు పేర్కొన్నారు. కేంద్ర పాలకుల వైఫల్యాలను ఎండగట్టడానికి రాహుల్ గాంధీ గారు ముందుండి నడిపిస్తున్న ఈ ఉద్యమంలో తామంతా భాగస్వాములం అవుతున్నామని, ఢిల్లీ వేదికగా సాగే ఈ పోరాటాన్ని విజయవంతం చేసి తీరుతామని వారు స్పష్టం చేశారు.

పట్టభద్రుల గొంతుకగా బీఆర్ఎస్ పనిచేస్తుంది

-ఎమ్మెల్సీ ఓటర్ల నమోదును ఉద్యమంలా చేపట్టాలి
-మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి
-మంగపేటలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు సమీక్షా సమావేశం

మంగపేట, అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక):

పట్టభద్రులు, నిరుద్యోగ యువత, ఉపాధ్యాయుల సమస్యలను శాసనమండలిలో బలంగా వినిపిస్తూ వారి హక్కుల సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు ఇన్‌చార్జి ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆదేశాల మేరకు మంగపేట మండల కేంద్రంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు ప్రక్రియపై సమీక్షా సమావేశం నిర్వహించారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నూనె లింగయ్య ఇంటి ఆవరణలో జరిగిన ఈ సమావేశంలో ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే గ్రాడ్యుయేట్



ఎమ్మెల్సీ ఎన్నికలు ఎంతో కీలకమని, అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. పట్టభద్రుల ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో ఎంతో కీలకమని, పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి గ్రామంలో అర్హులను గుర్తించి ఓటరు నమోదుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా నాయకుడు కాకులమర్రి ప్రదీప్ రావు మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులంతా ఉద్యమంలా చేపట్టాలని అన్నారు. ప్రతి గ్రామంలో అర్హులైన పట్టభద్రులను గుర్తించి వారి వివరాలు సేకరించి, నమోదు ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి మాట్లాడుతూ.. మంగపేట మండలంలోని ప్రతి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి పట్టభద్రులకు ఎమ్మెల్సీ ఓటు నమోదుపై అవగాహన కల్పించాలని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరితో ఫారం-18 పూర్తి చేయించి ఓటు హక్కు నమోదు చేయించేలా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోరిక గోవింద నాయక్, తాటి కృష్ణ, కాకులమర్రి ప్రదీప్ రావు, తుమ్మ మల్లారెడ్డి, కుడుముల లక్ష్మీనారాయణ, యూనిస్, కొమరం ధనలక్ష్మి, చిట్టిమల్ల సమ్మయ్య, కాడబోయిన నరేందర్, నూతనకంటి ముకుందం, కుర్బాన్ అలీ, బాడిషా, నాగ రమేష్, తుక్కాని శ్రీనివాస్, నూనె లింగయ్య, వివిధ గ్రామ కమిటీల అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు ఇన్‌చార్జులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

త్రాగునీరు వృధా చేయవద్దు

-జిల్లాలో ఎల్ నీ నో ప్రభావం సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు పటిష్ట ప్రణాళిక
-ఇందిరమ్మ ఇండ్లు గ్రౌండింగ్ పూర్తి కావాలి
-బి వి జి రామ్ ఉపాధి పనులలో కూలీలను పెంచాలి
-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 30 అక్టోబర్

త్రాగునీటితో వృధా చేయొద్దని, ఇందిరమ్మ ఇండ్లు గ్రౌండింగ్ పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. శుక్రవారం కౌడిపల్లి మండలం ధర్మసాగర్ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి, గ్రామంలోని నీటి వనరుల లభ్యత ఇందిర ఇండ్లు వి బి జి రామ్ పనులపై ఎంపీడీవో తో కలిసి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎల్ నీ నో



ప్రభావం వల్ల త్రాగు నీటి సమస్య తలెత్తే అవకాశం ఉన్నందున, ప్రజలందరూ త్రాగునీటిని వృధా చేయొద్దని, నీటిని సంరక్షించాలన్నారు.గ్రామంలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న మొదటి ,రెండవ దశ ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పూర్తిచేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యి మొదలు పెట్టిన వారిని మోటివేషన్ చేసి, అధికారుల



సూచనలతో తక్కువ ఖర్చుతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. బి వి జి రామ్ జి ఉపాధి హామీ పథకంలో అనేక రకాల పనులు ఉన్నాయని, ఉపాధి హామీ పనులలో కూలీల సంఖ్యను పెంచి ఉపాధి కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, స్థానిక సర్పంచ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భూభారతి భూముల రీ సర్వే పై అవగాహన సదస్సు గ్రామసభ

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 30

చిన్నశంకరంపేట:భూముల రీ సర్వే పై గ్రామ ప్రజలకు ఎలాంటి అపోహలు వద్దని ఆర్డీవో రమాదేవి గ్రామ ప్రజలకు సూచించారు.శుక్రవారంచిన్న శంకంపేట మండలంలోని అంబాజీపేట గ్రామంలో సర్పంచ్ సబిత రవీందర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన భూభారతి భూముల రీ సర్వే గ్రామసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏడి కిషన్, డి ఐ అజీమ్ లు మాట్లాడుతూ.. మీ గ్రామంలో నిర్వహించబోయే భూభారతి రీ సర్వే గురించి ఎలాంటి అపోహలు వద్దన్నారు. రీ సర్వే వల్ల గ్రామంలోని భూములకు పటిష్టంగా హద్దులు నిర్ణయించబడుతుందన్నారు. గ్రామంలో ఉన్న 634 ఎకరాల్లో సర్వే నిర్వహించి ఎలాంటి భూ సమస్యలు



ఉన్న 60 రోజుల ముందు నోటీసులు ఇచ్చి పరిష్కరిస్తామని గ్రామస్తులకు తెలిపారు. ముందుగా గ్రామ సరిహద్దులు , గ్రామకంఠం, ఫారెస్ట్, అసైన్డ్, చెరువు,కుంట భూముల అనంతరం పట్టా భూములను సర్వే నిర్వహించి భూ తగాధాలు లేకుండా తీర్చిదిద్దుతామన్నారు. రైతుల భూ సమస్యల పరిష్కారానికి రీ సర్వే మంచి కార్యక్రమం అని తెలిపారు.



స్థానిక ప్రజల సహకారంతో గ్రామంలో ఉన్న భూమిని రీసర్వే నిర్వహించి రైతులకు అండగా ఉంటామన్నారు. ఏ,డి సర్వే కిషన్, డి ఐ అజిత్ మాట్లాడుతూ.. గ్రామంలో వారం రోజుల్లో ఈ సర్వే ను ప్రారంభిస్తామని, ఈ కార్యక్రమాన రైతులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తలకొండపల్లి మండలం కరువు మండలంగా ప్రకటించాలని సర్పంచ్ సుధాకర్ డిమాండు

కల్వకుర్తి అక్టోబర్ 30 తెలంగాణ పత్రిక

తలకొండపల్లి సర్పంచుల సంఘం కోశాధికారి గుళ్ళా సుధాకర్ ధ్వజమెత్తారు కల్వకుర్తి ఎమ్మెల్యే సొంత మండలమైన తలకొండపల్లిలో కరువు పరిస్థితులు నెలకొన్నప్పటికీ, ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల జాబితాలో ఆ మండలానికి చోటు కల్పించకపోవడంపై మాదాయపల్లి గ్రామ సర్పంచ్ గుళ్ళా సుధాకర్ ఆవేదన వ్యక్తం చేశారు.కల్వకుర్తి నియోజకవర్గంలో ఆమనగల్, కడ్తాల్, మాడుగుల మండలాలను ప్రభుత్వం కరువు మండలాలుగా ప్రకటించిందని, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సొంత మండలమైన తలకొండపల్లిని జాబితాలో చేర్చకపోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు.ఎమ్మెల్యే సొంత మండలంలో కరువు పరిస్థితులను అధికారులు గుర్తించలేకపోయారా? లేక క్షేత్రస్థాయి పరిశీలనలో లోపాలు జరిగాయా?" అని నిలదీశారు.తలకొండపల్లి మండలంలో ఎన్ని ఎకరాల్లో ఏయే పంటలు సాగు చేశారు? ఎల్ నినో ప్రభావంతో ఎక్కడెక్కడ పంటలు ఎండిపోయాయి? భూగర్భ జలాలు ఎంతమేర అడుగంటాయి? విద్యుత్ సమస్యలు సాగుపై ఎలాంటి ప్రభావం చూపాయి? అనే అంశాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారా అని ప్రశ్నించారు.రైతుల వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకోకుండా నివేదికలు సమర్పించడం వల్లే తలకొండపల్లి మండలానికి కరువు మండలాల జాబితాలో చోటు దక్కలేదా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. ఒకే నియోజకవర్గంలో, పక్కపక్కనే ఉన్న మండలాల పరిస్థితుల్లో ఇంత వ్యత్యాసం ఎలా వచ్చిందో అధికారులు ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు.తలకొండపల్లి మండలంలోని వాస్తవ కరువు పరిస్థితులను



మరోసారి సమగ్రంగా పరిశీలించి, పంట నష్టాన్ని అంచనా వేసి, అర్హులైన రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని తలకొండపల్లి సర్పంచులసంఘం కోశాధికారి గూళ్ళ సుధాకర్ డిమాండ్ చేశారు.

ఉపాధి హామీ పనులపై మేట్లకు శిక్షణ

-ఉపాధి హామీ పనుల నిర్వహణ, కూలీల హక్కులపై అవగాహన



ఆత్మకూరు, అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక):

ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం వి.బి.జి. రామ్‌జీ పథకానికి సంబంధించి మేట్ల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్రంపాడు, అక్కంపేట, ఆత్మకూరు, చౌల్లపల్లి, గూడెపాడు, హౌస్బుజురుగ్, కామారం గ్రామాలకు చెందిన 28 మంది మేట్లకు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణలో చట్టంపై అవగాహన, కూలీల హక్కులు, విధులు, పని డిమాండ్ దరఖాస్తు, ఎన్ఎంఎంఎస్ హాజరు నమోదు, రోజువారీ పనుల కొలతలు, కూలీలకు గరిష్టంగా రూ.308 వేతనం అందేలా చర్యలు, పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు, నాణ్యమైన పనుల నిర్వహణ, జాబ్ కార్డుల నవీకరణ తదితర అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఏపీవో రాజిరెడ్డి, ఈసీ రాము, టీఏలు సుధాకర్, సురేష్, ఏడు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, 28 మంది మేట్లు పాల్గొన్నారు.

పీఎం కిసాన్ నిధుల విడుదలపై బీజేపీ హర్షం

- మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బీజేపీ నాయకులు



ఆత్మకూరు, అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక):

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకంలో 24వ విడత నిధులు రైతుల ఖాతాల్లో జమ చేసిన సందర్భంగా ఆత్మకూరు మండల బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆత్మకూరు రైతు వేదికలో నిధుల విడుదల కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. అనంతరం బీజేపీ మండల అధ్యక్షుడు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తోందని, పీఎం కిసాన్ పథకం ద్వారా రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు గట్టు వేణుగౌడ్, మాజీ మండల అధ్యక్షుడు ఇర్సుండ్ల సదానందం, ప్రధాన కార్యదర్శి బయ్యా పైడి, జిల్లా, మండల నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆపదలో ఉన్న మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు

-డిగ్రీ క్లాస్‌మేట్ కు ఆర్థిక చేయూత



పెద్దవంగర, అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక):

స్నేహబంధానికి చిరునామాగా నిలుస్తూ ఆపదలో ఉన్న తమ డిగ్రీ క్లాస్‌మేట్ కుటుంబానికి మిత్రులు ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. పెద్దవంగర మండలం చిట్యాల గ్రామానికి చెందిన డిగ్రీ క్లాస్‌మేట్ పోతుకునూరి ప్రవీణ్ భార్య సుమలత అనారోగ్యంతో బాధపడుతుండటంతో విషయం తెలుసుకున్న డిగ్రీ మిత్రులు స్పందించి ఆర్థిక సహాయం అందజేశారు. కష్టకాలంలో స్నేహితుడి కుటుంబానికి అండగా నిలవడం తమ బాధ్యతగా భావించి తోటి మిత్రులంతా ముందుకు రావడం అభినందనీయంగా నిలిచింది. స్నేహం అంటే కేవలం కలిసి చదువుకోవడం, ఆనందాలను పంచుకోవడమే కాకుండా కష్టసమయాల్లో ఒకరికొకరు తోడుగా నిలవడమేనని నిరూపించారు.ఈ ఆర్థిక సహాయ కార్యక్రమంలో అనుమాండ్ల ప్రవీణ్ రెడ్డి, గౌరీ సోమన్న, గద్దల సురేష్, పెండ్యాల దయాకర్, బానోతు రవి, అన్నం నవీన్ రెడ్డి, లేతాకుల మహేందర్ రెడ్డి, మచ్చ సతీష్, గార కుమార్ స్వామి, గంజి శ్యామ్ రెడ్డి తదితర డిగ్రీ మిత్రులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బలం

ప్రజలకు సేవ చేయడమే లయన్స్ క్లబ్ ప్రధాన లక్ష్యం



రాయికల్ మండల అక్టోబర్ 30(తెలంగాణ పత్రిక):

ప్రజలకు సేవ చేయడమే లయన్స్ క్లబ్ ప్రధాన లక్ష్యం అని లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్ అన్నారు.జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామపంచాయతీలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కరీంనగర్ రేకుర్తి కంటి హాస్పిటల్ వైద్యులచే ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.ఉచిత కంటి వైద్య శిబిరంలో 138 మందికి కంటి పరీక్షలు చేయగా 56మందిని ఆపరేషన్ కోసం గుర్తించి రేకుర్తి కంటి హాస్పిటల్ కు వైద్యతో సహా తరలి వెళ్లారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ సుమారు 3649 మందికి కంటి ఆపరేషన్లతో పాటుగా మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు.ఉచిత వైద్య సేవలు అందించేందుకు భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీరటి శ్రీనివాస్, లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కనపర్తి శ్రీనివాస్,కోశాధికారి సుధవేణి మురళి,మాజీ జడ్ సి లు మోర హన్మాండ్లు, మ్యాకల రమేష్,టెక్నీషియన్ ప్రభాకర్,క్లబ్ సభ్యులు కొమ్ముల ఆదిరెడ్డి,మచ్చ శేఖర్,దాసరి గంగాధర్, కొత్తపెల్లి రంజిత్,బొడగం అంజిరెడ్డి,సత్యనారాయణ,ఆడెపు రాంప్రసాద్, అశోక్,గ్రామీణ వైద్యులు శ్రీనివాస్,రొట్టె శ్రీధర్, మహేష్,విడిసి చైర్మన్ వెల్మల ప్రతాప్ రెడ్డి,సాయిరెడ్డి,సామల్ల వేణు,కార్యదర్శి రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ పై లంచం ఆరోపణలు అవాస్తవం

- రూ.50 వేల లంచం ఆరోపణలను ఖండించిన మహిళలు
- పండుగల మహిళ భవనంప్రారంభించుకున్నాం.

-వెలుగు బాట మహిళా సంఘం సభ్యులు

రాయికల్ మండల అక్టోబర్ 30(తెలంగాణ పత్రిక):



జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ కేంద్రంలోని ప్రెస్ మీట్ నిర్వహించిన తాట్లవాయి వెలుగు బాట మహిళ సంఘం సభ్యులు మాట్లాడుతు తాట్ల వాయి గ్రామ సర్పంచ్ ఆకుల మల్లేశం రూ.50 వేల లంచం తీసుకున్నారంటూ బీజేపీ నాయకులు చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని ఖండించారు. తాము సర్పంచ్ కు ఎలాంటి డబ్బులు ఇవ్వలేదని స్పష్టం చేశారు. పండుగల మహిళ సంఘం భవనం ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించుకున్నాం అని తెలిపారు. వాస్తవాలు తెలుసుకోకుండ ఆయన పై లంచం ఆరోపణలు చేయడం అన్యాయమని, వ్యక్తిగత ప్రతిష్ఠకు భంగం కలిగించేలా నిందలు వేయడం సరికాదని వారు పేర్కొన్నారు మరియు. తాజా మాజీ ఎంపీపీ లావుద్య సంధ్య రాణీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్రం చెల్లిస్తున్న పన్నులకు వాటాగా రావలసిన నిధులు ద్వారానే అభివృద్ధి జరుగుతుందని ప్రత్యేకంగా ఎంపీ నిధుల నుండి రూపాయి కేటాయించ లేరని అభివృద్ధి చేసే నాయకులపై ప్రభుత్వంపై నిందారోపణలు చేయడం సరికాదని ఆమె ఆగ్రహ వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వెలుగు బాట మహిళా సంఘం తాట్లవాయి అధ్యక్షురాలు చెట్లపెల్లి తులసి, సీఏ బొమ్మకంటి వనిత, సభ్యులు తాటికొండ లత మగ్గిడి జయ,నందగిరి పద్మ,పాలేరు లక్ష్మీ, ముగల ఉమక్క,ఆకుల గంగవ్వ ఇటుకల లక్ష్మీ, మ్యకల గంగవ్వ,తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నాణ్యమైన విద్యుత్, సాగునీరు, మద్దతు ధర కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం





-నూకలమర్రిలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం
-ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం
-రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ రూరల్, అక్టోబర్, 30, తెలంగాణ పత్రిక.

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు, ప్రభుత్వం నేరుగా ధాన్యం కొనుగోలు చేసి రైతులకు అండగా నిలవాలనే లక్ష్యంతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. నూకలమర్రి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని విప్ ప్రారంభించారు..ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఐకేపీ మహిళా సంఘాల ఆధ్వర్యంలో మహిళలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ రైతులకు విశేష సేవలు అందిస్తున్నారని ప్రశంసించారు. ఈ ఏడాది కూడా రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. రెండు రోజుల క్రితమే పీఏసీఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని, పంట చేతికి వచ్చిన అన్ని గ్రామాల్లో ఐకేపీ, పీఏసీఎస్ ద్వారా కొనుగోలు కేంద్రాలు అందుబాటులోకి తీసుకొస్తున్నామని వెల్లడించారు.ఏ గ్రేడ్ ధాన్యానికి మద్దతు ధర చెల్లించనున్నట్లు తెలిపారు. ధాన్యంలో తేమ శాతం 17 శాతానికి చేరిన వెంటనే కొనుగోళ్లు చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు.దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో 2006లో ప్రభుత్వపరంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు ప్రారంభమైందని, అప్పటి నుంచి ఈ విధానం రైతులకు ఎంతో ఉపయోగకరంగా కొనసాగుతోందని ఆది శ్రీనివాస్ గుర్తుచేశారు. రైతు పండించిన పంటకు మద్దతు ధర ప్రకటించడమే కాకుండా, ఆ ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలనే గొప్ప ఆలోచనతో ఈ వ్యవస్థకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు.ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. సన్న వడ్లు సాగు చేసిన రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తున్నామని, ఏకకాలంలో రూ.2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేసి రైతులకు ఆర్థిక భరోసా కల్పించామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 25.25 లక్షల రైతు కుటుంబాలకు రూ.20,650 కోట్ల రుణమాఫీ చేయడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు..నాణ్యమైన విద్యుత్.. సాగునీటి సౌకర్యాలు వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ అందించడంతో పాటు లో-వోల్టేజీ సమస్యలు లేకుండా చేసేందుకు నియోజకవర్గంలో 17 ప్రాంతాల్లో 33/11 కేవీ సబ్‌స్టేషన్లను మంజూరు చేయించామని తెలిపారు. ఇందులో నూకలమర్రికి కూడా సబ్‌స్టేషన్ మంజూరైందని వెల్లడించారు. అదేవిధంగా కొత్తగా 220 కేవీ సబ్‌స్టేషన్, 132/33 కేవీ సబ్‌స్టేషన్ మంజూరయ్యాయని చెప్పారు. బోర్లు, బావులపై ఆధారపడి వ్యవసాయం చేసే రైతుల మోటార్లు కాలిపోకుండా నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యమన్నారు..సాగునీటి రంగంలోనూ పలు ప్రాజెక్టుల నిర్మాణం, కాలువల పనులు చేపడుతున్నామని తెలిపారు. దివంగత వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మల్యాల సభలో రూ.1,737 కోట్ల నిధులు మంజూరు చేసిన నేపథ్యంలో ఫాజుల్‌నగర్ ప్రాజెక్టు నిర్మాణం జరిగిందని గుర్తుచేశారు. చంద్రగిరి వద్ద ట్యాంక్ పనులు, జోగాపూర్ పంప్‌హౌస్, వృద్ధిలో నాగార్జున చెరువు పనులు పూర్తయ్యాయని వివరించారు. మరిపెల్లి ప్రాజెక్టు, కలికోట సూరమ్మ ప్రాజెక్టు పనులు యుద్ధప్రాతిపదికన కొనసాగుతున్నాయని చెప్పారు.కూడేలు మక్క కాలువల నిర్మాణానికి సంబంధించి సుమారు రూ.80 కోట్ల భూసేకరణ నిధులు మంజూరయ్యాయని, కథలాపూర్, మేడిపల్లి, భీమారం ప్రాంతాల రైతులకు భూసేకరణ పరిహారం అందించే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు.రాష్ట్ర భూసార పరిస్థితులను అధ్యయనం చేసి వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనల మేరకు ఏడు రకాల సన్న వడ్ల సాగును ప్రోత్సహిస్తున్నామని ఆది శ్రీనివాస్ తెలిపారు. ఈ రకాల సాగు ద్వారా రైతులకు మంచి దిగుబడితో పాటు బహిరంగ మార్కెట్లోనూ మెరుగైన ధర లభించే అవకాశం ఉందని చెప్పారు. సన్న వడ్లు పండించే రైతులకు ప్రభుత్వం బోనస్ అందించడం ద్వారా మరింత ప్రోత్సాహం కల్పిస్తోందన్నారు. ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం ఉంటుందని శాస్త్రవేత్తలు ముందుగానే హెచ్చరించిన నేపథ్యంలో ఏప్రిల్ నుంచే రైతులను అప్రమత్తం చేసే కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. రైతు వేదికల ద్వారా వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి పంటల సాగు, నీటి వినియోగంపై సూచనలు అందించామని చెప్పారు.రాబోయే రోజుల్లో నీటి లభ్యత తగ్గే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని రైతులు తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపాలని సూచించారు. నీటిని పొదుపుగా వినియోగించుకుంటూ లాభసాటి పంటలను సాగు చేసేలా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. భూగర్భ జలాలను పెంపొందించేందుకు ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామానికి ఒకటి, పంట పొలాలకు అవసరమైన చోట్ల పంటకుంటలు, ఇంటింటా నీటి సంరక్షణ కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. రాబోయే జనవరి నుంచి ఈ కార్యక్రమాలను మరింత విస్తృతంగా అమలు చేయనున్నట్లు చెప్పారు.రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు ఉన్న 300కు పైగా ప్రాంతాలను గుర్తించి కరువు మండలాలుగా ప్రకటించినట్లు తెలిపారు. కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని రూ.20 వేల కోట్ల సహాయం కోరామని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించి వివిధ పార్టీల నాయకుల సూచనలు, సలహాలు స్వీకరించామని, కేంద్రాన్ని కూడా కలిసి రాష్ట్రానికి అవసరమైన నిధులు కోరాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.అడవుల్లో సహజసిద్ధంగా ఏడాది పొడవునా ప్రవహించే వాగులు, వంకలు, నీటి వనరులను సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ఇటీవల రుద్రంగి, మరిమడ్ల అటవీ ప్రాంతాల్లో పర్యటించి సీమర్ల ఓర్రె, బుగ్గోరు, సూరమ్మ బుగ్గ తదితర ప్రాంతాల్లో నీటి ప్రవాహాలను పరిశీలించినట్లు తెలిపారు. అక్కడ నీటిని నిల్వ చేసుకునేలా చర్యలు తీసుకుంటే వన్యప్రాణులకు నీటి సౌకర్యం కలగడంతో పాటు భూగర్భ జలాలు పెరిగి చుట్టుపక్కల గ్రామాలకు కూడా ప్రయోజనం కలుగుతుందని వివరించారు.ప్రతి గ్రామంలోనూ నీటి వనరులను గుర్తించి వాటిని సంరక్షించేందుకు అవసరమైన నిధులు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. రాబోయే రోజుల్లో తాగునీటికి, సాగునీటికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలతో ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. రైతులకు సాగునీరు, నాణ్యమైన విద్యుత్, నాణ్యమైన విత్తనాలు, పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ఎల్‌నినో ప్రభావం తగ్గి రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

కొత్తగూడెం సత్తుపల్లి ఏరియా సంయుక్తంగా ఆతిథ్యమిస్తూ ప్రారంభించిన కంపెనీ లెవెల్ చెస్ & క్యారమ్స్ పోటీలు







-క్రీడాకారులు గెలుపోటములను క్రీడాస్ఫూర్తి తో సమానముగా స్వీకరించాలి

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక అక్టోబర్ 30

సింగరేణి కాలరీస్ కొత్తగూడెం సత్తుపల్లి ఏరియా ఆధ్వర్యంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను సి ఈ ఆర్ క్లబ్ , రుద్రంపూర్ నందు శుక్రవారం నుండి రెండు రోజులపాటు అనగా 30.10.2026 నుండి 31.10.2026 తారీఖులలో నిర్వహించే కంపెనీ స్థాయి చెస్ - క్యారమ్స్ టోర్నమెంట్ పోటీలను ప్రారంభం అయ్యాయి. ఈ చెస్ - క్యారమ్స్ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ సిహెచ్ వెంకటరమణ గౌరవ అతిథిగా జి.వి. కిరణ్ కుమార్, జి.ఎమ్ (పర్సనల్) ఐ.ఆర్ - పి.ఎమ్ ఎ.జె.ఎమ్. మురళీధర్ రావు, జి.ఎమ్ (పర్సనల్) ఈ.ఈ - ఆర్.సి కె. అజయ్ కుమార్, జి.ఎమ్ (పర్సనల్) వెల్ఫేర్ - సి ఎస్ ఆర్ విచ్చేశారు. ఈ సందర్భంగా ముఖ్య విశిష్ట అతిథులు ప్రారంభ ఉపన్యాసం లో మాట్లాడుతూ 2026-27 ఆర్థిక సంవత్సరానికి కంపెనీ స్థాయి చెస్ - క్యారమ్స్ పోటీలను సింగరేణి కొత్తగూడెం ఏరియా నిర్వహించుకోవటం చాలా సంతోషం అని, క్రీడా ప్రతిభతో స్నేహభావంతో క్రీడలలో రాణించాలని, క్రీడలు అనేవి శారీరక దృడత్వానికి, ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని, ఈ క్రీడా పోటీలలో గెలుపు ఓటములను సమానముగా తీసుకోవాలని తెలిపారు. అనంతరం చెస్ గేమ్ అన్ని గేమ్స్ ల శారీరక శ్రమతో కూడింది కాదని ఇది మైండ్ గేమ్ అని దీనికి ఎదుటివారి ఆలోచనను, వారి గేమ్ ప్లాన్ ను ముందు గానే అంచనా వేస్తూ దానికి తగినట్లుగా పై ఎత్తు గేమ్ ప్లాన్ వేస్తూ ఆడిన వారే ఈ గేమ్ లో విజేత గా నిలుస్తారని అన్నారు. క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తితో ఆటలు ఆడాలని, కొత్తగూడెం ఏరియాకి రీజనల్ లెవెల్, కంపెనీ లెవెల్, కోల్ ఇండియాలో పాల్గొన్ని అధిక సంఖ్యలో బహుమతులు గెలచి, కొత్తగూడెం ఏరియా ప్రతిభ చూపాలని క్రీడలో పాల్గొనుటకు వచ్చిన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సిహెచ్. వెంకటరమణ, జి.ఎమ్, కె.జి.ఎమ్ (ఎ) / ప్రెసిడెంట్ డబ్ల్యూ.పి.ఎస్ - జి.ఎ తో పాటు

గౌరవ అతిథులు: 3

జి.వి. కిరణ్ కుమార్, జి.ఎమ్ (పర్సనల్) ఐ.ఆర్ - పి.ఎమ్

ఎ.జె.ఎమ్. మురళీధర్ రావు, జి.ఎమ్ (పర్సనల్) ఈ.ఈ - ఆర్.సి

కె. అజయ్ కుమార్, జి.ఎమ్ (పర్సనల్) వెల్ఫేర్ - సి.ఎస్.ఆర్

ఎమ్. గోవింద రావు, ఎస్.ఓ టు జి.ఎమ్, కె.జి.ఎమ్ (ఎ) / వైస్ ప్రెసిడెంట్ డబ్ల్యూ.పి.ఎస్ ఉ జి.ఎ

ఎల్. తిరుపతి, పి.ఎమ్, కె.జి.ఎమ్ (ఎ)

జె. గట్టయ్య, బ్రాంచ్ సెక్రటరీ, ఎ.ఐ.టి.యు.సి - కె.జి.ఎమ్ (ఎ) ఎమ్.డి. రజాక్, వైస్ ప్రెసిడెంట్, ఐ.ఎన్.టి.యు.సి - కె.జి.ఎమ్ (ఎ)

ఎస్. సుధాకర్, బ్రాంచ్ సెక్రటరీ, ఎ.ఐ.టి.యు.సి - సత్తుపల్లి

కోటేశ్వర రావు, వైస్ ప్రెసిడెంట్, ఐ.ఎన్.టి.యు.సి - సత్తుపల్లి

4 సూపర్వైజర్స్ ఎమ్.సి. పాస్నెట్, అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్, కె.జి.ఎమ్ - కార్పొరేట్ (కే జి ఎండ కార్పొరేట్)

చ. అశోక్, అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్, ఎస్.ఆర్.పి, ఎమ్.ఎమ్ ఉ బి.పి.ఎ (ఎస్ ఆర్ పి ఎం ఎండ బీపీ)

ఎమ్. నరేందర్ రెడ్డి, ఆర్.జి-I & II (€sY ›-I & II)

పర్స శ్రీనివాస్, ఆర్.జి-III/ఎ.పి.ఎ - బి.హెచ్.పి.ఎల్ (ఆర్ జి-III/ఏపీ ఏ - బిహెచ్పిఎల్)

6 రీజన్స్:

ఇచ్చిన టోర్నమెంట్ జట్ల జాబితా తెలుగులో:

ఆర్.జి-I & II (ఆర్జీ-I & II)

ఆర్.జి-III - బి.హెచ్.పి.ఎల్ (ఆర్జి-III & బిహెచ్పిఎల్)

బి.పి.ఎ ఉ ఎమ్.ఎమ్ (బిపిఏ - యం యం)

ఎస్.ఆర్.పి (ఎస్ఆర్పి)

వై.ఎల్.డి - ఎమ్.ఎన్.జి (ఇల్లందు - మణుగూరు)

కార్పొరేట్ - కె.జి.ఎమ్ (కార్పొరేట్ - కే జి ఎం) స్పోర్ట్స్ సూపర్వైజర్ లు, పర్సనల్, ఎస్‌డపిసి, ఈడఎం, సివిల్ శాఖల సిబ్బంది, ఆరు (6) జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరుల సంస్మరణోత్సవాల్లో భాగంగా మెగా రక్తదాన శిబిరం







-రక్తదానం ప్రాణదానంతో సమానం

-జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక అక్టోబర్ 30

పోలీస్ అమరవీరుల సంస్మరణోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం కొత్తగూడెం క్లబ్‌లో కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి సేవలను ప్రజలకు తెలియజేసే ఉద్దేశంతో జిల్లా వ్యాప్తంగా పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా సైకిల్ ర్యాలీ, బైక్ ర్యాలీ, వ్యాసరచన పోటీలు, ఓపెన్ హౌస్ కార్యక్రమాలతో పాటు అన్ని సబ్ డివిజన్ల పరిధిలో రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. రక్తదానం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు, అత్యవసర సమయాల్లో రక్తం ఎంతమందికి ప్రాణదానం చేయగలదనే విషయాలను వివరిస్తూ, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదానం చేయడం సమాజానికి అందించే గొప్ప సేవ అని పేర్కొన్నారు.ఈ మెగా రక్తదాన శిబిరంలో విద్యార్థులు, యువకులు, మహిళలు, రాజకీయ ప్రముఖులు, పోలీస్ అధికారులు, సిబ్బంది, దివ్యాంగులు తదితరులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారిని ఎస్పీ అభినందించి ప్రశంసాపత్రాలు అందజేశారు. అనంతరం వారికి పండ్లు, పండ్ల రసాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎంహెచ్ఓ తుకారం నాయక్, కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, డీసీఆర్బీ డీఎస్పీ మల్లయ్య స్వామి, ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ, సీఐలు వెంకటేశ్వర్లు, శ్రీలక్ష్మి, జితేందర్, యాసిన్, ఇంద్రసేనారెడ్డి, కరుణాకర్, నరేష్, ఆర్ఐలు రవి, లాల్‌బాబు, కృష్ణారావు, పోలీస్ అధికారులు, సిబ్బంది, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతో పాటు కళలు ,సంస్కృత కార్యక్రమాల్లో రాణించాలి

-జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 30 అక్టోబర్

మెదక్ జిల్లాలోని 31 పి యం శ్రీ పాఠశాలల విద్యార్థులకు కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా స్థాయి ఆర్ట్ అండ్ కల్చర్ పోటీలు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా 31 పి యం శ్రీ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు పాఠశాల స్థాయిలో ఈ పోటీలు నిర్వహించి అందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లా స్థాయిలో ఈ పోటీలు నిర్వహించడం జరిగింది. మొత్తం నాలుగు విభాగాలలో (Art - Dance - Music - Craft) నిర్వహించిన ఈ పోటీలలో ఒక్కొక్క పాఠశాల నుండి ఒక్కొక్క విభాగంలో ఒక్కొక్క స్టూడెంట్ , గైడ్ టీచర్లు పాల్గొనడం జరిగింది. ఇందులో ప్రతి విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులకు మెమొంటో మరియు ప్రశంస పత్రాలు అందజేశారు. నాలుగు విభాగాలలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులు ఒక గైడ్ టీచర్ తో పాటు హైదరాబాదులో నవంబర్ 4వ తారీఖు నాడు రాష్ట్రస్థాయిలో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొనవలసి ఉంటుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ..విద్యార్థులు చదువుతో పాటు కళల్లోనూ రాణించాలని ఆయన సూచించారు. విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు నృత్యం , సంగీతం ,వాయిద్య , సంగీతం ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో కళలు ,సాహిత్యం వైపు దృష్టి మళ్లించడానికి ఇది ఒక చక్కని కార్యక్రమం అని తెలిపారు.






విజేతలు ...


ఆర్ట్ లో తేజస్విని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ (శంకరంపేట ఆర్), డాన్స్ లో వైష్ణవి, 10 వ తరగతి, జడ్పీ స్కూల్ (కూసంగి,), సంగీతంలో హర్షవర్ధన్ , 8వ తరగతి గురుకుల పాఠశాల (తూప్రాన్), క్రాఫ్ట్ గోవర్ధన్, పదవ తరగతి, (గోమారం), ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు సీఎంఓ సుదర్శన్ మూర్తి, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, యువజన క్రీడల నిర్వహణ అధికారి రమేష్ ,వివిధ అంశాలకు సంబంధించిన జడ్జిలు, నిర్వాహకులు పాల్గొనడం జరిగింది.

డిండి అక్టోబర్ 30 తెలంగాణ పత్రిక:డిండి మండలం చెరుకుపల్లిలో ఎమ్మెల్యే బాలునాయక్ చేతుల మీదుగా హైమాస్ట్ లైట్లు, ఓపెన్ జిమ్ ప్రారంభం

(తెలంగాణ పత్రిక) 30 అక్టోబర్

డిండి: మండల పరిధిలోని చెరుకుపల్లి స్టేజ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన గౌరవనీయ హైమాస్ట్ లైట్లను (హైమక్స్ లైట్స్) స్థానిక శాసనసభ్యులు (ఎమ్మెల్యే) బాలునాయక్ ఘనంగా ప్రారంభించారు. అనంతరం చెరుకుపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను అత్యంత వైభవంగా ప్రారంభించారు. గ్రామ ఉప సర్పంచ్ బొడ్డు చిట్టెమ్మ పాండు రిబ్బన్ కటింగ్ చేసి ఈ ఓపెన్ జిమ్‌ను అధికారికంగా ప్రారంభించగా, ఎమ్మెల్యే బాలునాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలునాయక్ గారితో పాటు సర్పంచ్ మీసాల రామచంద్రయ్య గ్రామ కార్యదర్శి చిరంజీవి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముత్యాల శశిధర్ రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, యువత మరియు ప్రజల ఆరోగ్య పరిరక్షణకు తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, ఈ హైమాస్ట్ లైట్లు, ఓపెన్ జిమ్ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వార్డు మెంబర్లు కాశమ్మ, బుచ్చమ్మ, ఎల్లమ్మ, సుధాకర్, అంజయ్య, శ్రీనుతో పాటు గ్రామ పెద్దలు మంద వెంకట్ రెడ్డి, అడపాల శేఖర్ రెడ్డి, దండుగల సైదులు పాల్గొన్నారు. అలాగే మాజీ ఎంపీటీసీలు తిరుపతయ్య, లింగయ్య, మనికమ్మ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డమీది సాయి, ప్రధాన కార్యదర్శి మీసాల రజినీకాంత్, స్థానిక యువకులు ప్రశాంత్ రెడ్డి జాజుల శేఖర్ మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





ప్రభుత్వాసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలి

-విద్య,వైద్యానికి అధిక ప్రాధాన్యం

-మౌలిక వసతులు కల్పిస్తాం

-ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

రాయికల్ మండల అక్టోబర్ 30(తెలంగాణ పత్రిక):

ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రిలో హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు.ఆస్పత్రిలో ప్రజలకు అందించిన వైద్య సేవల వివరాలను,అందిస్తున్న వైద్య సేవలను, హాస్పిటల్ లో కావలసిన మౌలిక వసతుల వివరాలను సూపరిండెంట్ డాక్టర్ శశికాంత్ రెడ్డి సమావేశంలో వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యమందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కేంద్రం లో మెడికల్ కాలేజి, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు తో నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయన్నారు. వృత్తిపరంగా డాక్టర్ నైనా నేను జగిత్యాల నియోజ కవర్గం ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. ఒపి,ఐపి సేవలు బాగున్నాయని సాధారణ ప్రసవాల కోసం వైద్యులు కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. హాస్పిటల్ కు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సమస్యను ప్రభుత్వానికి, వైద్య ఆరోగ్య శాఖకు గురించి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం హాస్పిటల్ లోని వార్డులను పరిశీలించి రోగులతో మాట్లాడి వైద్య సేవలు, వసతులు అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రిలో వసతులకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని నిధులు మంజూరు కు కృషి చేస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ మనోహర్ గౌడ్,తహసిల్దార్ నాగార్జున,కౌన్సిలర్ తోపారపు ప్రవంతి సురేష్, వైద్యులు డాక్టర్ రామకృష్ణ,శుదక్షణ, శ్రీకాంత్, రజిత, సుధ, రాజ్ కుమార్, అఖిల, సిందూజ, లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్, హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్, నాయకులు కోల శ్రీనివాస్,తలారి రాజేష్, స్పందన సాగర్ రావు, మచ్చ శేఖర్, మున్ను, గుర్రం మహేందర్ గౌడ్, వైద్య సిబ్బంది నాయకులు తదితరులు పాల్గొన్నారు.





ఘనంగా బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు గట్టు వేణు గౌడ్ జన్మదిన వేడుకలు

-శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వన్నాల వెంకటరమణ, నాయకులు



ఆత్మకూరు, అక్టోబర్ 30, (తెలంగాణ పత్రిక):

బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు గట్టు వేణు గౌడ్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఆత్మకూరు మండల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వన్నాల వెంకటరమణ, ఎడ్ల అశోక్ రెడ్డి, జిల్లా నాయకుడు ముత్యాల శ్రీనివాస్ గౌడ్ హాజరై గట్టు వేణు గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం, ప్రధాన కార్యదర్శి బయ్యా పైడి, ఆచార్య రవ్వ శివప్రసాద్, బీజేవైఎం మండల అధ్యక్షుడు రాచర్ల నరేష్, జిల్లా నాయకులు మామునూరు శ్రీనివాస్, ఉగా సాయికృష్ణతో పాటు పలువురు మండల నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 30



నర్సాపూర్ ఏరియా ఆసుపత్రినీ డి సి హెచ్ శివ దయాలతో జిల్లా కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. ఆస్పత్రి లోని వివిధ విభాగాలను పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సేవలు, వైద్యులు, సిబ్బంది అందుబాటు, విధుల హాజరుపై ఆరా తీశారు.సిబ్బంది హాజరు వివరాలను పరిశీలించారు. విధులకు సమయపాలనతో హాజరై రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. రోగుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ప్రణాళికలు రూపొందించి అందుకు అనుగుణంగా రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టి పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ వంశి, డాక్టర్లు మీర్జా , గైనకాలజిస్ట్. ప్రేమ వర్ధిని,డాక్టర్ దుర్గా అనస్థీటిస్ట్ సివిల్ సర్జన్ రాము, వసుధ, వీణా ప్రియదర్శిని అన్ని నర్సింగ్ అధికారులు ల్యాబ్ టెక్నీషియన్లు సిబ్బంది పాల్గొన్నారు.

మియాపూర్ ప్రభుత్వ భూమి సర్వే నం,100, 101, పేదలకు కేటాయించాలి

-పేదలకు ఇంటి స్థలాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించి ఇవ్వాలి .

-సిపిఐ శేలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ టి.రామకృష్ణ డిమాండ్.

తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి శేర్లింగంపల్లి నియోజకవర్గం అక్టోబర్ 30.



మియాపూర్ సర్వే నంబర్లు 100, 101కు సంబంధించిన భూము లను ప్రభుత్వ భూములుగా గుర్తిస్తూ సుప్రీంకోర్టు తీర్పు వెలు వడిన నేపథ్యంలో, ఆ భూము లను ప్రభుత్వం వెంటనే స్వాధీ నం చేసుకుని పేద ప్రజల సంక్షేమానికి వినియోగించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) డిమాండ్ చేస్తోంది. హైదరాబాద్ నగరంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో వేలాది మంది పేదలు సొంత ఇల్లు లేక, అద్దె ఇళ్లలో ఉంటూ అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఇంటి స్థలాల కోసం, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వ భూములు పేదల అవసరాలకు ఉపయోగపడాల్సిందే తప్ప, ప్రైవేటు వ్యక్తుల ప్రయోజనాలకు ఉపయోగపడకూడదు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో సుమారు 550 ఎకరాల 39 గుంటల భూమిని ప్రజా ప్రయోజనాల కోసం వినియోగించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలి. అర్హులైన నిరుపేద కుటుంబాలను గుర్తించి వారికి ఇంటి స్థలాలు కేటాయించడంతో పాటు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మించి ఉచితంగా అందించాలి. ప్రభుత్వం ఎన్నికల సమయంలో పేదలకు ఇచ్చిన ఇళ్ల హామీలను అమలు చేయాలి. భూముల పరిరక్షణకు చర్యలు తీసుకుంటూనే, పేదలకు న్యాయంగా దక్కాల్సిన ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణాన్ని ఆలస్యం చేయకుండా చేపట్టాలి. లేనిపక్షంలో పేద ప్రజలను సమీకరించి సీపీఐ ఆధ్వర్యంలో భూ పోరాటాలు నిర్వహిస్తాం. పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నాం.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

సోమారంలో పోలీసుల కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్

-3 నంబర్ ప్లేట్లు లేని వాహనాలు గుర్తింపు.. 8 వాహనాలకు చలానాలు



పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :

మండలంలోని సోమారం గ్రామంలో తొర్రూరు పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించారు. సీఐ గణేష్, ఎస్సై మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది గ్రామంలో తనిఖీలు చేపట్టారు..ఈ సందర్భంగా నంబర్ ప్లేట్లు లేని మూడు ద్విచక్ర వాహనాలతో పాటు, నిబంధనలకు విరుద్ధంగా నంబర్ ప్లేట్లు కలిగిన మరో ఎనిమిది వాహనాలను గుర్తించి చలానాలు విధించారు. అలాగే రెండు కార్లతో పాటు, ఇసుక అక్రమ రవాణాకు వినియోగిస్తున్న ఒక ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నారు.పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పోలీసులు గ్రామస్థులతో మమేకమై ప్రజల భద్రత, పోలీసు సేవలు, సామాజిక బాధ్యతలపై అవగాహన కల్పించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, వాహనాలకు సరైన నంబర్ ప్లేట్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, హెడ్ కానిస్టేబుల్లు, కానిస్టేబుల్స్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కిరాణా దుకాణాల్లో మహిళలే టార్గెట్.. ఇద్దరు చైన్ స్నాచర్లు అరెస్ట్!

-రూ.4 లక్షల విలువైన బంగారం స్వాధీనం చేసుకునేందుకు పోలీసుల చర్యలు

సూర్యాపేట, అక్టోబర్ 29: తెలంగాణ పత్రిక-జిల్లా ప్రతినిధి

కిరాణా దుకాణాల్లో మహిళలు ఒంటరిగా ఉన్న సమయాన్ని అదునుగా చేసుకొని చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను సూర్యాపేట పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. సూర్యాపేట, కోదాడ పట్టణాల్లో జరిగిన రెండు చైన్ స్నాచింగ్ కేసులను ఛేదించారు. నిందితులు దొంగిలించిన సుమారు రూ. 4 లక్షల విలువైన బంగారు ఆభరణాలను ఖమ్మం పట్టణంలోని ముత్తూట్ ఫైనాన్స్‌లో తాకట్టు పెట్టినట్లు పోలీసులు గుర్తించారు. సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్ కేసు వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా డీఎస్పీ ప్రసన్న కుమార్, సీఐ వెంకటయ్య పాల్గొన్నారు.

కిరాణా వస్తువులు అడిగి.. బంగారు గొలుసు అపహరణ

ఈ నెల 26వ తేదీ సాయంత్రం 6.45 గంటల సమయంలో సూర్యాపేట పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీలో ఓ కిరాణా దుకాణంలో మహిళ ఒంటరిగా ఉండటాన్ని ఇద్దరు వ్యక్తులు గమనించారు. సిగరెట్, వాటర్ బాటిల్, సెంటర్ ఫ్రెష్ కావాలని అడిగి ఆమె వాటిని ఇచ్చే పనిలో నిమగ్నమైన సమయంలో మెడలోని బంగారు పుస్తెల తాడును లాక్కొని మోటార్ సైకిల్‌పై పరారయ్యారు. ఈ ఘటనపై సూర్యాపేట రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. అదేవిధంగా ఈ నెల 11వ తేదీన కోదాడ పట్టణంలోని మరో కిరాణా దుకాణంలో మహిళ మెడలో ఉన్న సుమారు రెండు తులాల బంగారు పుస్తెల తాడును ఇదే తరహాలో అపహరించారు. ఈ ఘటనపై కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది.



సీసీటీవీ ఆధారంగా నిందితుల గుర్తింపు

రెండు ఘటనలపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఆయా ప్రాంతాల్లోని సీసీటీవీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించి నిందితులను గుర్తించారు. వారి గత నేర చరిత్రను పరిశీలించగా గంజాయి, దొంగతనం కేసుల్లో ప్రమేయం ఉన్నట్లు గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో అక్టోబర్ 29న సూర్యాపేట పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్డు వద్ద రెండో పట్టణ ఎస్ఐ కె. గోపికృష్ణ సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఖమ్మం వైపు నుంచి వస్తున్న ఇద్దరు వ్యక్తులు పోలీసులను చూసి అనుమానాస్పదంగా వ్యవహరించారు. దీంతో వారిని అదుపులోకి తీసుకొని విచారించగా సూర్యాపేట, కోదాడ పట్టణాల్లో జరిగిన చైన్ స్నాచింగ్ ఘటనల్లో తామే పాల్గొన్నట్లు అంగీకరించారు.

నిందితుల వివరాలు

1. షేక్ ఖాసీం అలియాస్ షన్ను (23) -- ఖమ్మంలోని బురాన్‌పురం, లెనిన్ నగర్‌కు చెందినవాడు. కార్ డెకరేటర్‌గా పనిచేస్తున్నాడు. ఇతనిపై గతంలో గంజాయి, దొంగతనం కేసులు ఉన్నాయి.
2. తుమ్మాటి భరత్ కుమార్ అలియాస్ భరత్ (24) -- ఖమ్మంలోని మామిళ్లగూడెం, సాయిబాబా గుడి సమీప ప్రాంతానికి చెందినవాడు. ప్రైవేట్ ఆసుపత్రిలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. ఇతనిపై గంజాయి కేసులు ఉన్నాయి. నిందితులు చోరీ చేసిన సుమారు రూ. 4 లక్షల విలువైన బంగారు ఆభరణాలను ఖమ్మం పట్టణంలోని ముత్తూట్ ఫైనాన్స్‌లో తాకట్టు పెట్టినట్లు పోలీసులు గుర్తించారు. వాటిని స్వాధీనం చేసుకునేందుకు చర్యలు చేపట్టారు.

వరుస నేరాలకు పాల్పడితే జిల్లా బహిష్కరణ.. పీడీ యాక్ట్

ఈ సందర్భంగా ఎస్పీ కె. నరసింహ మాట్లాడుతూ అలవాటుగా నేరాలకు పాల్పడుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇలాంటి నేరస్థులపై రౌడీషీట్లు, సస్పెక్ట్ షీట్లు నమోదు చేయడంతో పాటు అవసరమైతే జిల్లా బహిష్కరణ, పీడీ యాక్ట్ అమలు చేసే అంశాలను పరిశీలిస్తామని తెలిపారు. నేరస్థులను ఎక్కువ కాలం జైలులో ఉంచేలా చట్టపరమైన చర్యలకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని, ఈ మేరకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు.

మహిళలు అప్రమత్తంగా ఉండాలి

మహిళలు, ముఖ్యంగా కిరాణా దుకాణాలు నిర్వహించే వారు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. దుకాణాల్లో ఒంటరిగా ఉన్న సమయంలో మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని కోరారు. జిల్లాలో పెద్ద ఎత్తున సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేశామని, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ నేరాల నియంత్రణ, ఛేదనకు పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోందన్నారు. ప్రజలు కూడా తమ ఇళ్లు, వ్యాపార సంస్థల వద్ద సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రెండు చైన్ స్నాచింగ్ కేసులను ఛేదించి నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సీఐ వెంకటయ్య, ఎస్ఐ కె. గోపికృష్ణ, రామనరసయ్య, శ్రీరాములు, కొండ రమేష్, నవీన్‌లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో డీఎస్పీ ప్రసన్న కుమార్, సీఐ వెంకటయ్య, ఎస్ఐలు సందీప్, కనకరత్నం తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ మలిదశ ఉద్యమకారులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి

-వారికి తగిన గౌరవం సామాజిక భద్రత పెంచాలని టి జె పి రాష్ట్ర అధ్యక్షులు శివరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు



కరీంనగర్ జిల్లా అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

ఈరోజు స్థానిక కరీంనగర్ పట్టణంలోనీ తెలంగాణ జనత పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సమ్మేళనంలో రాష్ట్ర అధ్యక్షుడు కుత్తాడు శివరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులు ఎన్నో త్యాగాలు, పోరాటాలు చేశారని, వారి కృషి ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని పేర్కొన్నారు అయితే అనేకమంది ఉద్యమకారులకు నేటికీ తగిన గుర్తింపు ఆర్థిక భరోసా ప్రభుత్వ సహాయం అందాల్సిన అవసరం ఉందని తెలిపారు ఈ నేపథ్యంలో తెలంగాణ జనతా పార్టీ తరఫున రాష్ట్ర ప్రభుత్వానికి కింది డిమాండ్లను వెల్లడించారు ఒకటి తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారికి ప్రభుత్వ అధికారిక గుర్తింపు కల్పించాలి, రెండవది అర్హులైన ప్రతి ఉద్యమకారులందరికీ ప్రత్యేక గుర్తింపు కార్డులు జారీ చేయాలి మూడవది ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలి నాలుగవది ప్రతి ఉద్యమకారుడికి ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలి ఐదవది ప్రతి ఉద్యమకారుడికి శాశ్వత పింఛన్ కల్పించాలి ఆరవది ఆర్థికంగా వెనుకబడిన ప్రతి ఉద్యమకారుడికి కుటుంబ సంక్షేమం ఇతర అవసరమైన ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి చేకూరాలి ఏడవది ప్రతి ఉద్యమకారుడికి అర్హత కలిగిన వారికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి మానవతా దృక్పథంతో ఇవి అన్నీ కూడా ప్రభుత్వం పరిశీలించి ప్రతి ఒక్కరికి కల్పించేటట్టు ప్రభుత్వం ఒక సర్వే చేసి వారికి అందజేయాలని ఈ సమావేశంలో మా పార్టీ ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు తెలంగాణ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కాశిపాక అజయ్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మోగురం మేరియా, పి డి ఎస్ యూ రాష్ట్ర కోశాధికారి అంగిడి కుమార్, కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు బెజ్జంకి అంజయ్య, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు పెద్దల చంద్రకాంత్, లోకిని మల్లేష్, జల్ది రాజు, మొగిలి శివ, మేదరి శ్రీనివాస్, ఉప్పలయ్య, ముత్యం అశోక్ రెడ్డి, గండె కొమురయ్య ముదిరాజ్, రమేష్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు

మహిళా, బాలల రక్షణలో భరోసా, షీ టీం సేవలు అభినందనీయం

-భరోసా కేంద్రం పనితీరును ప్రశంసించిన యునిసెఫ్ బాలల రక్షణ బృందం

సూర్యాపేట, అక్టోబర్ 29 , తెలంగాణ పత్రిక, జిల్లా ప్రతినిధి:

సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలీసు భరోసా కేంద్రం, షీ టీం కార్యాలయాలను గురువారం యునిసెఫ్ బాలల రక్షణ బృందం సందర్శించింది. యునిసెఫ్ చైల్డ్ ప్రొటెక్షన్ స్పెషలిస్ట్ సోనికుట్టి జార్జ్, టెక్నికల్ అడ్వైజర్ డాక్టర్ ఫిలిప్స్‌తో కూడిన బృందం అదనపు ఎస్పీ రవీంద్ర రెడ్డితో కలిసి కేంద్రాలను సందర్శించి, బాధితులకు అందిస్తున్న సేవలను పరిశీలించింది. ఈ సందర్భంగా లైంగిక దాడులకు గురైన మహిళలు, బాలికలకు భరోసా కేంద్రం ద్వారా అందిస్తున్న సహాయం, తక్షణ రక్షణ చర్యలు, వైద్య సేవలు, న్యాయపరమైన మార్గదర్శకత్వం, కౌన్సెలింగ్, పునరావాస కార్యక్రమాల గురించి బృందం సభ్యులు వివరాలు తెలుసుకున్నారు. బాధితులకు ఒకే చోట సమగ్ర సేవలు అందించేందుకు చేపడుతున్న చర్యలను పరిశీలించారు.



మహిళలు, చిన్నారులకు అండగా భరోసా కేంద్రం

అదనపు ఎస్పీ రవీంద్ర రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆధ్వర్యంలో భరోసా, షీ టీం బృందాలు మహిళలు, బాలల రక్షణకు కృషి చేస్తున్నాయని తెలిపారు. లైంగిక దాడుల బాధితులకు అండగా నిలిచి, వారికి భద్రత కల్పించడంతో పాటు సామాజికంగా ధైర్యాన్ని నింపడం ఈ కేంద్రాల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. బాధితులు వివిధ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా భరోసా కేంద్రం ద్వారా న్యాయపరమైన, వైద్యపరమైన, రక్షణపరమైన సేవలను ఒకే చోట అందిస్తున్నట్లు వివరించారు. అవసరమైన వారికి కౌన్సెలింగ్, న్యాయపరమైన సలహాలు అందించడంతో పాటు బాధితుల పరిస్థితిని బట్టి పునరావాస చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అర్హులైన బాధితులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆర్థిక సహాయం అందేలా సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తున్నట్లు వెల్లడించారు.

భరోసా కేంద్రం సేవలపై ప్రశంసలు

భరోసా కేంద్రంలో నిర్వహిస్తున్న రికార్డులు, కౌన్సెలింగ్ విధానాలను యునిసెఫ్ బృందం పరిశీలించింది. బాధితులకు సేవలు అందిస్తున్న తీరును తెలుసుకున్న బృందం కేంద్రం పనితీరును అభినందించింది. ఈ కార్యక్రమంలో భరోసా టీం ఎస్ఐ మౌనిక, షీ టీం ఎస్ఐ నీలిమతో పాటు యునిసెఫ్ బృందం సభ్యులు పాల్గొన్నారు.

మున్సిపల్ బావి భూమికి అక్రమ రిజిస్ట్రేషన్!

-బాధ్యులపై చర్యలకు కలెక్టర్ ఆదేశాలు
-ముగ్గురు మాజీ అధికారులపై క్రమశిక్షణ చర్యలు..
డేటా ఎంట్రీ ఆపరేటర్ తొలగింపు..
క్రిమినల్ ఫిర్యాదుకు ఆదేశం

సూర్యాపేట, అక్టోబరు 29, తెలంగాణ పత్రిక, జిల్లా ప్రతినిధి :

హుజూర్‌నగర్: మున్సిపాలిటీకి చెందిన ప్రభుత్వ ఆస్తుల రికార్డుల తారుమారు వ్యవహారం హుజూర్ నగర్‌లో తీవ్ర కలకలం రేపుతోంది. మున్సిపాలిటీకి చెందిన బావి భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసినట్లు వెలుగులోకి రావడంతో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. ప్రభుత్వ ఆస్తుల రక్షణలో నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

ముగ్గురు మాజీ అధికారులపై క్రమశిక్షణ చర్యలు

ఈ వ్యవహారంపై నిర్వహించిన విచారణలో మున్సిపల్ ఆస్తులకు సంబంధించిన రికార్డుల నిర్వహణ, ధ్రువీకరణ, ప్రాసెసింగ్ ప్రక్రియలో పలు అవకతవకలు జరిగినట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో బాధ్యులుగా భావిస్తున్న ముగ్గురు మాజీ అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.



రికార్డుల తారుమారు వ్యవహారంలో పాత్ర ఉన్నట్లు గుర్తించిన డేటా ఎంట్రీ ఆపరేటర్‌ను విధుల నుంచి తొలగించాలని నిర్ణయించారు.

క్రిమినల్ కేసు నమోదుకు ఆదేశాలు

ప్రభుత్వ ఆస్తులకు సంబంధించిన రికార్డులను మోసపూరితంగా సృష్టించడం, తారుమారు చేయడం, అక్రమ లావాదేవీలకు పాల్పడిన అంశాలపై చట్టపర మైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. బాధ్యులపై క్రిమినల్ ఫిర్యాదు చేయడంతో పాటు మున్సిపల్ ఆస్తులకు సంబంధించిన రికార్డుల ను సమగ్రంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.

జిల్లావ్యాప్తంగా మున్సిపల్ ఆస్తులపై నిఘా

హుజూర్‌నగర్‌లో వెలుగుచూసిన ఈ ఘటన నేపథ్యంలో సూర్యాపేట జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల పరిధిలో ఉన్న ప్రభుత్వ ఆస్తులు, మున్సిపల్ భూములు, బావులు, ఇతర స్థిరాస్తుల రికార్డులను పరిశీలించాలని నిర్ణయించారు. రిజిస్ట్రేషన్ వివరాలు, మున్సిపల్ రికార్డులు, సంబంధిత అధికారిక పత్రాలను సరిపోల్చి ఎక్కడైనా అక్రమాలు జరిగాయా అనే కోణంలో సమగ్ర విచారణ చేపట్టనున్నారు.

ప్రభుత్వ ఆస్తులకు రక్షణ కల్పించాలి


ప్రజా అవసరాల కోసం కేటాయించిన ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. అలాంటి ఆస్తుల రికార్డులే తారుమారైతే ప్రజా ఆస్తుల భద్రత ప్రశ్నార్థకంగా మారుతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. అక్రమ రిజిస్ట్రేషన్ వెనుక ఉన్న అసలు బాధ్యులను గుర్తించి, ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకోవడంతో పాటు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పౌర హక్కులపై ప్రజల్లో చైతన్యం కల్పించాలి

-ఎమ్మార్వో నారాయణ

మెదక్ జిల్లా ,పెద్దశంకరంపేట, తెలంగాణ పత్రిక, తేదీ:30/10/2026

మండలంలోని జుక్కల్ గ్రామంలో శుక్రవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో నారాయణ, ఎస్సై ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రజల్లో పౌర హక్కుల పట్ల చైతన్యం కల్పించాలని, కుల, మత వివక్షకు తావులేకుండా సమానత్వ భావనతో మెలగాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ హక్కులతో పాటు బాధ్యతలను గుర్తించాలని తెలిపారు. అంటరానితనం, సామాజిక వివక్షను రూపుమాపేందుకు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యము

-రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి: (తెలంగాణ పత్రిక)అక్టోబర్, 30

ఎన్పీడీసీఎల్ ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి నియోజకవర్గం,చిట్యాల మండలం వడితల గ్రామంలో 2.2.కోట్ల వ్యయంతో నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ

విద్యుత్ రంగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా, సాగునీటి సదుపాయాల కల్పనతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గత రెండున్నరేళ్లలో ఉప ముఖ్యమంత్రి చొరవతో జిల్లాలో 12 కొత్త విద్యుత్ సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వ్యవసాయానికి విద్యుత్ పరంగా రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపడుతోందని మంత్రి తెలిపారు. భూగర్భ జలాల ఆధారంగా వ్యవసాయం చేసే రైతులకు బోర్లు, మోటార్ల ద్వారా సాగు చేసుకునేందుకు విద్యుత్ సదుపాయాలను మెరుగుపరుస్తూ అండగా నిలుస్తున్నామని వివరించారు. గోదావరి నది జలాలను, అందుబాటులో ఉన్న సాగునీటి వనరులను రైతులకు చేరువ చేసేందుకు డీబీఎం-38 ద్వారా నీటిని అందించే కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడుతున్న వాతావరణ మార్పులు, ప్రకృతి వైపరీత్యాలను దృష్టిలో ఉంచుకొని రైతులకు నీటి వసతి కల్పించడంతో పాటు ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని వివరించారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి మేలు చేకూర్చేలా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా, పేదలకు నాణ్యమైన సన్నబియ్యం పంపిణీ, మహిళలకు బస్సు వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద, మధ్యతరగతి విద్యార్థులకు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో సుమారు రూ.200 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. రైతుల సంక్షేమం, విద్యుత్, సాగునీరు, విద్యా రంగాల అభివృద్ధిలో ఎక్కడా రాజీ పడకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నిరంతరాయ విద్యుత్తు సరఫరా చేస్తున్నారని మంత్రి విద్యుత్తు సిబ్బందిని అభినందించారు.



విద్యుత్ రంగంలో గణనీయమైన అభివృద్ధి: ఎమ్మెల్యే గండ్ర,

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ రంగానికి ప్రాధాన్యతనిస్తూ ఉత్పత్తి సామర్థ్యాన్ని సుమారు 14 వేల మెగావాట్ల నుంచి 21 వేల మెగావాట్లకు పెంచిందని తెలిపారు. రైతులకు సాగు అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన విద్యుత్ అందించడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సమస్యల పరిష్కారానికి నూతన సబ్‌స్టేషన్ల ఏర్పాటు, ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంపు వంటి చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని గాంధీనగర్ గుట్ట ప్రాంతంలో కూడా 33/11 కేవీ సబ్‌స్టేషన్ మంజూరు చేయాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. గోదావరి జలాలను వినియోగించుకుంటూ డీబీఎం-38 ద్వారా 44,770 ఎకరాలకు సాగునీరు అందించడంతో పాటు, ఎస్సారెస్పీ పరిధిలోని మరో 70 వేల ఎకరాలను అనుసంధానం చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే నియోజకవర్గం వ్యవసాయ రంగంలో మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

విద్యుత్ పొదుపులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి: కలెక్టర్ రాహుల్ శర్మ

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ నూతన విద్యుత్ ఉపకేంద్రం ప్రారంభంతో ఐదు గ్రామాల ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందుబాటులోకి రావడం సంతోషకరమన్నారు. విద్యుత్ సరఫరా వ్యవస్థను సమర్థంగా వినియోగించుకోవడంతో పాటు విద్యుత్ వృథాను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అవసరం లేనప్పుడు విద్యుత్ పరికరాలను ఆపివేయాలని, విద్యుత్‌ను విచక్షణతో, పొదుపుగా వినియోగించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పి సిరిశెట్టి సంకీర్త్, ఎంపిడిసిఎల్ డైరెక్టర్ మోహన్ రావు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాజబాబు మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ సదానందం, సర్పంచ్ భగవాన్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

-ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం అక్టోబర్ 30.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ప్రొద్దుటూరు, ఎదులగూడెం, మాందాపురం గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులు ఏ గ్రేడ్ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని, దళారులను నమ్మి మోసపోవద్దని, ఎల్‌నినో ప్రభావంపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో తాగునీటి సౌకర్యం కల్పించాలని మార్కెట్ అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్



చైర్మన్ గరిసె రవి, వైస్ చైర్మన్ జక్కా జంగారెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు మాజీ డైరెక్టర్లు మాజీ మార్కెట్ చైర్మన్ భీమా నాయక్, మండల అధ్యక్షుడు బత్తిని సహదేవ్, పట్టణ అధ్యక్షుడు జానకిరాములు, దేవస్థానం చైర్మన్ తుమ్మల శ్రీనివాస్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రేసు బుచ్చిరెడ్డి, ఉలిపే మల్లేశం, ఏర్పుల వెంకటేశం, రసూల్, పులిపుల రాములు, ఎం. మల్లేశం, ఎం. లింగయ్య, ఉక్కుర్తి స్వామి, చలిగంజి బిక్షపతి, మాస్కు నరసింహ పాల్గొన్నారు. మాందాపురం కార్యక్రమంలో ఏపీఎం అంజయ్య, డీపీఎం వెంకటేశం, సీసీ బాబు, తిరుపతమ్మ, సర్పంచ్ దంతూరి అండాలు అంజయ్య, ఉపసర్పంచ్ కే. రాములు, సోలిపురం వెంకటరెడ్డి, నవీన్, సోలిపురం సాగర్ రెడ్డి, వినోద, సంతోష, కావ్య, లలిత, వడ్డెబోయిన సంతోష్, పీఏసీఎస్ సీఈవో ముత్యాలు, సాయికుమార్, మాదాని బాలశౌరి, బుగ్గ రాములు, శ్యామల యాదమ్మతో పాటు రైతులు, గ్రామ నాయకులు, మార్కెట్, నాబార్డు, మండల అధికారులు పాల్గొన్నారు.

రోజువారీ లక్ష్యాలను నిర్దేశించుకుని రీ సర్వే పూర్తి చేయాలి

-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.

నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక)

రోజువారీగా లక్ష్యాలను నిర్దేశించుకుని రీ సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం నర్సాపూర్ (జి) మండలం చాక్ పల్లి గ్రామంలో కొనసాగుతున్న భూముల రీ సర్వే ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టిన భూముల రీ సర్వే వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. మొత్తం రీ సర్వే చేయాల్సిన భూమి, పట్టా భూములు, ఎస్ఆర్ఎస్పీ భూములు, తదితర భూముల వివరాలు అడిగారు. భూముల హద్దుల గుర్తింపు పక్కాగా ఉండాలన్నారు. రీ సర్వే ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. సర్వే



బృందం మొత్తం సభ్యుల పర్యవేక్షణలో, సంబంధిత రైతుల సమక్షంలో మాత్రమే సర్వే చేపట్టాలన్నారు. నిర్ణీత గడువులోగా రీ సర్వే ప్రక్రియను పూర్తి చేయాలన్నారు.రీ సర్వే ప్రక్రియ చేపట్టే సిబ్బంది తప్పనిసరి ఎండ నుండి రక్షణ పొందేలా టోపీలు ధరించాలని సూచించారు. తాగునీరు తగినంత అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ఓఆర్ఎస్ ద్రావణం తీసుకోవాలని పేర్కొన్నారు. అధికారులు, రైతుల పరస్పర సమన్వయంతో రీ సర్వే ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని తెలిపారు. స్థానిక రైతుతో మాట్లాడుతూ, ఆయన సాగు చేసిన పంటల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, నీటి కొరత అంశాలను బేరీజు వేసుకొని తక్కువ నీటితో పండే పంటలు మాత్రమే పండించాలని సూచించారు. వ్యవసాయ క్షేత్రంలో పంట కుంటలు (ఫామ్ పాండ్) లు నిర్మించుకోవాలని అన్నారు. పంట కుంటల నిర్మాణంతో భవిష్యత్తులో నీటి ఇబ్బందులు కలగకుండా ఉంటాయని చెప్పారు. రైతులు తమ పంట పొలాలలో పంట కుంటలు నిర్మించుకునే విధంగా అధికారులు ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీకాంత్, సర్వేయర్ విలాస్, సర్పంచ్ సుధాకర్,ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 26వ తేదీ వరకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR)

-ఆర్డీఓ డాక్టర్ కె. రమాదేవి

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 30 అక్టోబర్

మెదక్ ఆర్డీఓ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం శుక్రవారం మెదక్ ఆర్డీఓ కార్యాలయంలో 34-మెదక్ అసెంబ్లీ నియోజకవర్గ ఆర్డీఓ మరియు ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్ఓ) డాక్టర్ కె. రామాదేవి ఆధ్వర్యంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) కార్యక్రమం పొడిగింపు మరియు సవరించిన షెడ్యూల్ గురించి వివరించారు. నోటీసుల జారీ, విచారణ మరియు పరిష్కార ప్రక్రియ గడువును నవంబర్ 26వ తేదీ వరకు పొడిగించినట్లు, తుది ఓటర్ల జాబితాను నవంబర్ 30వ తేదీన ప్రచురించనున్నట్లు తెలియజేశారు. అదేవిధంగా నోటీసుల పరిష్కారానికి సంబంధించిన పెండింగ్ నివేదికను రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ప్రస్తుతం కేవలం 387 నోటీసులు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని కూడా త్వరలో పరిష్కరించనున్నట్లు తెలిపారు. అలాగే ఫారం-6, ఫారం-6ా, ఫారం-7 మరియు ఫారం-8 దరఖాస్తుల పరిష్కార పురోగతి, వాటి ప్రస్తుత స్థితి గురించి



వివరించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి చేసేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఆర్డీఓ డాక్టర్ కె. రమాదేవి కోరారు.ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

పెద్ద లింగాపూర్ యాదవ కుటుంబ గొర్ల పాక సమస్య పరిష్కరించాలి

- ప్రెస్ క్లబ్ లో యాదవ సంఘం డిమాండ్



రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 30 తెలంగాణ పత్రిక

యాదవుల సమస్యలపై సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఇల్లంతకుంట మండల యాదవ సంఘం నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇల్లంతకుంట మండల యాదవ సంఘం అధ్యక్షులు ఓరుపుల రాములు యాదవ్ మాట్లాడుతూ... మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో యాదవులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యంగా పెద్ద లింగాపూర్ గ్రామంలో ఎద్దు వేణు యాదవ్ కుటుంబానికి చెందిన గొర్ల పాక విషయంలో తలెత్తిన వివాదం చాలా రోజులుగా పెండింగ్ లో ఉందన్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులతో మాట్లాడామని, అధికారులు సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.అధికారులు ఇచ్చిన హామీని నిలబెట్టుకుని వెంటనే న్యాయం చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ విలేకరుల సమావేశంలో గౌరవ అధ్యక్షులు మల్యాల మల్లేశం, జిల్లా నాయకులు నూనె శ్రీనివాస్ యాదవ్, ప్రధాన కార్యదర్శి బుల్లవేణి అజయ్ యాదవ్, పెద్ద లింగాపూర్ యాదవ సంఘం అధ్యక్షులు అమ్ముల అశోక్ దాసారం సంఘం అధ్యక్షులు శ్రీశైలం తదితర యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

విబిజి రామ్ జీ పనులు సమర్థవంతంగా చేపట్టాలి:

-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.




నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక)

విబిజి రామ్ జీ పనులు సమర్థవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ లోకేశ్వరం మండలం అర్లి - గొడిసెర గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విబిజి రామ్ జీ కింద గ్రామంలో ప్రతి ఒక్కరు ఉపాధి పొందాలని పేర్కొన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు జాబ్ కార్డులు కలిగి ఉన్న వారిని కూలి పనులకు వెళ్లేలా ప్రోత్సహించాలని సూచించారు. విబిజి రామ్ జీ కార్యక్రమం కింద విస్తృతంగా నీటి సంరక్షణ నిర్మాణాలు చేపట్టాలని చెప్పారు. నీటి సంరక్షణ చర్యల వల్ల భవిష్యత్తులో నీటి సమస్యలు తలెత్తకుండా ఉంటాయని పేర్కొన్నారు. గ్రామంలో స్వాధ్యాయి వృక్ష మందిరానికి స్థలం కేటాయింపు అంశంపై స్థానికులతో మాట్లాడారు. వృక్ష మందిరం కార్యక్రమానికి సంబంధించిన వివరాలను సంబంధిత వ్యక్తులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం, లీజు, ఇతర మార్గాల ద్వారా వృక్షాలు నాటేందుకు స్థలాన్ని కేటాయించే అంశంపై అధికారులకు సూచనలు చేశారు. సంబంధిత స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. సదరు ప్రాంతంలో గ్రావెల్, స్టోన్ మెటీరియల్ ఉన్నదేమో తెలుసుకునేందుకు మైనింగ్ అధికారుల ద్వారా వివరాలు సేకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సూర్యారావు, సర్పంచ్ జంగం ప్రసన్న, గ్రామస్తులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

తహసీల్దార్ మహమ్మద్ షఫీకి ఘన సన్మానం చేసిన జామ మజీద్ కమిటీ సభ్యులు

తెలంగాణ పత్రిక ఓదెల అక్టోబర్ 30



ఓదెల. మండల కేంద్రంలోని జామా మస్జిద్ ఆధ్వర్యంలో శుక్రవారం జుమ్మా నమాజ్ అనంతరం ఓదెల మండల తహసీల్దార్‌గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన మహమ్మద్ షఫీ ని మస్జిద్ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శాలువా కప్పి సత్కరించి, ఆయనకు అల్లాహ్ ఆశీస్సులు, దువాలు అందజేశారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహిస్తూ ప్రజలకు మరింత సేవ చేయాలని ముస్లిం సోదరులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సదర్ సాబ్ ఎండీ సర్వర్,బిస్మిల్లా, అజ్జు, రఫీ, పాషా, ఇమ్రాన్, మహిబూబ్, బాషు, మోసిన్, అఖలాక్, అన్వర్ తదితర ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలలో విద్యార్థినులకు ఏకరూప దుస్తుల పంపిణీ



నంగునూరు, అక్టోబర్ 30(తెలంగాణ పత్రిక) :

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని ప్రభుత్వ కళాశాలలో విద్యార్థినులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శివకోటి మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు మెరుగైన విద్యా సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రైవేటు కళాశాలలకు దీటుగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యాబోధన కొనసాగుతోందని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రభుత్వ కళాశాలల్లో చేరి అందుబాటులో ఉన్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థినులకు ఏకరూప దుస్తుల పంపిణీ చేయడం ద్వారా వారిలో సమానత్వ భావన, క్రమశిక్షణ పెంపొందుతాయని తెలిపారు. విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ పట్టుదలతో ముందుకు సాగాలని, ఉన్నత విద్యను అభ్యసించి తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ కళాశాలల్లో లభిస్తున్న అవకాశాలను వినియోగించుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ప్రిన్సిపాల్ శివకోటి పిలుపునిచ్చారు.

ఎస్ ఆర్ ఆర్ డిగ్రీ ప్రభుత్వ కళాశాలలో నవంబర్ 1న మెగా జాబ్ మేళా : ప్రిన్సిపల్ రామకృష్ణ



కరీంనగర్ జిల్లా అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

కరీంనగర్ పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర (ఎస్ ఆర్ ఆర్) ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వచ్చే నెల ఒకటో తారీఖున మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు స్థానిక ఎస్ ఆర్ ఆర్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ కే రామకృష్ణ తెలిపారు శుక్రవారం దీనికి సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించారు ఈ జాబ్ మేళాలో పాల్గొనే కంపెనీలు (అమర రాజా, సయ్యంట్) సహా ప్రముఖ కంపెనీల ద్వారా దాదాపు 500 లకు పైగా ఉద్యోగ ఖాళీలు ఉన్నట్టు కాలేజీ ప్రిన్సిపల్ పేర్కొన్నారు ఈ కార్యక్రమం కు ప్రతి ఒక్కరూ ఉదయం 9 గంటల నుంచి జరిగే మేళాకు అభ్యర్థులు తగిన విద్య అర్హత ధ్రువపత్రాలు రెజ్యూమ్ తో హాజరుకావాలని సూచించారు ఈ కార్యక్రమంలో కాలేజీ వైస్ ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు

-క్లాస్‌మేట్ కు డిగ్రీ మిత్రుల ఆర్థిక చేయూత



పెద్దవంగర, అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక):

స్నేహబంధానికి చిరునామాగా నిలుస్తూ ఆపదలో ఉన్న తమ డిగ్రీ క్లాస్‌మేట్ కుటుంబానికి మిత్రులు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. పెద్దవంగర మండలం చిట్యాల గ్రామానికి చెందిన డిగ్రీ క్లాస్‌మేట్ పోతుకునూరి ప్రవీణ్ భార్య సుమలత అనారోగ్యంతో బాధపడుతుండటంతో విషయం తెలుసుకున్న డిగ్రీ మిత్రులు స్పందించి ఈ ఆర్థిక సహాయం అందజేశారు. కష్టకాలంలో స్నేహితుడి కుటుంబానికి అండగా నిలవడం తమ బాధ్యతగా భావించి తోటి మిత్రులంతా ముందుకు రావడం అభినందనీయంగా నిలిచింది. స్నేహం అంటే కేవలం కలిసి చదువుకోవడం, ఆనందాలను పంచుకో వడమే కాకుండా కష్టసమ యాల్లో ఒకరికొకరు తోడుగా నిలవడమేనని నిరూపించారు. ఈ ఆర్థిక సహాయ కార్యక్రమంలో అనుమాండ్ల ప్రవీణ్ రెడ్డి, గౌరీ సోమన్న, గద్దల సురేష్, పెండ్యాల దయాకర్, బానోతు రవి, అన్నం నవీన్ రెడ్డి, లేతాకుల మహేందర్ రెడ్డి, మచ్చ సతీష్, గార కుమార్ స్వామి, గంజి శ్యామ్ రెడ్డి తదితర డిగ్రీ మిత్రులు పాల్గొన్నారు.

బియ్యం ధరలు పెంచి ప్రజలను ఇబ్బంది పెట్టొద్దు.... కలెక్టర్ బి. చంద్రశేఖర్





-దాక్షాయిని మిల్లుని ఆకస్మికంగా తనిఖీ

మిర్యాలగూడ ప్రతినిధి//అక్టోబర్ 30:(తెలంగాణ పత్రిక):-

ఎల్ నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైస్ మిల్లర్లు బియ్యం ఎక్కువ ధరకు అమ్మకుండా తగ్గించి అమ్మాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మిల్లర్లను కోరారు. శుక్రవారం అయన మిర్యాలగూడ పట్టణం సమీపంలోని దాక్షాయిని పార్ బాయిల్డ్ రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేశారు. మిల్లులో బియ్యం తయారీ విధానం, ప్యాకింగ్, ట్రాన్స్పోర్ట్ తదితర వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సంఘం అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, సెక్రటరీ బాబి, మిల్లు యజమానులు జేవి రమణ, తిరుపతిరావులతో మాట్లాడుతూ ఎల్ నీనో కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని, అందువల్ల బియ్యం ఎక్కువ ధరలకు అమ్మకుండా ధరను తగ్గించి అమ్మాలని కోరారు. అదే విదంగా నాణ్యమైన బియ్యం మార్కెట్లో ఉండేలా చూడాలని , బియ్యం హోల్ సేల్ , రిటైల్ అమ్మకం దారులకు కూడా ఈ విషయాన్ని తెలియజేయాలని కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా బియ్యం బస్తాల బరువు, ఖాళీ బస్తాలు, లేబుళ్లు, ప్యాకింగ్, ధరలను ఆయన పరిశీలించారు. ఆయన వెంట రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మిర్యాలగూడ ఆర్డీవో రమణారెడ్డి, డిఎస్ఓ వెంకటేష్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాంపతి నాయక్, తదితరులు ఉన్నారు.

మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 30





చిన్నశంకరంపేట ఎల్ నీ నో పై అప్రమత్తంగా ఉండాలని స్పెషల్ ఆఫీసర్ సింధు అన్నారు. చిన్నశంకరంపేట మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం శుక్రవారం స్పెషల్ ఆఫీసర్ సింధు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో మండలంలోని సర్పంచులు హాజరై తమ సమస్యలు తెలిపారు.ఎల్ నీ నో పై తాగునీటి సమస్య పై ఎదురు కోవడానికి సర్పంచులు అప్రమత్తంగా ఉండాలి. ప్రత్యామ్నాయంగా నీరు ఏర్పాటు చేసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ సింధు సర్పంచులకు తెలిపారు. గ్రామాలలో ఇందిరమ్మ పథకం ద్వారా మంజూరైన ఇండ్లు త్వరగా ప్రారంభించాలని ఏఈ లోకేష్ సర్పంచులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దామోదర్, ఆయా శాఖల అధికారులు, సర్పంచులు చంద్రశేఖర్, కృష్ణ గౌడ్, నాయిని ప్రవీణ్ కుమార్, శంకర్, నాగరాజు, మన్నె బాలస్వామి నాగభూషణం, ఆయా గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు

S.I.R పై అపోహలు తోలగిస్తున్న భాజపా నాయకులు

పాలకుర్తి అక్టోబర్ 30(తెలంగాణ పత్రిక):





పాలకుర్తి మండల అధ్యక్షులు మారం రవి కుమార్ ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించడం, ఎన్ని కల సంఘం చేపడుతున్న ప్రక్రియకు సంబంధించిన వాస్తవాలను ప్రజలకు వివరించడం లక్ష్యంగా శు క్రవారం రోజు బిజెపి పాలకుర్తి మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని ప్రముఖులను, ఓటర్లను కలిసి సర్ ప్రక్రియపై చర్చించడం జరిగింది. దీనికి ముఖ్య అతిది గా బిజెపి పాలకుర్తి నియోజకవర్గ నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డిలు హాజరై మాట్లా డుతు సర్ ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహు ల్ గాంధీ, కాంగ్రెస్‌తో పాటు ఇండియా కూటమి నాయకులు చేస్తున్న ఆరోపణల నేపథ్యంలో, ఈ ప్రక్రియకు సంబంధించిన వాస్తవాలను ప్రజలకు వివరించి, అపోహలను తొలగించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు పారదర్శ కమైన ఓటర్ల జాబితా ఎంతో ముఖ్యం. అర్హులైన ప్రతి ఓటరుకు తన ఓటు హక్కుపై అవగాహన ఉండాలని అన్నారు. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు నమ్మ కం పెంపొందించేలా వాస్తవాలను ప్రజల్లోకి తీసుకె ళ్లడమే మన లక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా సీనియర్ నాయకులు దుబ్బ రాజశేఖర్, కమ్మగా ని శ్రీకాంత్, మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల దేవరాజ్, మండల ఉపాధ్యక్షుడు వబ్బ సంతోష్, పెద్ద గోని రాజు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవండి

-సమాజాన్ని పట్టిపీడిస్తున్న డ్రగ్స్, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

-బ్యాడ్మింటన్ విజేతలకు బహుమతుల ప్రదానం.. పోలీసు కానిస్టేబుల్ ప్రసాద్ పాటల ఆవిష్కరణ

-రామాయంపేటలో రక్తదాన, ఉచిత వైద్య శిబిరాలు ప్రారంభము

-మెదక్ ఎస్పీ.డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్





మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 30 అక్టోబర్

రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడటం గొప్ప సేవ అని, రక్తదాతలు దేవుడి రూపంలో వచ్చి ప్రాణదానం చేసిన వారితో సమానమని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం రామాయంపేటలో లయన్స్ క్లబ్, తలసేమియా అండ్ సికిల్ సెల్ సొసైటీ ఆధ్వర్యంలో, రామాయంపేట సర్కిల్ పోలీసుల సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన, ఉచిత వైద్య శిబిరాలను ఆయన ప్రారంభించారు. అనంతరం రామాయంపేట పోలీసులు నిర్వహించిన బ్యాడ్మింటన్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేశారు. షీ టీమ్స్ అవగాహన, సైబర్ భద్రతపై కానిస్టేబుల్ ప్రసాద్ రచించిన పాటలను ఆవిష్కరించి ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. మెదక్ జిల్లాలో విధి నిర్వహణలో సంఘ విద్రోహ శక్తుల చేతిలో 14 మంది పోలీసులు అమరులయ్యారని తెలిపారు. వారి కుటుంబాలకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందించి ప్రాణాలు కాపాడాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం సమాజాన్ని డ్రగ్స్, సైబర్ నేరాలు తీవ్రంగా పట్టిపీడిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

కార్యక్రమంలో డీఎస్పీలు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, సీఐ సైదా, ఎస్సైలు బాలరాజు, రాజేష్, శివానందం, చైతన్య కుమార్ రెడ్డి, సృజన, పోలీసు సిబ్బంది, లయన్స్ క్లబ్ ప్రతినిధులు, తలసేమియా అండ్ సికిల్ సెల్ సొసైటీ సభ్యులు, వైద్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

పదవికే ఉద్యోగ విరమణ విద్యా సేవకు విరమణ ఉండదు

-చిన్ననాటి మిత్రుల ఆత్మీయ సమ్మేళనం



పాలకుర్తి,అక్టోబర్30(తెలంగాణ పత్రిక):

చిన్ననాటి స్నేహబంధం జీవితాంతం నిలిచిపోయే మధురమైన అనుబంధమని, విద్యార్థి దశలో ఏర్పడిన స్నేహాలు ఎన్ని సంవత్సరాలు గడిచినా చెరిగిపోవని పాలకుర్తి హైస్కూల్ పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. జనగామ జిల్లా పాలకుర్తి మండలానికి చెందిన రాగి రామకృష్ణ సుదీర్ఘకాలం విద్యాశాఖలో సేవలందించి పదవీ విరమణ పొందిన సందర్భంగా ఆయన చిన్ననాటి మిత్రులు పదవీ విరమణ ఆత్మీయ అభినందన కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా చిన్ననాటి మిత్రులు మాట్లాడుతూ, పాలకుర్తి హైస్కూల్‌లో కలిసి చదువుకున్న రోజులు, ఆనాటి మధుర జ్ఞాపకాలు నేటికీ తమ కళ్లముందు కదలాడుతున్నాయని అన్నారు. ఒకే పాఠశాలలో చదువుకుంటూ జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని కలలు కన్న తమ మిత్రుడు రామకృష్ణ ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకొని ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడం తమకు గర్వకారణమని పేర్కొన్నారు. ఉపాధ్యాయుడు ఉద్యోగరీత్యా పదవీ విరమణ పొందవచ్చు కానీ, సమాజానికి జ్ఞానాన్ని పంచే గురువుగా ఆయన సేవలకు ఎన్నటికీ విరమణ ఉండదని కొనియాడారు.దశాబ్దాలుగా విద్యారంగానికి అంకితభావం తో సేవలందించి, ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థాయికి తీర్చిదిద్దిన రామకృష్ణ సేవలు చిరస్మరణీయమని అన్నారు. పదవీ విరమణ అనంతరం రామకృష్ణ ఆయురారోగ్యాల తో, సుఖసంతోషాలతో కుటుంబ సభ్యులతో ఆనందమయ జీవితం గడపాలని ఆకాంక్షించారు.

ఎల్ నినో పరిస్థితులను సమిష్టిగా ఎదుర్కొందాం... ఎమ్మెల్యే బిఎల్ఆర్





-మిర్యాలగూడ నియోజకవర్గం రాష్ట్రానికే ఆదర్శంగా నిలవాలి

-ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

-రైతులు వరికి బదులుగా ఆరుతడి పంటలు సాగు చేయాలి..

-కరువు పరిస్థితుల్లో ప్రజలకు అండగా బిఎల్ఆర్ ఫౌండేషన్ ద్వారా 12నెలల జీతాన్ని సేవా కార్యక్రమాలకు అందిస్తా

మిర్యాలగూడ ప్రతినిధి//అక్టోబర్ 30: (తెలంగాణ పత్రిక):-

ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో సమిష్టిగా కృషి చేస్తేనే రాబోయే రోజుల్లో ఎదురుకానున్న ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కోగలమని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. ఎల్‌నినో ప్రభావం దాని వల్ల తలెత్తే పరిస్థితులు, తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై మిర్యాలగూడ పట్టణంలోని కళావేదికలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సమస్య వచ్చిన తర్వాత స్పందించడం కంటే, సమస్య రాకముందే అప్రమత్తమై ముందస్తు చర్యలు తీసుకోవడమే బాధ్యతాయుతమైన పాలనకు నిదర్శనమని అన్నారు. ప్రపంచ వాతావరణ సంస్థ నివేదికల ప్రకారం రాబోయే నెలల్లో ఎల్‌నినో ప్రభావం మరింత తీవ్రతరం అయ్యే అవకాశాలున్న నేపథ్యంలో ప్రజలను, పశువులను, వ్యవసాయ రంగాన్ని కరువు పరిస్థితుల నుంచి కాపాడేందుకు ఇప్పటి నుంచే కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. ఎల్‌నినో సవాలును అధిగమించడంలో మిర్యాలగూడ నియోజకవర్గం రాష్ట్రంలోనే ముందుండాలని ప్రజాప్రతినిధులు, అధికారులకు పిలుపునిచ్చారు. యాసంగిలో సాగర్ నీరు అందే అవకాశం లేదు.. రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లాలి.. నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుతం నీటిమట్టం 537 అడుగులకు పడిపోయిందని, డెడ్ స్టోరేజ్‌కు ఎగువన అందుబాటులో ఉన్న నీరు సుమారు 55 టీఎంసీలు మాత్రమేనని ఎమ్మెల్యే వివరించారు. ఈ నీటిని హైదరాబాద్ తాగునీటి అవసరాలతో పాటు ఇతర అత్యవసర అవసరాలకు వినియోగించాల్సిన పరిస్థితి ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో రాబోయే యాసంగి సీజన్‌లో సాగర్ నుంచి సాగునీరు అందించే అవకాశం లేదని, రైతులు ఈ వాస్తవాన్ని గుర్తించి అప్రమత్తంగా ఉండాలని కోరారు. కేవలం బోర్లపై ఆధారపడి వరి సాగు చేసి ఆర్థికంగా నష్టపోవద్దని సూచించారు. వరికి ప్రత్యామ్నాయంగా తక్కువ నీటితో సాగయ్యే జొన్నలు, పెసర్లు, మినుములు తదితర ఆరుతడి పంటలను సాగు చేయాలని, అవసరమైన విత్తనాలను అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతు వేదికల ద్వారా వ్యవసాయ అధికారులు పంటల మార్పిడి, మార్కెట్ డిమాండ్, లాభదాయకమైన ప్రత్యామ్నాయ పంటలపై విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. నీటి లభ్యత లేదని తెలిసినా రాజకీయ స్వార్థంతో రైతులను వరి సాగు వైపు ప్రోత్సహించడం బాధ్యతారాహిత్యమని, రైతుల ప్రయోజనాలే ప్రభుత్వానికి ముఖ్యమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలందరినీ ఆదుకునే ప్రజా ప్రభుత్వమని, రాజకీయాలకు అతీతంగా ఏ ఒక్క రైతుకూ నష్టం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

119 గ్రామపంచాయతీలు, 48 మున్సిపల్ వార్డుల్లో అవగాహన కార్యక్రమాలు

మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని 198 గ్రామ పంచాయతీలు, 48 మున్సిపల్ వార్డుల్లో ఎల్‌నినో ప్రభావంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే సూచించారు. నీరు విద్యుత్, భూగర్భ జలాలను పొదుపుగా వినియోగించేలా ప్రజలను చైతన్యపరచాలని కోరారు. గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని, బస్టాండ్లు, జనసమ్మర్ధం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో తాగునీటి సౌకర్యాలు కల్పించాలని సూచించారు. పశుగ్రాసం కొరత రాకుండా రైతులు తమ వద్ద ఉన్న పశుగ్రాసాన్ని ఇప్పుడే విక్రయించకుండా భవిష్యత్తు అవసరాల కోసం నిల్వ చేసుకోవాలని కోరారు. వీబీజీ రామ్‌జీ పథకం కింద వర్షపు నీటి సంరక్షణ పనులు, ఇంకుడు గుంతలు, ఊటకుంటలు, నీటి నిల్వ నిర్మాణాలు, ఫీడర్ ఛానళ్ల మరమ్మతులు చేపట్టాలని సూచించారు. ప్రతి ఇంటిపై పడే వర్షపు నీటిని వృథా చేయకుండా సోక్‌పిట్లు, వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాల ద్వారా భూగర్భ జలాలను పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. దామరచర్ల పెద్ద చెరువును మూసీ నది నీటితో నింపే అవకాశాలను పరిశీలించాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.

కరువు కాలంలో 12 నెలల జీతం ప్రజాసేవకు అంకితం

రాబోయే కరువు పరిస్థితుల్లో ప్రజలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో తన 12 నెలల జీతాన్ని బిఎల్ఆర్ బ్రదర్స్ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలకు కేటాయిస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. వచ్చే జనవరి నుంచి ప్రజలకు తాగునీటితో పాటు పెరుగన్నం అందించే కార్యక్రమాన్ని బిఎల్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపడతామని తెలిపారు.ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలవడం ప్రజాప్రతినిధిగా తన బాధ్యత అని స్పష్టం చేశారు. ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కోవడం ఒక్క ప్రభుత్వ శాఖ బాధ్యత మాత్రమే కాదని, ప్రజలు, రైతులు, ప్రజాప్రతినిధులు, అధికారులు అందరూ భాగస్వాములై సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ముందస్తు ప్రణాళిక, నీటి పొదుపు, పంటల మార్పిడి, ప్రజల్లో అవగాహన ద్వారా రాబోయే కష్టకాలాన్ని సమర్థవంతంగా అధిగమిద్దామని అన్నారు. గతంలో రాష్ట్రంలో 20,000 మెగావాట్ల గరిష్ఠ విద్యుత్ డిమాండ్ నమోదైనప్పటికీ, ఎంత ఖర్చయినా విద్యుత్ కొనుగోలు చేసి రైతుల పంటలు ఎండిపోకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుందని గుర్తుచేశారు. మరోవైపు, దామరచర్లలో యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణం వల్ల ప్రజలపై సుమారు రూ.40 వేల కోట్ల దీర్ఘకాలిక ఆర్థిక భారం పడిందని, 2015లో అప్పటి కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణ నీటి వాటాను 299 టీఎంసీలకు పరిమితం చేయడం ద్వారా దక్షిణ తెలంగాణకు అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. అలాగే ఉపాధి కోల్పోకుండా గ్రామాల్లో సంక్రాంతి నాటికి వేల కోట్ల రూపాయలతో రహదారులు, కాలువల మరమ్మతులు చేపట్టేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. వికసిత్ భారత్ గ్రామీణ రోజ్‌గార్ అభియాన్ కింద 2026--27 సంవత్సరంలో రూ.6,311 కోట్లతో 11కోట్ల పనిదినాల కల్పనకు సంబంధించిన కార్యక్రమాలను ప్రస్తావించారు. జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పటిష్టమైన కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామంలో అందుబాటులో ఉన్న నీటి వనరులు, వాటి నిల్వ సామర్థ్యం, ఎంతకాలం నీరు అందుబాటులో ఉంటుందనే అంశాలపై సర్పంచులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు నీటి వనరుల ఆడిట్ నిర్వహించాలని సూచించారు. నీటి లీకేజీలను అరికట్టి, ప్రతి నీటి చుక్కను పొదుపుగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వీబీజీ రామ్‌జీ పథకం కింద ఇంకా ప్రారంభం కాని పనులను వెంటనే ప్రారంభించి, నీటి నిల్వ నిర్మాణాలు, కూలీలు అధికంగా అవసరమయ్యే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతు వేదికల్లో ప్రతి మంగళవారం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమాన్ని, ప్రతి శుక్రవారం జరిగే రైతుల అవగాహన సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న, తక్కువ కాలవ్యవధిలో పండే పంటలను సాగు చేయాలని, వాటికి మార్కెటింగ్ సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించుకోవాలని, విద్యుత్‌ను కూడా పొదుపుగా వినియోగించాలని కోరారు. స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి ఎల్‌నినో ప్రభావం, దాని వల్ల ఎదురయ్యే పరిస్థితులు, వివిధ శాఖలు చేపట్టాల్సిన ప్రత్యామ్నాయ చర్యలపై వివరించారు. వ్యవసాయం, భూగర్భ జలాలు, ఉద్యానవనం, తాగునీరు, గ్రామీణాభివృద్ధి తదితర శాఖల అధికారులు తమ శాఖల ద్వారా అమలు చేయనున్న ముందస్తు కార్యాచరణను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ మిర్యాలగూడ ఆర్డీవో రమణారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చిలుకూరి సుధ, వైస్ చైర్‌పర్సన్ గుడిపాటి శిరీష, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల మున్సిపాలిటిని చెత్తను సమస్యగా కాకుండ సంపదగా మార్చుకుందాం

-ప్రముఖ సామాజిక వేత్త బాస ప్రకాష్ పది అంశాలతో కూడిన లేఖలో మున్సిపల్ కమిషనర్ కు సలహాలు సూచనలు చేశారు

-పరిశుభ్రమైన పట్టణం -- ఆరోగ్యకరమైన జగిత్యాలగా నిర్మాణం జరగాలి

జగిత్యాల, అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల పట్టణంలోని చెత్త నిర్వహణకు శాశ్వత పరిష్కారం చూపించి శాస్త్రీయ వ్యర్థాల నిర్వహణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రముఖ సామాజిక వేత్త బాస ప్రకాష్ పది అంశాలతో కూడిన లేఖను మున్సిపల్ కమిషనర్ కు లేఖ వ్రాశారు.

జగిత్యాల మున్సిపల్ కమిషనర్ కు జగిత్యాల పట్టణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా జగిత్యాల మన పట్టణం మన ఊరు మనమందరం నివసించే ఈ పట్టణం పరిశుభ్రంగా ఆరోగ్యకరంగా ఉండాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. అయితే పట్టణంలో ఉత్పత్తి అవుతున్న చెత్తను సేకరించడం రవాణ చేయడం ప్రాసెస్ చేయడం చివరగా మిగిలిన వ్యర్థాలను సురక్షితంగా పారవేయడం వంటి అంశాలపై మరింత సమర్థవంతమైన వ్యవస్థ అవసరమని బాస ప్రకాష్ పేర్కొన్నారు. మున్సిపాలిటీ చెత్తను సేకరించి ఒకచోట వేయడం మాత్రమే కాకుండా దానిని శాస్త్రీయంగా నిర్వహించి ప్రజారోగ్యాన్ని పర్యావరణాన్ని పరిరక్షించాలని ఈ నేపథ్యంలో జగిత్యాల మున్సిపాలిటీకి కొన్ని ముఖ్యమైన సూచనలు సలహాలు చేశారు.

1): చెత్తను డంపింగ్ యార్డుకు తరలించడమే పరిష్కారం కాదని

ప్రతి రోజూ ఇళ్ల హోటళ్ల మార్కెట్ల వ్యాపార సంస్థల నుంచి చెత్త ఉత్పత్తి అవుతుంది. ఆ చెత్త మొత్తాన్ని డంపింగ్ యార్డుకు తరలిస్తూ ఉంటే భవిష్యత్తులో చెత్త పేరుకుపోయే సమస్య మరింత పెరిగే అవకాశం ఉందని అన్నారు.

అందువల్ల చెత్తను సేకరించే దశ నుంచే వేరు చేసి సాధ్యమైనంత ఎక్కువ భాగాన్ని తిరిగి ఉపయోగించుకునే విధానాన్ని అమలు చేయాలని కోరారు.

2): తడి చెత్తతో సేంద్రియ ఎరువు తయారు చేయాలని

కూరగాయల తొక్కలు పండ్ల వ్యర్థాలు మిగిలిపోయిన ఆహారం వంటి తడి చెత్తను శాస్త్రీయంగా ప్రాసెస్ చేసి కంపోస్టు ఎరువుగా మార్చాలని

సాధ్యమైన చోట బయోగ్యాస్ తయారీకి కూడా వినియోగించాలని దీనివల్ల డంపింగ్ యార్డుకు వెళ్లె చెత్త పరిమాణాన్ని తగ్గించడంతో పాటు ఉపయోగకరమైన ఉత్పత్తులను పొందవచ్చని తెలిపారు.

3): పొడి చెత్తను రీసైక్లింగ్ చేయాలని ప్లాస్టిక్ కాగితం కార్డ్‌బోర్డు లోహాలు గాజు వంటి పదార్థాలను వేరు చేసి అధీకృత రీసైక్లింగ్ సంస్థలకు పంపాలని అన్నారు. దీని కోసం మున్సిపాలిటీ ప్రత్యేక చెత్త కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని లేదా అందుబాటులో ఉన్న కేంద్రాన్ని సమర్థవంతంగ వినియోగించుకోవాలని తెలిపారు.

4): డంపింగ్ యార్డులో చెత్తకు నిప్పు పెట్టడాన్ని అరికట్టాలని చెత్తను బహిరంగంగా కాల్చడం వల్ల పొగ దుర్వాసన వాయు కాలుష్యం ఏర్పడే ప్రమాదం ఉందని సమీపంలో నివసించే ప్రజలు పర్యావరణం జంతువులపై ప్రతికూల ప్రభావాలు పడవచ్చని

అందువల్ల డంపింగ్ యార్డులో చెత్తను కాల్చకుండా పర్యవేక్షణ చేపట్టాలని గతంలో చెత్తకు నిప్పు పెట్టిన ఘటనలు జరిగి ఉంటే వాటిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

5): పాత చెత్తను శాస్త్రీయంగా తొలగించాలని

డంపింగ్ యార్డులో ఇప్పటికే పేరుకుపోయిన పాత చెత్త పరిమాణాన్ని అంచనా వేసి దానిని తొలగించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని

పాత చెత్తను పరీక్షించి అందులోని పునర్వినియోగ పదార్థాలను వేరు చేసి తగిన భాగాన్ని ప్రాసెస్ చేయాలని మిగిలిన వ్యర్థాలను పర్యావరణ నిబంధనలకు అనుగుణంగా పారవేయాలని తెలిపారు.

6): చెత్తను ఆదాయ వనరుగా మార్చుకోవాలని

చెత్తలోని ఉపయోగకరమైన పదార్థాలను వేరు చేసి రీసైక్లింగ్‌కు పంపడం తడి చెత్తతో ఎరువు తయారు చేయడం ద్వారా మున్సిపాలిటీ కొంత ఆదాయం పొందవచ్చని సూచించారు. అయితే ఈ విధానం ఆర్థికంగా సాధ్యమయ్యేలా ఖర్చులు నిర్వహణ మార్కెట్ డిమాండ్‌ను ముందుగా అంచనా వేయాలని సూచించారు. చెత్త నిర్వహణను



కేవలం ఖర్చుగా కాకుండ పర్యావరణ పరిరక్షణతో కూడిన వనరుల నిర్వహణగా చూడాలని తెలిపారు.

7): ప్రతి ఇంటి నుంచే చెత్త వేర్పాటు ప్రారంభం కావాలని మున్సిపాలిటీ సిబ్బంది తడి చెత్త పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని ప్రజలకు అవగాహన కల్పించి ప్రతి ఇంటి నుంచి చెత్తను వేరు చేసి అందించే అలవాటును ప్రోత్సహించాలని అన్నారు. ప్రజలు కూడా తమ బాధ్యతను గుర్తించి రోడ్లపై బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండ సహకరించాలని కోరారు.

8): ప్రతి వార్డుకు ప్రత్యేక పారిశుద్ధ్య ప్రణాళిక ఉండాలని ప్రతి వార్డులో చెత్త సేకరణ సమయాలు బాధ్యతగల సిబ్బంది వాహనాల వివరాలు నిర్ణయించాలని కోరారు. ఏ ప్రాంతంలో ఎంత చెత్త ఉత్పత్తి అవుతోందని ఎంత సేకరిస్తున్నారు ఎంత ప్రాసెస్ చేస్తున్నారనే అనే వివరాలను నమోదు చేయాలని సూచించారు. ప్రజలు ఫిర్యాదు చేసినప్పుడు సమస్యను పరిష్కరించడానికి నిర్దిష్ట గడువు ఉండాలని తెలిపారు.

9): చెత్త నిర్వహణ ఖర్చులపై పారదర్శకత ఉండాలని చెత్త సేకరణ రవాణా ప్రాసెసింగ్ డంపింగ్ యార్డు నిర్వహణకు మున్సిపాలిటీ ఎంత ఖర్చు చేస్తోంది? ఎంత చెత్త ప్రాసెస్ అవుతోంది? పాత చెత్త తొలగింపునకు ఏ ప్రణాళిక ఉంది అని ఈ వివరాలను సంబంధిత రికార్డుల్లో నమోదు చెసి వర్తించే నిబంధనల ప్రకారం ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు.

10): జగిత్యాల చెత్త ప్రక్షాళనకు 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని జగిత్యాల మున్సిపాలిటీ అధికారులు ప్రజాప్రతినిధులు సంబంధిత శాఖలతో సమావేశం నిర్వహించి 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని కోరారు. మొదట పట్టణంలోని చెత్త సమస్యలపై సర్వే నిర్వహించాలని అనంతరం చెత్త వేర్పాటు ప్రాసెసింగ్ పాత చెత్త తొలగింపు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రతి నెలా పనుల పురోగతిని సమీక్షించి జగిత్యాల పట్టణాన్ని పరిశుభ్రంగా మార్చడం ఒక్క మున్సిపాలిటీ బాధ్యత మాత్రమే కాదని అధికారులు ప్రజాప్రతినిధులు వ్యాపారులు ప్రజలు అందరూ కలిసి పని చేయాల్సిన బాధ్యత కానీ ఈ ప్రయత్నానికి నాయకత్వం వహించాల్సిన బాధ్యత మున్సిపాలిటీపై ఉందని నా సలహాలు సూచనలను పరిశీలించి జగిత్యాల పట్టణానికి సమగ్ర ఘన వ్యర్థాల నిర్వహణ ప్రణాళిక రూపొందించాలని అవసరమైన బడ్జెట్ సాంకేతిక పరిజ్ఞానం సిబ్బంది పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని నా ఉద్దేశ్యం ఎవరినీ విమర్శించడం కాదని జగిత్యాల పట్టణానికి చెత్త సమస్య నుంచి శాశ్వత విముక్తి కల్పించేందుకు ఒక ఆచరణాత్మక పరిష్కారాన్ని సూచించడం మన చెత్తను మనమే బాధ్యతగా నిర్వహించుకుంటే మన పట్టణాన్ని మనమే పరిశుభ్రంగా మార్చుకోవచ్చని అన్నారు. చెత్తను కాల్చవద్దు -- పర్యావరణాన్ని కాపాడండి! చెత్తను పారవేయవద్దు -- వనరుగా మార్చండి! పరిశుభ్రమైన జగిత్యాల -- మనందరి బాధ్యత! అని ప్రముఖ సామాజిక వేత్త బాస ప్రకాష్ పది అంశాలతో కూడిన సలహాలు సూచనలు మున్సిపల్ కమిషనర్ కు సూచించారు.

తింటే ఆసుపత్రి పాలే మురికి కూపాల్లో ఫుడ్ తయారీ.. 9 సంస్థల లైసెన్సులు రద్దు..

తెలంగాణలో ఫుడ్ సేఫ్టీ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. ఉమ్మడి వరంగల్, రంగారెడ్డి జిల్లాల్లో టీజీసేఫ్ అధికారులు తనిఖీలు చేపట్టారు. 10 ప్రత్యేక బృందాలతో 20 ఆహార తయారీ కేంద్రాల్లో సోదాలు నిర్వహించారు. తనిఖీల్లో ఆహార భద్రతా ఉల్లంఘనలు భారీగా బయటపడ్డాయి. అధికారులు దాదాపు 5,555 కిలోల ఆహార పదార్థాలు సీజ్ చేశారు. వాటి విలువ రూ.5.89 లక్షలు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. అనుమానాస్పద కల్తీపై 21 శాంపిళ్లను అధికారులు సేకరించారు. 9 ఆహార తయారీ సంస్థల ఎఫ్?ఎస్?ఎస్?ఏఐ లైసెన్సులు సస్పెండ్ చేశారు. తక్షణమే వ్యాపార కార్యకలాపాలు నిలిపివేయాలని ఆదేశాలు జారీచేశారు. టీజీసేఫ్ అధికారులు మరో 9 సంస్థలకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. రెండు సంస్థలకు ఇంప్రూవ్‌మెంట్ నోటీసులు జారీ చేయనున్నట్లు తెలిపారు. తయారీ కేంద్రాల్లో తుప్పుపట్టిన యంత్రాలు, గడువు ముగిసిన ఆహార పదార్థాలను అధికారులు గుర్తించారు. ఆహార పదార్థాల్లో బొద్దింకలు, ఈగలు, ఎలుకల వ్యర్థాలను కనుగొన్నారు.

లైసెన్సులు సస్పెండ్ చేసిన 9 సంస్థల వివరాలు

హరి ప్రియ ప్రొడక్ట్స్ -- వరంగల్

దయానంద్ ఐస్‌క్రీమ్స్ -- వరంగల్

రాజు నెయ్యి స్వీట్ హౌస్ కంపెనీ -- వరంగల్

శ్రీకృష్ణ ఆయిల్ మిల్స్ -- వరంగల్

రమేశ్? ఇండస్ట్రీస్ -- మటేవాడ, వరంగల్

జియాన్ ఫుడ్ ప్రొడక్ట్స్ (వెల్ మార్క్) -- వరంగల్

శ్రీ ఎస్ఎంపీ డెయిరీ -- చటన్‌పల్లి, షాద్‌నగర్

కపిల్ ఫుడ్స్ -- హనుమకొండ

కృపా బేకరీ ప్రొడక్ట్స్ -- గొర్రెకుంట, వరంగల్

తనిఖీల్లో బయటపడ్డ దిగ్భ్రాంతికర అంశాలు

రమేశ్? ఇండస్ట్రీస్‌లో రూ.5,41,250 విలువైన 5,045 కిలోల ఆహార పదార్థాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

రాజు నెయ్యి స్వీట్ హౌస్‌లో కాస్మోటిక్ గ్రేడ్ డాబర్ గులాబరీ వినియోగిస్తున్నట్లు గుర్తించారు.

హరి ప్రియ ప్రొడక్ట్స్‌లో అల్లంపై బూజు, అపరిశుభ్ర యంత్రాలు గుర్తించారు.

దయానంద్ ఐస్‌క్రీమ్స్‌లో గడువు ముగిసిన పాల ప్యాకెట్లు, లేబుల్స్ లేని ఐస్‌క్రీమ్ బాక్సులను కనుగొన్నారు.

జియాన్ ఫుడ్ ప్రొడక్ట్స్‌లో ఎలుకల సంచారం, వ్యర్థాలు, తుప్పుపట్టిన ఆహార నిల్వ పాత్రలు ఉన్నట్లు కనిపెట్టారు.

కపిల్ ఫుడ్స్‌లో 4 లీటర్ల వాడిన వంట నూనెను పారబోశారు.

కృపా బేకరీలో తయారీ, నిల్వ, పంపిణీ ప్రాంతాల్లో భారీగా సాలెగూళ్లు గుర్తించారు...

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

నవంబర్ 29న నిర్వహించనున్న సబ్ ఇన్స్పెక్టర్ ప్రిలిమ్స్ పరీక్షలను వాయిదా వేయాలి

-లక్డీకపూల్ లోని డీజీపీ కార్యాలయం పోలీస్ రిక్రూట్ మెంట్ బోర్డ్ లో విజ్ఞప్తి చేసిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్

మిర్యాలగూడ ప్రతినిధి//అక్టోబర్ 30:(తెలంగాణ పత్రిక):-



ఒకే రోజు రెండు కీలక పరీక్షలు నిర్వహించడం వల్ల అభ్యర్థులకు తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉందని నవంబర్ 29న బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించే ఆల్ ఇండియా బార్ ఎగ్జామినేషన్ తో పాటు అదే రోజు సబ్ ఇన్స్పెక్టర్ పరీక్షను నిర్వహించేందుకు నిర్ణయించడం పట్ల నిరుద్యోగ అభ్యర్థులు నష్టపోయే ప్రమాదం ఉందని ఈ రెండు పరీక్షలకు అర్హత కలిగిన అనేకమంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని. ఒకే రోజు రెండు పరీక్షలు ఉండటంతో అభ్యర్థులు ఏదో ఒక పరీక్షకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతోందనీ కావున ప్రభుత్వం,సంబంధిత పరీక్షల నిర్వహణ అధికారులు నిరుద్యోగ అభ్యర్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నవంబర్ 29న నిర్వహించనున్న సబ్ ఇన్స్పెక్టర్ పరీక్షను వాయిదా వేసి,మరో తేదీని ప్రకటించాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ ఆధ్వర్యంలో ఈరోజు పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు కార్యాలయంలో విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో జి.రవి, కిరణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అధిష్ఠానం పిలుపు కోసం ఎదురుచూపులు!

-తిరిగి పార్టీలోకి ఆహ్వానిస్తారని అక్బర్ ఆశాభావం
-పార్టీ అభివృద్ధికి ఎన్నో ఏళ్లుగా కృషి చేశా
-మరో పార్టీ నుంచి ఆహ్వానం.. రాజకీయ భవిష్యత్తుపై త్వరలో నిర్ణయం

భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక):




బీఆర్ఎస్ పార్టీ అధిష్ఠానం పిలుపు కోసం ఎదురుచూస్తున్నానని కొత్తగూడెం నవభారత్ ప్రాంతానికి చెందిన అక్బర్ తెలిపారు. గతంలో ఎన్నో సంవత్సరాల పాటు బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతూ పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేశానని, పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నానని పేర్కొన్నారు. అయితే కొన్ని కారణాల వల్ల పార్టీ నుంచి తనను సస్పెండ్ చేశారని వెల్లడించారు. పార్టీ కోసం తాను చేసిన సేవలను, రాజకీయ అనుభవాన్ని అధిష్ఠానం గుర్తించాలని అక్బర్ కోరారు. ప్రస్తుతం మరో రాజకీయ పార్టీ నుంచి తనకు ఆహ్వానం అందిందని, ఆ పార్టీలో చేరాలని కోరుతున్నారని తెలిపారు. అయినప్పటికీ గతంలో పనిచేసిన బీఆర్ఎస్ పార్టీపై తనకు ప్రత్యేక అనుబంధం ఉందని, పార్టీ నాయకత్వం తనను తిరిగి ఆహ్వానిస్తుందనే ఆశాభావంతో ఎదురుచూస్తున్నానని చెప్పారు. నవభారత్ ప్రాంతంతో పాటు తనకు పరిచయాలు ఉన్న పలు ప్రాంతాల్లో ముస్లిం సమాజానికి చెందిన వ్యక్తులతో తనకు సత్సంబంధాలు ఉన్నాయని అక్బర్ పేర్కొన్నారు. తనకున్న సామాజిక పరిచయాలు, రాజకీయ అనుభవాన్ని పార్టీ నాయకత్వం పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ నాయకత్వం తన విషయాన్ని పరిశీలించి, పిలిచి మాట్లాడి తిరిగి పార్టీలోకి చేర్చుకునే అంశంపై సానుకూలంగా స్పందించాలని కోరారు. అధిష్ఠానం నుంచి వచ్చే స్పందనను బట్టి తన తదుపరి రాజకీయ భవిష్యత్తుపై త్వరలో నిర్ణయం తీసుకుంటానని అక్బర్ స్పష్టం చేశారు.

రాజకీయాలు పక్కనపెట్టి పట్టణాభివృద్ధిపై దృష్టి పెట్టండి

-మాజీ మున్సిపల్ చైర్మన్ రామతీర్థపు మాధవి
-మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో అధికారులను నిలదీసిన మాధవి

వేములవాడ, అక్టోబర్, 30, తెలంగాణ పత్రిక.



వేములవాడ మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో ప్రజా సమస్యలపై మాజీ మున్సిపల్ చైర్మన్ రామతీర్థపు మాధవి అధికారులను నిలదీశారు. పట్టణంలో తాగునీటి వృథాను అరికట్టడంలో అధికారులు విఫలమయ్యారని, వీధి దీపాలు సరిగా వెలగకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆమె విమర్శించారు.గత ప్రభుత్వంలో రూ.3 కోట్లతో నిర్మించిన మార్కెట్‌ను ఇప్పటివరకు రైతులకు అందుబాటులోకి తీసుకురాకపోవడంతో ప్రజాధనం వృథా అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు రాజకీయాలకు అతీతంగా పనిచేస్తూ పట్టణాభివృద్ధికి కృషి చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

టీ20లో సత్తా చాటిన మెదక్ పోలీసులు (అంతర్గత జోనల్)

-ఫైనల్లో సిరిసిల్లపై 56 పరుగుల తేడాతో ఘన విజయం
-విజేత జట్టును ఘనంగా సన్మానించిన
-ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 30 అక్టోబర్





కరీంనగర్‌లో జరిగిన ఇంటర్ జోనల్ టీ20 క్రికెట్ టోర్నమెంట్‌లో మెదక్ జిల్లా పోలీస్ జట్టు సత్తా చాటింది. ఫైనల్‌లో సిరిసిల్ల పోలీస్ జట్టుపై 56 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి ట్రోఫీని కైవసం చేసుకుంది. విజేత జట్టును శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ టోర్నమెంట్‌లో మెదక్, సిద్దిపేట, కరీంనగర్, సిరిసిల్ల, కామారెడ్డి జిల్లాల పోలీస్ జట్లు పాల్గొన్నాయి. తూప్రాన్ సీఐ వెంకట రాజా గౌడ్ కెప్టెన్సీలో బరిలోకి దిగిన మెదక్ జట్టు సమష్టి కృషి, అద్భుత ఆటతీరుతో ప్రత్యర్థి జట్లపై ఆధిపత్యం ప్రదర్శించింది. ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ పోరులో సిరిసిల్ల జట్టును ఓడించి ఛాంపియన్‌గా నిలిచింది. టోర్నమెంట్‌లో మూడు మ్యాచ్‌లలో కలిపి 295 పరుగులు సాధించిన సాయి లాటి 'మ్యాన్ ఆఫ్ ది సిరీస్' అవార్డును దక్కించుకున్నారు. జట్టును సమర్థవంతంగా నడిపించి విజయానికి కీలక పాత్ర పోషించిన కెప్టెన్ తూప్రాన్ సీఐ వెంకట రాజా గౌడ్‌ను, అద్భుత బ్యాటింగ్‌తో రాణించిన సాయి లాటిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. జట్టు సభ్యులందరినీ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. క్రీడలు పోలీసుల్లో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఐక్యత, సమష్టి కృషి స్ఫూర్తిని పెంపొందిస్తాయని ఎస్పీ పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఇదే ఉత్సాహంతో మరిన్ని విజయాలు సాధించి మెదక్ జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్, సీఐలు మహేష్, వేంకట రాజా గౌడ్, సిబ్బంది, పాల్గొన్నారు.

సింగరేణి కార్మికులకు మరో శుభవార్త

-నవంబర్ 5వ తేదీన సింగరేణి ఉద్యోగులకు దీపావళి బోనస్ చెల్లింపు.
-దీపావళి శుభాకాంక్షలతో వెల్లడించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క.
-ఒక్కో కార్మికుడికి గరిష్టంగా రూ.1,10,250 దీపావళి బోనస్ గా చెల్లింపు.
-దీపావళి బోనస్ గా దాదాపు రూ.419 కోట్లు చెల్లింపు.
-రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి ఆదేశంపై బోనస్ చెల్లింపునకు యాజమాన్యం చర్యలు.
-దాదాపు 38 వేల మంది కార్మికులకు అందనున్న బోనస్.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక అక్టోబర్ 30



ఇటీవలనే లాభాల వాటా బోనస్ (దసరా బోనస్) ను అందుకున్న సింగరేణి కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం మరో తీపి కబురుగా నవంబర్ 5వ తేదీన దీపావళి బోనస్ ను చెల్లించనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో సింగరేణి ఉద్యోగులకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ పెర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డ్ బోనస్ (దీపావళి బోనస్) ను నవంబర్ 5వ తేదీన చెల్లించాల్సిందిగా సింగరేణి యాజమాన్యాన్ని ఆదేశించారు. దీపావళి బోనస్ గా రూ.419 కోట్లను చెల్లించనున్నట్లు, ఒక్కో కార్మికుడికి గరిష్టంగా రూ.1,10,250 చొప్పున దీపావళి బోనస్ చెల్లించడం జరుగుతుందని వివరించారు. రాష్ట్రానికి వెలుగులు పంచుతున్న సింగరేణి సంస్థ అభివృద్ధి విస్తరణకు ప్రజా ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు. లాభాల వాటా కింద ఈ నెలలో దాదాపు 600 కోట్ల రూపాయలు చెల్లించగా.. తాజాగా రూ.419 కోట్ల దీపావళి బోనస్ చెల్లించబోతున్నట్లు తెలిపారు. బొగ్గు రంగంలో పోటీని అధిగమించేందుకు బొగ్గు ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించే ప్రయత్నం చేయాలన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆదేశాలపై సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి సంబంధిత పర్సనల్ ఫైనాన్సు అధికారులతో మాట్లాడి నవంబర్ 5వ తేదీన దీపావళి బోనస్ ను కార్మికుల బ్యాంకు ఖాతాల్లో చెల్లింపునకు తగిన ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

ఎన్ సీ డబ్ల్యూ ఏ ఉద్యోగులకు వర్తింపు

దీపావళి బోనస్ కింద సగటున ఒక్కొక్క కార్మికుడికి ఈ సారి 1,10,250 రూపాయలు అందనున్నాయి. ఈ బోనస్ కేవలం ఎన్.సీ.డబ్ల్యూ.ఏ (ఎన్ సి డబ్ల్యూ ఏ) ఉద్యోగులకు మాత్రమే వర్తిస్తుంది. ఇది అధికారులకు వర్తించదు. గత ఆర్థిక సంవత్సరంలో భూగర్భ గనుల విభాగంలో 190 పని దినాలు, ఓపెన్ కాస్ట్ మరియు సర్ఫేస్ విభాగాల్లో 240 పని దినాలు పూర్తి చేసిన కార్మికులకు పూర్తిస్థాయిలో బోనస్ అందుతుంది అంతకంటే తక్కువ పని దినాల హాజరు కలవారికి వారు పని చేసిన కాలానికి నిష్పత్తి ప్రకారం బోనస్ ను లెక్క కట్టి చెల్లించనున్నారు. అయితే ఈ బోనస్ పొందడానికి కనీస అర్హతగా గత ఆర్థిక సంవత్సరంలో ఏ కార్మికుడైనా కనీసం 30 రోజులు పని చేసి ఉండాలని నిర్ణయించారు. మొత్తం మీద చూస్తే సుమారు 38,000 మంది ఉద్యోగులకు ఈ బోనస్ వర్తించనుంది. నెల రోజుల వ్యవధిలోనే దసరా దీపావళి బోనస్ ల రూపంలో సగటున దాదాపు 2,65,000 రూపాయలను కార్మికులు అందుకోబోతున్నారు. సింగరేణి యాజమాన్యం ఈ రెండు బోనస్ లతో కలిపి ఒక్కో కార్మికుడికి సుమారు రూ.1,020 కోట్ల రూపాయలను చెల్లించింది. ఈ నేపథ్యంలో సంస్థ ఛైర్మన్ ఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి సింగరేణి ఉద్యోగులకు తన దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ కార్మికులు బోనస్ ల సొమ్మును తమ కుటుంబ అవసరాలకు వినియోగించుకోవాలని, అవకాశం ఉంటే పొదుపు చేసుకోవాలని సూచించారు. ప్రతీ ఒక్కరూ పండుగల స్ఫూర్తితో ఉత్సాహంగా పనిచేయాలని గనుల వారీగా, శాఖల వారీగా నిర్దేశించిన లక్ష్యాలు సాధించాలని కోరారు.

నాగర్‌కుంటలో అభివృద్ధి పనులకు శ్రీకారం.. ప్రతి వీధికీ సీసీ రోడ్లు

-గ్రామంలోని అన్ని ప్రాంతాలకు సమాన ప్రాధాన్యత..
మౌలిక వసతుల కల్పనే ధ్యేయం
-సర్పంచ్ పాలమాకుల మల్లయ్య, ఉపసర్పంచ్ బుగ్గ రాములు

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక)



రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల పరిధిలోని నాగర్‌కుంట గ్రామపంచాయతీలో అభివృద్ధి పనులు ఊపందుకుంటున్నాయి. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించాలనే లక్ష్యంతో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడంతో పాటు, వీధుల్లో నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా గ్రామపంచాయతీ పాలకవర్గం చర్యలు చేపడుతోంది. సర్పంచ్ పాలమాకుల మల్లయ్య, ఉపసర్పంచ్ షేరి గూడెం బుగ్గ రాములు, పంచాయతీ కార్యదర్శి రబియా సుల్తానా ఆధ్వర్యంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సర్పంచ్ పాలమాకుల మల్లయ్య మాట్లాడుతూ.. నాగర్‌కుంట గ్రామపంచాయతీ పరిధిలోని నాగర్‌కుంట, దైవాలగూడ, బోనగిరిపల్లి తదితర గ్రామాలు, ఆవాస ప్రాంతాల అభివృద్ధికి సమాన ప్రాధాన్యతనిస్తామని స్పష్టం చేశారు. అభివృద్ధి అనేది ఒక ప్రాంతానికే పరిమితం కాకుండా ప్రతి వీధికి, ప్రతి కుటుంబానికి చేరాలన్నదే తమ సంకల్పమని తెలిపారు. గ్రామంలో ఎక్కడ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. గ్రామంలోని అన్ని వీధుల్లో దశలవారీగా సీసీ రోడ్ల నిర్మాణం, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, స్వచ్ఛమైన తాగునీటి సరఫరా, వీధి దీపాల ఏర్పాటు వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపడతామని పేర్కొన్నారు. ఉపసర్పంచ్ షేరి గూడెం బుగ్గ రాములు మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధే తమ ప్రథమ కర్తవ్యమని, సర్పంచ్‌తో కలిసి పాలకవర్గం సమన్వయంతో పనిచేస్తుందని తెలిపారు. గ్రామంలోని ప్రతి సమస్యను గుర్తించి దశలవారీగా పరిష్కరించడంతో పాటు, అవసరమైన ప్రభుత్వ నిధులను తీసుకువచ్చి అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని వెల్లడించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని అన్నారు.

ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

నాగర్‌కుంట గ్రామపంచాయతీని రంగారెడ్డి జిల్లాలోనే కాకుండా తెలంగాణ రాష్ట్రంలో ఆదర్శ గ్రామంగా నిలబెట్టడమే తమ ఆశయమని సర్పంచ్, ఉపసర్పంచ్ పేర్కొన్నారు. పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, విద్యుత్ వంటి ప్రతి అంశంపై ప్రత్యేక దృష్టి సారించి సమగ్ర అభివృద్ధికి బాటలు వేస్తామని తెలిపారు. గ్రామ ప్రజలు, యువత, పెద్దల సహకారంతో అందరికీ ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. గ్రామంలో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ అభివృద్ధికి పాలకవర్గం చేపడుతున్న కార్యక్రమాలపై ఆశాభావం వ్యక్తం చేస్తూ, పనులు నాణ్యతతో త్వరితగతిన పూర్తిచేయాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాలమాకుల మాసయ్య, వార్డు సభ్యులు జి. నర్సింలు, జి. వెంకటయ్య, జి. అశోక్, ఏ. మహేష్, జి. రాజు, పి. లక్ష్మయ్య, కె. మహేందర్ గౌడ్, జె. రవి, టి. శ్రీకాంత్, పాలమాకుల నర్సింలు తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

మూడు రోజులలో తాత్కాలిక మట్టి రోడ్డు పూర్తిచేయాలి

-తాహసిల్దార్ కు వినతిపత్రం అందజేసిన మండల బిజెపి నాయకులు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 30

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో గంభీరావుపేట--లింగన్నపేట మధ్య మట్టి రోడ్డు పనులను నవంబర్ 2వ తేదీలోగా పూర్తి చేసి, విద్యార్థులు, రైతులు, చిరు వ్యాపారులకు ప్రయాణికులకు రవాణా ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని తాహసిల్దార్ మారుతి రెడ్డి కి వినతిపత్రం అందించారు

మండల అధ్యక్షులు కోడె రమేశ్ మాట్లాడుతూ

గంభీరావుపేట--లింగన్నపేట మధ్య హై లెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తికాకపోవడంతో ఈ మార్గంలో ప్రయాణించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా విద్యార్థులు, రైతులు, చిరు వ్యాపారులు, ఉద్యోగులు నిత్యం రాకపోకలు సాగించే ప్రయాణికులు రవాణా సౌకర్యం లేక అనేక అవస్థలు పడుతున్నారు. నవంబర్ 3వ తేదీ నుంచి డిగ్రీ విద్యార్థులకు పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో.. విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకోవడం అత్యంత అవసరం. రోడ్డు సరిగా లేకపోవడం వల్ల విద్యార్థులు పరీక్షలకు ఆలస్యమయ్యే పరిస్థితులు ఏర్పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది


తాహసిల్దార్ తక్షణమే స్పందించాలి



ఈ సమస్యపై తహసిల్దార్ తక్షణమే స్పందించి సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ నవంబర్ 2వ తేదీలోగా గంభీరావుపేట--లింగన్న పేట మధ్య మట్టి రోడ్డు పనులను పూర్తి చేయించి, ప్రజలకు సురక్షితమైన రాకపోకల సౌకర్యం కల్పించాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాము. అలాగే హై లెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తయ్యే వరకు ప్రజలకు ఎలాంటి ప్రయాణ ఇబ్బందులు కలగకుండా తాత్కాలిక రహదారిని పటిష్టంగా ఏర్పాటు చేసి, విద్యార్థులు ముఖ్యంగా పరీక్షలకు హాజరయ్యే , డిగ్రీ విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అత్యంత ముఖ్యమైన సమస్యగా భావించి సకాలంలో తమ పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా తగు చర్యలకు , మా వినతిని పరిశీలించి వెంటనే తగిన చర్యలు తీసుకుంటారని విజ్ఞప్తి చేస్తున్నాము.

గడువులోగా పూర్తి చేయనట్లయితే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతాం

నవంబర్ 3 వరకు బస్సు సౌకర్యం కల్పించినట్లయితే భారతీయ జనతా పార్టీ గ్రామీణపేట మండలం



ప్రత్యక్షంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ డాక్టర్ సత్యనారాయణ మండల ఉపాధ్యక్షులు నర్సింలు ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు సర్వోత్తమ్ ధార్మిక సంఘం ధార్మిక సెల్ మండల కన్వీనర్ శ్రీనివాస్ చారి మండల సోషల్ మీడియా కన్వీనర్ దేవేందర్ యాదవ్ శ్రీనివాస్ నర్సింలు పుల్య నాయక్ శ్రీనివాస్ గౌడ్ దేవేందర్ నాయక్ శ్రీనివాస్ నవీన్ తిరుపతి దేవరాజు నాయక్ గణేష్ నాయక్ నాయకులు పాల్గొన్నారు

రీ సర్వే లో సరిహద్దులను పక్కాగా నమోదు చేయాలి

-అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

-రుద్రవరం లో కొనసాగుతున్న భూముల రీ సర్వే ప్రక్రియ పరిశీలన



వేములవాడ రూరల్, అక్టోబర్ -30, తెలంగాణ పత్రిక.

భూముల రీ సర్వే లో భాగంగా ప్రభుత్వ భూములు, పట్టా భూములకు సంబంధించిన అన్ని సరిహద్దులు, వివరాలను పక్కాగా నమోదు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అధికారులను ఆదేశించారు. వేములవాడ రూరల్ మండలం రుద్రవరం గ్రామంలో చేపడుతున్న భూముల రీ సర్వే ప్రక్రియను అదనపు కలెక్టర్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ మధ్యమానేరు జలాశయానికి సంబంధించిన సరిహద్దులు, గ్రామంలోని పట్టా భూములు, ఇతర ప్రభుత్వ భూముల హద్దులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా నమోదు చేయాలని అధికారులకు సూచించారు.భూముల హద్దులు, విస్తీర్ణం, సర్వే నంబర్ల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నమోదు చేయాలని, రైతులకు రీ సర్వే ప్రక్రియపై అవగాహన కల్పించాలని సూచించారు. భూముల రీ సర్వే విషయంలో రైతులు ఎలాంటి అపోహలకు గురికాకుండా అధికారులకు సహకరించాలని అదనపు కలెక్టర్ కోరారు.ఈ పరిశీలనలో డీఐ రాజేంద్ర ప్రసాద్, నాయబ్ తహసీల్దార్ లీలారాణి, నీటి పారుదల శాఖ అధికారులు, తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి : సీఐ సృజన్ రెడ్డి

కరీంనగర్ జిల్లా అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)




కరీంనగర్ పట్టణంలోని జ్యోతి నగర్ కు చెందిన ప్రసాదరావు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు ఈరోజు ఉదయం తన కూతుర్ని స్థానిక వివేకానంద డిగ్రీ కాలేజీ లో డ్రాప్ చేసి మళ్లీ తన ద్విచక్ర వాహనం పై తిరిగి ఇంటికి వెళ్తున్న క్రమంలో పీఎంజే జ్యువెలరీ సమీపంలో వెనుక నుంచి వచ్చిన ట్రాక్టర్ వేగంగా ఢీకొట్టడం వలన తను కిందపడి తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందారు ఈ సంఘటనను వారి కుటుంబ సభ్యులు ఫిర్యాదుతో ట్రాక్టర్ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు కరీంనగర్ టూ టౌన్ సీఐ సృజన్ రెడ్డి తెలిపారు.

రైతుల అభివృద్ధికి సహకార సంఘాలు కీలకం: ఎమ్మెల్యే రేవూరి

-పెంచికలపేట పీఏసీఎస్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న ఎమ్మెల్యే



అత్మకూరు: అక్టోబర్ 30, (తెలంగాణ పత్రిక):



మండలంలోని పెంచిక లపేట ప్రాథ మిక వ్యవ సాయ సహకార సంఘం (పీఏసీఎస్) నూతన చైర్మన్ ఎగితే లింగన్నతో పాటు పాలకవర్గ సభ్య ల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలిపా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మా ట్లాడు తూ రైతుల ఆర్థిక అభివృద్ధికి సహకార సంఘాలు కీలకమని, వాటిని మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతులకు ఎరువులు, విత్తనాలు, ఇతర వ్యవసాయ సేవలను సకాలంలో అందించాలని నూతన పాలకవర్గానికి సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ వ్యవసాయ రంగంలో నూతన పద్ధతులను రైతులు అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

చెట్లపొదల మధ్యలో ప్రధాన రహదారి

- ప్రయాణికులకు తప్పని తిప్పలు!

-నంగునూరు--చేర్యాల--కొమురవెల్లి--హైదరాబాద్ మార్గంలో ప్రమాదాల ముప్పు

-రోడ్డుపైకి విస్తరించిన పొదలు..

-ఎదురెదురుగా వాహనాలు వెళ్లేందుకు ఇబ్బందులు

-అధికారుల నిర్లక్ష్యంపై ప్రయాణీకుల ఆగ్రహం

-తక్షణమే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్

నంగునూరు, అక్టోబరు 30(తెలంగాణ పత్రిక):

ప్రజల రాకపోకలకు ఎంతో కీలకమైన ప్రధాన రహదారి నిర్వహణను అధికారులు విస్మరించడంతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రం నుంచి చేర్యాల, కొమురవెల్లి మీదుగా హైదరాబాద్ వెళ్లే ప్రధాన రహదారి సమస్యలతో సతమతమవుతోంది. రహదారికి ఇరువైపులా చెట్లపొదలు విపరీతంగా పెరిగి రోడ్డుపైకి విస్తరించాయి. దీంతో రహదారి కుచించుకుపోయి వాహనదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ మార్గంలో నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆర్టీసీ బస్సులు, ఇతర భారీ వాహనాలతో రహదారి ఎప్పుడూ రద్దీగా ఉంటుంది. అయితే రహదారికి ఇరువైపులా పెరిగిన చెట్లపొదలు వాహనాల రాకపోకలకు ఆటంకంగా మారాయి. ముఖ్యంగా ఎదురెదురుగా వాహనాలు వచ్చినప్పుడు పక్కకు వెళ్లేందుకు సరైన స్థలం లేకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని చోట్ల వాహనాలు పక్కకు తప్పించుకునే క్రమంలో ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందని ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. పగటిపూటే ఇబ్బందికరంగా ఉన్న ఈ మార్గంలో రాత్రి వేళల్లో ప్రయాణం మరింత ప్రమాదకరంగా మారుతోంది. రహదారిపై సరైన సూచిక బోర్డులు లేకపోవడం, చెట్లకొమ్మలు రోడ్డుపైకి వంగి ఉండటం, కొన్ని ప్రాంతాల్లో రోడ్డు పరిస్థితి సరిగా లేకపోవడం వాహనదారులకు సమస్యగా మారింది. ముఖ్యంగా ఈ మార్గం గురించి పూర్తిగా తెలియని ప్రయాణికులు రాత్రివేళల్లో ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు. రహదారిపై పలుచోట్ల గుంతలు, దెబ్బతిన్న



ప్రాంతాలు ఉన్నప్పటికీ అవసరమైన మరమ్మతులు చేపట్టడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాల్సి ఉన్నా ఆ దిశగా చర్యలు కనిపించడం లేదని అంటున్నారు. రహదారికి ఇరువైపులా పెరిగిన చెట్లపొదలను తొలగించడంతో పాటు రోడ్డు నిర్వహణ చేపట్టాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని పేర్కొంటున్నారు. ప్రజల నిత్య ప్రయాణాలకు ఉపయోగపడే ప్రధాన రహదారిపై ఇలాంటి పరిస్థితులు నెలకొనడం పట్ల స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రయాణికుల భద్రతను దృష్టిలో పెట్టుకుని అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ప్రమాదాలు జరిగిన తర్వాత స్పందించడం కంటే ప్రమాదాలకు కారణమయ్యే సమస్యలను ముందుగానే పరిష్కరించాలని సూచిస్తున్నారు. రహదారికి ఇరువైపులా పెరిగిన చెట్లపొదలు, కొమ్మలను పూర్తిగా తొలగించాలి. దెబ్బతిన్న ప్రాంతాల్లో మరమ్మతులు చేపట్టాలి. అవసరమైన చోట్ల ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి. రాత్రివేళల్లో ప్రయాణం సురక్షితంగా ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలి. నంగునూరు నుంచి చేర్యాల, కొమురవెల్లి మీదుగా హైదరాబాద్ వెళ్లే ఈ ప్రధాన రహదారిపై ప్రయాణికుల ఇబ్బందులను గుర్తించి శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు.

ఓట్ల తొలగింపుపై కేంద్ర ప్రభుత్వ కుట్రను తిప్పికొడతాం

-సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను వెంటనే తొలగించాలి..

-నవంబర్ 1న ఢిల్లీలో జరిగే ఛలో ఢిల్లీ కార్యక్రమానికి రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి కాంగ్రెస్ శ్రేణుల తరలింపు

-రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, అక్టోబర్, 30,తెలంగాణ పత్రిక.

ప్రజాస్వామ్య పరిరక్షణ,ఓటు హక్కు కాపాడటమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వంపై పోరాటానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధమైందని,సర్ ప్రక్రియ పేరుతో దేశవ్యాప్తంగా కోట్లాది ఓట్లను తొలగించడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టులాంటిదని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ.కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌ను వెంటనే పదవి నుంచి తొలగించాలని, తొలగించిన ఓట్లన్నింటినీ తిరిగి ఓటరు జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు.లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నాయకత్వంలో, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పిలుపు మేరకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సమన్వయంతో నవంబర్ 1న ఢిల్లీలోని రాంలీలా మైదానంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాస్వామ్యవాదులు ప్రత్యేక బస్సుల్లో ఢిల్లీకి బయలుదేరుతున్నట్లు వెల్లడించారు..దేశవ్యాప్తంగా సుమారు 13 కోట్ల ఓట్లను తొలగించినట్లు ఆరోపించారు. ఓటు అనేది ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక ప్రజాస్వామ్య హక్కు అని, అలాంటి హక్కును హరించే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ సహించబోదని స్పష్టం చేశారు. జనాభా పెరుగుతున్న సమయంలో ఓటర్ల సంఖ్య కూడా పెరగాల్సి ఉండగా, అందుకు విరుద్ధంగా కోట్లాది ఓట్లు తొలగించడం వెనుక కేంద్ర ప్రభుత్వ ఉద్దేశం ఏమిటని ప్రశ్నించారు.ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపేందుకు ఢిల్లీకి వస్తున్న కాంగ్రెస్ శ్రేణులను అడ్డుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నాకు అనుమతి నిరాకరించడం, రైళ్ల రద్దు, మెట్రో స్టేషన్ల మూసివేత వంటి చర్యలు ప్రజాస్వామ్య నిరసనలను అణచివేసే ప్రయత్నాలుగా అభివర్ణించారు. తెలంగాణ నుంచి



ఢిల్లీకి వెళ్లేందుకు ప్రత్యేక రైళ్లు కోరినా అందుబాటులోకి తీసుకురాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అయినప్పటికీ కాంగ్రెస్ శ్రేణులు వెనక్కి తగ్గకుండా ప్రత్యామ్నాయ మార్గాల్లో ఢిల్లీకి తరలివెళ్తున్నాయని పేర్కొన్నారు..గతంలో బీహార్‌లోనూ, ప్రస్తుతం పశ్చిమ బెంగాల్‌లోనూ ఓటర్ల జాబితా సవరణ పేరుతో పెద్ద సంఖ్యలో ఓట్లు తొలగించినట్లు ఆరోపిస్తూ, ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఓటర్ల జాబితాలో ఉన్న కుటుంబాలు ఇతర ప్రాంతాలకు అద్దెకు వెళ్లినంత మాత్రాన వారి ఓటు హక్కును తొలగించడం సరికాదన్నారు. అర్హులైన ఓటర్లందరికీ ఓటు హక్కు కల్పించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని గుర్తుచేశారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన సార్వత్రిక ఓటు హక్కు దేశ ప్రజాస్వామ్యానికి పునాది అని పేర్కొంటూ, పేద, ధనిక అనే తేడా లేకుండా ప్రతి పౌరుడికి సమానంగా లభించిన ఈ హక్కును కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, ఆదివాసీలతో పాటు అన్ని వర్గాల అర్హులైన ఓటర్ల హక్కులను పరిరక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు.నవంబర్ 1న రాంలీలా మైదానంలో జరిగే భారీ నిరసన కార్యక్రమంలో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాస్వామ్యవాదులు పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేయనున్నారని చెప్పారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను వెంటనే తొలగించడంతో పాటు, తొలగించిన ఓట్లను యథాస్థానంలో పునరుద్ధరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం చేపట్టిన ఈ ఛలో ఢిల్లీ ఉద్యమం ద్వారా కేంద్ర ప్రభుత్వం స్పందించి ఓటర్ల హక్కులను కాపాడుతుందనే విశ్వాసం వ్యక్తం చేశారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

ప్రమాదవశాత్తూ నీట మునిగి వ్యక్తి మృతి



పాపన్నపేట, అక్టోబర్ 30:(తెలంగాణ పత్రిక)

ప్రమాదవశాత్తూ నీట మునిగి ఓ వ్యక్తి మృతిచెందిన చెందిన సంఘటన ఏడుపాయల చెక్ డ్యాంలో శుక్రవారం చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు...పాపన్నపేట గ్రామానికి చెందిన ఆకుల క్రిష్ణ(30) కూలీ పనులు చేస్తూ జీవితం గడుపుతున్నాడు. గురువారం రాత్రి సమయంలో ఏడుపాయల వద్ద ఉన్న తన తల్లి అంజమ్మ వద్దకు వెళ్లాడు.శుక్రవారం ఉదయం స్నానం చేసేందుకు ఏడుపాయల చెక్ డ్యాం వద్దకు వెళ్లి చెక్ డ్యాంలో స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తూ నీటిలో మునిగి గల్లంతయ్యాడు. అక్కడే ఉన్న స్థానికులు గమనించి కుటుంబీకు లకు, పోలీసులకు సమాచారం అందించగా వారు అక్కడికి చేరుకుని గజ ఈతగాళ్ల సాయంతో గాలించిగ క్రిష్ణ మృతదేహం లభ్యమైంది. మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించి మృతుడి తల్లి అంజమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే రేవూరి

– ఆత్మకూరు పీఏసీఎస్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న ఎమ్మెల్యే



లిఆత్మకూరు, అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక):



ఆత్మకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) నూతన చైర్‌పర్సన్‌గా నాగేల్లి స్వప్న ఆంధ్రయ్యతో పాటు పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన చైర్‌పర్సన్, పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ రైతుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. సహకార సంఘాలు రైతులకు అండగా నిలుస్తూ వ్యవసాయ రంగ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. నూతన పాలకవర్గ సభ్యులు రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. రైతులకు అవసరమైన సేవలు అందిస్తూ సహకార సంఘాల అభివృద్ధికి సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రజా ప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

–నవంబర్ 6లోగా దరఖాస్తు చేసుకోవాలి.. బీజేపీ సీనియర్ నాయకుడు రాజారాం రెడ్డి పిలుపు

బొంరాస్‌పేట్ (అక్టోబర్ 30) తెలంగాణ పత్రిక ప్రతినిధి:



రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన ప్రతి పట్టభద్రుడు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని బీజేపీ సీనియర్ నాయకుడు రాజారాం రెడ్డి కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఎంతో కీలకమని, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ అభిప్రాయాన్ని తెలియజేసేందుకు అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. 2023 అక్టోబర్ 31వ తేదీ నాటికి డిగ్రీ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన తత్సమాన విద్యార్హత పూర్తి చేసిన వారు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు అర్హులని తెలిపారు. మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ పరిధిలోకి వచ్చే వికారాబాద్ జిల్లాలోని అర్హులైన పట్టభద్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఓటరు నమోదు ప్రక్రియలో భాగంగా ఎన్నికల సంఘం నిర్దేశించిన ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, డిగ్రీ సర్టిఫికెట్, ప్రొవిజనల్ సర్టిఫికెట్ లేదా సంబంధిత విద్యార్హతను నిరూపించే మార్కుల మెమో వంటి ధ్రువపత్రాలను సమర్పించాలని సూచించారు. ఆన్‌లైన్‌తో పాటు సంబంధిత ఎన్నికల అధికారుల వద్ద కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా గతంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసిన వారు సైతం ఈసారి తప్పనిసరిగా కొత్తగా నమోదు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. సాధారణ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల ఓటరు జాబితాలో పేరు ఉన్నంత మాత్రాన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు జాబితాలో పేరు నమోదైనట్లు కాదని పేర్కొన్నారు. అర్హత కలిగిన పట్టభద్రులు చివరి తేదీ కోసం వేచి చూడకుండా నవంబర్ 6వ తేదీలోగా తమ దరఖాస్తులను సమర్పించాలని రాజారాం రెడ్డి విజ్ఞప్తి చేశారు. విద్యావంతులు ఓటరు నమోదుపై అవగాహన కలిగి ఉండటంతో పాటు తమకు తెలిసిన ఇతర పట్టభద్రులకు కూడా ఈ విషయాన్ని తెలియజేసి ఓటరు నమోదుకు ప్రోత్సహించాలని కోరారు

రాజకీయాలకు అతీతంగా మున్నూరు కాపుల ఐక్యతే లక్ష్యం

–జనాభా లెక్కల్లో వ్యత్యాసాలపై ఆవేదన
–ప్రతి ఒక్కరూ సభ్యత్వం నమోదు చేసుకోవాలి
–మున్నూరు కాపుల అభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్ నిధులు కేటాయించాలి
–తెలంగాణ మున్నూరు కాపు సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండ దేవయ్య పటేల్



జగిత్యాల, అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక):

రాజకీయ పార్టీలకు అతీతంగా మున్నూరు కాపుల ందరినీ ఒకే వేదికపైకి తీసుకొచ్చి సామాజికంగా సంఘటిత శక్తిగా తీర్చిదిద్దడమే తమ ప్రధాన లక్ష్యమని తెలంగాణ మున్నూరు కాపు సంఘం (పటేల్స్) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ అన్నారు. జగిత్యాల ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండ దేవయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో మున్నూరు కాపుల వాస్తవ జనాభాపై స్పష్టమైన గణాంకాలు సాధించడంతోపాటు కులబాంధవులందరి వివరాలను సమగ్రంగా సేకరించేందుకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా ఐక్యత రావాలని మున్నూరు కాపులు వివిధ రాజకీయ పార్టీల్లో కొనసాగుతున్నప్పటికీ సామాజిక ప్రయోజనాలు కుల అభివృద్ధి విషయానికి వచ్చేసరికి పార్టీలకు అతీతంగా ఐక్యంగా ఉండాలని పేర్కొన్నారు. రాజకీయ ప్రయోజనాల కంటే సామాజిక అభివృద్ధికే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గత రెండు దశాబ్దాలుగా మున్నూరు కాపుల సంఘటిత శక్తిని పెంపొందించేందుకు కృషి చేస్తున్నానని ఉమ్మడి పది జిల్లాల నుంచి ప్రస్తుత 33 జిల్లాల వరకు సంఘాల ఏర్పాటు నాయకత్వ నిర్మాణంలో భాగస్వామ్యం వహించినట్లు వివరించారు. జనాభా లెక్కల్లో భారీ వ్యత్యాసాలు ఉన్నాయని రాష్ట్రంలో మున్నూరు కాపుల జనాభాకు సంబంధించి వివిధ సర్వేల్లో భిన్నమైన గణాంకాలు వెల్లడవుతుండటంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తమ అంచనా ప్రకారం తెలంగాణలో మున్నూరు కాపుల జనాభా సుమారు 51 లక్షలు ఉండగా గతంలో నిర్వహించిన కుటుంబ సమగ్ర సర్వేలో 28 లక్షలుగా నమోదైందన్నారు. అయితే తాజా కులగణనలో కేవలం 13 లక్షలుగా చూపించారని దీంతో వాస్తవ జనాభా లెక్కలకు నమోదైన గణాంకా లకు మధ్య భారీ వ్యత్యాసం ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి కుటుంబం సభ్యత్వ నమోదు చేసుకోవడం ద్వారా సమగ్ర జనాభా వివరాలు సేకరించేందుకు సహకరించాలని కోరారు. కార్పొరే షన్‌కు నిధులు కేటాయించాలనీ మున్నూరు కాపుల సామాజిక ఆర్థిక అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పొరే షన్‌ను ఏర్పాటు చేయడంతో పాటు దానికి తగినన్ని నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాలను కోరుతు న్నట్లు తెలిపారు. కేవలం కార్పొరేషన్ ఏర్పాటు చేయడమే కాకుండ కులబాంధవుల అభ్యున్నతికి అవసరమైన ఆర్థిక సహకారం అందించాలని అన్నా రు. విద్య, ఉద్యోగాలు రాజకీయ ప్రాతినిధ్యం ఆర్థిక రంగాల్లో మున్నూరు కాపులు మరింత అభివృద్ధి సాధించాలంటే ప్రభుత్వాల నుంచి తగిన ప్రోత్సాహం అవసరమని పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా సభ్యత్వ నమోదు తెలంగాణతో పాటు దేశవిదేశాల్లో నివసి స్తున్న మున్నూరు కాపులందరూ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. పుట్టిన బిడ్డ నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరి వివరాలను డిజిటల్ వెబ్‌సైట్ ద్వారా నమోదు చేసేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రతి కుటుంబం కేవలం పది నిమిషాల సమయం కేటాయించి కుటు ంబ సభ్యులందరి వివరాలను నమోదు చేయాలని కోరా రు. దీనివల్ల సంఘం వద్ద మున్నూరు కాపుల సమగ్ర సమాచారంతో కూడిన డేటాబేస్ అందు బాటులోకి వస్తుందని వివరించారు. గతంలో వేము లవాడలో మున్నూరు కాపు సత్రం నిర్మాణంతో పాటు వివిధ జిల్లాల్లో సంఘాల ఏర్పాటుకు కృషి చేసినట్లు గుర్తుచేశారు. భవిష్యత్తులోనూ కులబాంధవుల సమస్యల పరిష్కారం సామాజిక హక్కుల సాధన కోసం తనవంతు కృషి కొనసాగిస్తానన్నారు. సభ్యత్వ నమోదు ద్వారా సంఘటిత శక్తిని పెంపొందించుకుని రాబోయే రోజుల్లో అన్ని రంగాల్లో సముచిత గుర్తింపు, హక్కులు సాధించేందుకు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం మున్నూరు కాపు సంఘం సభ్యత్వ నమోదు పోస్టర్‌ను వెబ్‌సైట్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో తెలంగాణ మున్నూరు కాపు సంఘం (పటేల్స్) జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు మరాటి సత్తన్న పట్టణ అధ్యక్షుడు చిట్ల రవీందర్ ఉపాధ్యక్షుడు పుప్పాల రాజేష్ వేములవాడ సత్రం డైరెక్టర్ రాష్ట్ర మీడియా సెక్రటరీ వంగల రమేష్ పటేల్ సంయుక్త కార్యదర్శులు జక్కుల లింగారెడ్డి దొనకంటి గంగాధర్ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి పాము సత్యం జర్నలిస్ట్ యూనియన్ జిల్లా జనరల్ సెక్రటరీ ఎర్రం చందన్ కుమార్ రాష్ట్ర కార్యదర్శి భారతపు లింగారెడ్డి సిరిపురం రాజేశం హనుమాన్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు అయ్యోరి సుధాకర్ రాష్ట్ర కార్యదర్శి కొలగాని శ్రీనివాస్ వర్తక సంఘం జనరల్ సెక్రటరీ జంగిలి రవి సీనియర్ జర్నలిస్ట్ తోట హనుమంత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌కు అండగా షాద్‌నగర్ విద్యుత్ శాఖ

–తుఫాను బీభత్సంతో దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థ పునరుద్ధరణకు 45 మంది సిబ్బంది రంగంలోకి..
–నాలుగు ప్రత్యేక బృందాల ఏర్పాటు.. సేవా భావంతో ముందడుగు వేసిన డీఈ శ్యామ్‌సుందర్ రెడ్డి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక)



ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే మానవత్వమని నిరూపిస్తూ షాద్‌నగర్ విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది తమ సేవా నిరతిని చాటుకున్నారు. తుఫాను ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను పునరుద్ధరించేందుకు షాద్‌నగర్ డివిజన్ నుంచి 45 మంది సిబ్బందితో నాలుగు ప్రత్యేక బృందాలను సహాయక చర్యల కోసం పంపించారు. తుఫాను తీవ్రతకు తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల్లో విద్యుత్ వ్యవస్థ పూర్తిగా దెబ్బతింది. వేల సంఖ్యలో విద్యుత్ స్తంభాలు కూలిపోవడంతో పాటు ట్రాన్స్‌ఫార్మర్లు సైతం దెబ్బతిన్నాయి. దీంతో అనేక ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితుల్లో బాధిత ప్రాంతాలకు త్వరితగతిన విద్యుత్ సేవలు అందించాలనే సంకల్పంతో షాద్‌నగర్ విద్యుత్ సిబ్బంది సహాయక చర్యలకు సిద్ధమయ్యారు. విద్యుత్ స్తంభాల ఏర్పాటు, దెబ్బతిన్న ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులు, విద్యుత్ లైన్ల పునరుద్ధరణ వంటి పనులను ఈ బృందాలు చేపట్టనున్నాయి. ప్రజలకు తిరిగి విద్యుత్ సౌకర్యం కల్పించడమే ప్రధాన లక్ష్యంగా పనిచేయనున్నాయి. రాజేంద్రనగర్ సర్కిల్, షాద్‌నగర్ డివిజన్ డీఈ శ్యామ్‌సుందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ సహాయక బృందాలు బయలుదేరాయి. ఈ కార్యక్రమంలో ఏడీఈలు సత్యనారాయణ, రవీందర్, ఏఈలు, విద్యుత్ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు. కష్టకాలంలో తోటి ప్రజలకు సహాయం చేయాలనే ఉద్దేశంతో ముందుకు వచ్చిన షాద్‌నగర్ విద్యుత్ శాఖ సిబ్బందిపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. విధి నిర్వహణకే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతతో సేవా కార్యక్రమానికి పూనుకోవడం అభినందనీయమని పలువురు కొనియాడుతున్నారు. ముఖ్యంగా డీఈ శ్యామ్‌సుందర్ రెడ్డి చొరవ, మానవతా దృక్పథం విద్యుత్ శాఖలోని ఇతర సిబ్బందికి స్ఫూర్తిగా నిలుస్తున్నాయని ప్రశంసిస్తున్నారు.

మండలం లోని ప్రతి పట్టభద్రుడు ఓటు నమోదు చేసుకోవాలి... ఇటికల జాన్ రెడ్డి



మాడుగుల పల్లి//నల్గొండ//అక్టోబర్ 30:(తెలంగాణ పత్రిక):-

మాడుగులపల్లి మండల కేంద్రంలోని బిజెపి మండల అధ్యక్షులు ఇటికాల జాన్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్రోల్మెంట్ ప్రక్రియలో భాగంగా డిగ్రీ పూర్తయిన ప్రతి ఒక్క గ్రాడ్యుయేటర్ను కలిసి ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటుకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఓటు నమోదుకు సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో ఫారం18ని పూర్తిగా నింపుకొని సంబంధిత బి.ఎల్.వో కు లేదా ఏ.ఇ.ఆర్.వో కు దరఖాస్తును అందజేయాలని తెలియజేశారు. ఓటు అనేది ప్రతి ఒక్కరి హక్కు బాధ్యత అని నవంబరు ఆరో తారీఖు వరకు మాత్రమే అవకాశం ఉంది కాబట్టి గ్రాడ్యుయేటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం అనంతరం కార్యకర్తలతో కలిసి తహశీల్దార్ కార్యాలయనికి వెళ్లి డిప్యూటీ తహశీల్దార్ కత్తులు సైదులు ని కలిసి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్రోల్మెంట్ జాబితా వివరములను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి ఆమోదించాలని కోరారు. నవంబర్ ఆరో తారీఖు వరకు మాత్రమే అవకాశం ఉన్నందున ఈ తక్కువ సమయంలోనే ఎక్కువ దరఖాస్తులు వచ్చే అవకాశం ఉంది కాబట్టి దరఖాస్తు ఆమోదింపు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బొమ్మకంటి నరసింహ, జిల్లా కార్యవర్గ సభ్యులు చిలుముల శ్రీనివాసరెడ్డి, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు రాచకొండ దశరథ, మండల సీనియర్ నాయకులు పల్నాటి రామ్ రెడ్డి, మండల సోషల్ మీడియా కన్వీనర్ దార మల్ల నాగరాజు మండల కార్యవర్గ సభ్యులు సందీప్ రెడ్డి అనిల్ వెంకట్ రెడ్డి సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యతోపాటు విభిన్న అంశాల్లో విద్యార్థుల ప్రతిభ

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
-ఉత్తమ చిత్రాలు గీసిన టీజీఎస్ డబ్ల్యూఆర్ఎస్ జేసీ బోయినపల్లి విద్యార్థులకు అభినందన

రాజన్న సిరిసిల్ల , తెలంగాణ పత్రిక అక్టోబర్ 30

ప్రభుత్వ విద్యాలయాల లోని విద్యార్థులు విద్యతో పాటు విభిన్న అంశాల్లో ప్రతిభ చూపుతున్నారని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. బోయినపల్లిలోని టీజీఎస్ డబ్ల్యూఆర్ఎస్ జేసీ విద్యాలయానికి చెందిన పదో తరగతి విద్యార్థులు కె. వెంకటేష్ బాబు, కె. కార్తీక్ కె. శ్రీవాస్తవ్, యు.రాణాప్రతాప్ గీసిన చిత్రాలను శుక్రవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



పరిశీలించి ఆ విద్యార్థులను అభినందించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్యాసంస్థల్లోని విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు, ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్, మ్యూజిక్ లో ప్రతిభ చూపుతున్నారని కొనియాడారు. టీజీఎస్ డబ్ల్యూఆర్ఎస్ జేసీ బోయినపల్లి విద్యార్థులు గురుకుల విద్యాసంస్థల రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చూపారని తెలిపారు. అలాగే టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్ లో సైతం అర్హత సాధించారని వెల్లడించారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటుగా ఖాళీ సమయాల్లో విద్యాసంస్థల్లో ఉన్న టీచర్ల సహాయంతో తమకు ఇష్టం ఉన్న అంశాల్లో నైపుణ్యాలు సాధించాలని ఆకాంక్షించారు. క్రీడలు లేదా ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్, మ్యూజిక్ లో నిత్యం సాధన చేయాలని సూచించారు.కార్యక్రమంలో బోయినపల్లి మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, కళాశాల ప్రిన్సిపాల్ విశ్వనాథం, ఆర్ట్ టీచర్ వీణా దేవి విద్యార్థులు ఉన్నారు.

ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో నిత్యావసర సరుకుల లభ్యత, ధరలపై ప్రత్యేక సమీక్ష

-ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
సరుకుల నిల్వలు అందుబాటులో ఉండాలి
-కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి ,అక్టోబర్ 30, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో నిత్యావసర సరుకుల లభ్యత, పప్పుధాన్యాల నిల్వలు, మార్కెట్ ధరలపై కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సంబంధిత అధికారులు, వ్యాపారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో నిత్యావసర సరుకుల సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రజలకు నిత్యావసర సరుకులు నిరంతరాయంగా అందుబాటులో ఉండేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మార్కెట్‌లో సరుకుల డిమాండ్‌కు అనుగుణంగా వ్యాపారులు కనీసం 30 నుంచి 45 రోజుల పాటు సరిపడా నిల్వలు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు.





నిత్యావసర సరుకుల ధరలను కృత్రిమంగా పెంచడం, అక్రమంగా నిల్వ చేయడం, బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడటం వంటి చర్యలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో నిత్యావసర సరుకుల లభ్యత, ధరలపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, మార్కెట్లలో తనిఖీలు నిర్వహిస్తూ సరుకుల నిల్వల వివరాలు, నిల్వల రిజిస్టర్లు, కొనుగోలు, విక్రయ బిల్లులను పరిశీలించాలని సూచించారు. సరుకుల కొరత ఏర్పడకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని తెలిపారు. ప్రజలు నిత్యావసర సరుకుల విషయంలో ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని, అనవసరంగా అధిక మొత్తంలో సరుకులు కొనుగోలు చేయవద్దని కలెక్టర్ సూచించారు. మార్కెట్‌లో సరుకుల సరఫరా, ధరల నియంత్రణకు సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విక్టర్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, సంబంధిత అధికారులు, స్థానిక వ్యాపార సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థులు తమ వ్యక్తిగత భద్రతపై అవగాహన కలిగి ఉండాలి



-పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం
-సురక్షిత్ బచ్పన్ అభియాన్‌లో భాగంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అవగాహన కార్యక్రమం
-పోక్సో కోర్టు ప్రత్యేక జిల్లా న్యాయమూర్తి రాధిక జైస్వాల్

రాజన్న సిరిసిల్ల, తెలంగాణ పత్రిక అక్టోబర్ 30:

పిల్లల రక్షణ, హక్కులు, వ్యక్తిగత భద్రతపై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని, బాలలపై జరిగే లైంగిక నేరాల పట్ల అప్రమత్తంగా ఉంటూ, ఎలాంటి వేధింపులు లేదా అనుచిత ప్రవర్తన ఎదురైనా భయపడకుండా సంబంధిత అధికారులకు తెలియజేయాలని పోక్సో కోర్టు ప్రత్యేక జిల్లా న్యాయమూర్తి రాధిక జైస్వాల్ అన్నారు. శుక్రవారం రోజున జిల్లా కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంబేద్కర్ నగర్ లో తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ ఆదేశాలతో, జిల్లా ప్రధాన న్యాయమూర్తి



జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షురాలు పి.నీరజ సూచనలతో బాలల హక్కులపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా “సురక్షిత్ బచ్పన్ అభియాన్” పేరుతో జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న పాఠశాలల స్థాయి అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు పోక్సో చట్టంలోని ముఖ్యమైన నిబంధనలు, బాలలపై లైంగిక నేరాలకు పాల్పడితే విధించే శిక్షలు, బాలల చట్టపరమైన హక్కులు, రక్షణ చర్యలు మరియు అందుబాటులో ఉన్న న్యాయ పరిష్కార మార్గాల గురించి వివరించారు. మంచి స్పర్శ, చెడు స్పర్శ మధ్య తేడాను గుర్తించడం, అనుచిత ప్రవర్తనను గుర్తించడం గురించి తెలిపారు. అదేవిధంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల పెట్టే యొక్క ఉపయోగం, దాని నిర్వహణ ఉద్దేశాన్ని విద్యార్థులకు వివరించి, తమకు ఎదురయ్యే వేధింపులు, దుర్వినియోగం లేదా భద్రతకు సంబంధించిన సమస్యలను నిర్భయంగా ఫిర్యాదుల పెట్టె ద్వారా తెలియజేయవచ్చని ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. బాలల రక్షణకు సంబంధించిన చట్టాల




పై ప్రతి విద్యార్థికి అవగాహన ఉండటం ఎంతో అవసరమని, పిల్లలపై జరిగే నేరాలను నివారించడంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు సమిష్టిగా బాధ్యత వహించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉన్న న్యాయ పరిష్కారాల గురించి వివరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ వారు అందించిన అవగాహన కరపత్రాలను విద్యార్థులకు పంపిణీ చేశారు.బాలల భద్రత సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత.., బాలల హక్కులను కాపాడుతూ, సురక్షితమైన వాతావరణాన్ని కల్పించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అని కార్యక్రమంలో పేర్కొన్నారు.ఈ అవగాహన కార్యక్రమంలో పాఠశాల. ప్రధానో పాధ్యాయురాలు ఎన్. రమాదేవి, ప్రభుత్వ న్యాయవాది కల్యాణ్ చక్రవర్తి, లోక్ అదాలత్ సభ్యులు. చింతోజు భాస్కర్, న్యాయవాదులు ఆడెపు వేణు,.పెంట శ్రీనివాస్.కుంట శ్రీనివాస్, కళ్యాణి, జైశ్వర్య ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మురికి కాలువ నీటి ప్రవాహానికి అడ్డుకట్ట వేస్తాం


- పట్టణ నడిబొడ్డు మీదుగా వెళుతున్న ప్రధాన మురికి కాలువ “పారిశుద్ధ్య స్పెషల్ డ్రైవ్”
- పనులను పర్యవేక్షించిన మున్సిపల్ చైర్ పర్సన్, వార్డుల కౌన్సిలర్లు

రాజన్న సిరిసిల్ల, తెలంగాణ పత్రిక అక్టోబర్ 30:

పట్టణంలోని పలు వార్డుల మీదుగా ప్రవహిస్తూ నివాసులను ఇబ్బందుల పాలు చేస్తున్న ప్రధాన మురికి కాలువ దుర్గంధపు ఇబ్బందులను తొలగిస్తామని మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళాచక్రపాణి వెల్లడించారు. సిరిసిల్ల మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక పారిశుధ్య నిర్వహణ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి సంబంధిత వార్డు కౌన్సిలర్లు అధికారులతో కలిసి శుక్రవారం పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి మాట్లాడుతూ సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో మురికి కాలువల వెంట పెరిగిన పిచ్చి మొక్కలను బహిరంగ ప్రదేశాలలో పేరుకు



పోయిన చెత్త కుప్పలను తొలగిస్తూ మురికి కాల్వలలో పూడిక తీస్తూ నిర్వహిస్తున్న ప్రత్యేక పారిశుధ్య నిర్వహణ కార్యక్రమంలో భాగంగా గత శనివారం నుండి నెహ్రూనగర్, సుభాష్నగర్, గాంధీనగర్ లా మీదగా ప్రవహిస్తున్న ప్రధాన మురికి కాలువలో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను, మురికి షీల్డ్ ను, కాల్వ వెంట పెరిగిన పిచ్చి మొక్కలను తొలగిస్తూ పారిశుధ్య నిర్వహణ పనులను చేపట్టడం జరిగిందన్నారు. ఈ ప్రధాన మురుకి నీటి కాలువ పూడికతీత పనులు ప్రారంభించిన నుండి ఇప్పటివరకు కాలువలో నీటి ప్రవాహ వ్యవస్థ కాస్త మెరుగుపడిందని,



సాధ్యమైనంత త్వరలోనే పూర్తిస్థాయిలోనే కాలువలో మురికినీటి ప్రవాహానికి ఎలాంటి అడ్డంకులు లేకుండా ప్లాస్టిక్ వ్యర్థాలను షిల్ట్ తొలగిస్తామని అన్నారు. ఈ పర్యవేక్షణలో వైస్ చైర్మన్ దార్ల సందీప్, కౌన్సిలర్లు దార్ణం అరుణ లక్ష్మీనారాయణ, గుండ్లపల్లి నీరజ పూర్ణ చందర్, మెరుగు మంజుల శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ దార్ణం లక్ష్మీనారాయణ, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, ప్రధాన కార్యదర్శి మ్యాన రవి, గుండ్లపల్లి గౌతమ్, మున్సిపల్ డీఈ వాణి, ఏఈ నరసింహస్వామి, మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

టాస్క్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ - ఉపాధి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి: (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 30

తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్స్ నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యంలో డిగ్రీ పూర్తి చేసిన యువతకు శిక్షణ అందజేసి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్టు టాస్క్ రీజనల్ సెంటర్ కోఆర్డినేటర్ నగేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇన్ఫోసిస్ సహకారంతో లెర్నెట్ స్కిల్స్ ఉ టాస్క్ నిర్వహించే ఈ శిక్షణ తరగతులు భూపాలపల్లి లోని టాస్క్ కేంద్రంలో నవంబర్ 5 నుంచి ప్రారంభం కానున్నట్లు ఆయన తెలిపారు. 18 సంవత్సరాల నుండి 28 సంవత్సరాల లోపులో గల డిగ్రీ పూర్తి చేసిన యువతి, యువకులు ఈ శిక్షణకు అర్హులని, రోజుకి 4 నుండి 5 గంటల పాటు మొత్తం 90 గంటలు శిక్షణ అందజేసి ప్రైవేటు రంగంలో ఉద్యోగ అవకాశం కల్పించబడునని తెలిపారు. శిక్షణలో మెటీరియల్ అందజేసి శిక్షణ అనంతరం ఇన్ఫోసిస్ సర్టిఫికెట్ అందజేయబడునని తెలిపారు. ఆసక్తి కలవారు 8074031962 కు ఫోన్ చేసి తమ పేరు నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు.

తాగునీటి సరఫరాకు ముందస్తు చర్యలు చేపట్టాలి

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
-మిషన్ భగీరథ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష



రాజన్న సిరిసిల్ల, తెలంగాణ పత్రిక అక్టోబర్ 30

ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో రాబోయే వేసవి కాలం ముగిసే వరకూ జిల్లాలో తాగునీటి సరఫరా సక్రమంగా జరిగేలా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.వేసవి కాల సన్నద్ధత, తాగునీటి సరఫరాకు చేపట్టాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం మిషన్ భగీరథ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. అగ్రహారం, రుద్రవరం పంప్‌హౌస్‌లలోని పంపుసెట్లను ఎప్పుడూ సిద్ధంగా ఉంచాలని, ఇంకా కావలసిన యంత్రాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. తాగునీటి సరఫరాలో అంతరాయం కలగకుండా ముందస్తుగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. సమావేశంలో మిషన్ భగీరథ ఎస్ ఈ రాములు, ఈఈ లు ముజాహిద్ అన్వర్, సుమలత, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రాము, విశ్వన్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా నాటుసారా తరలిస్తున్న మహిళపై ఎక్సైజ్ కేసు నమోదు



కామారెడ్డి, అక్టోబర్ 30, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు, కామారెడ్డి ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పోశెట్టి ఆధ్వర్యంలో ఎక్సైజ్ ఎస్ఐ శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ జోన్, ఎక్సైజ్ కానిస్టేబుళ్లు మహమ్మద్ గోరి, పవన్ మరియు ఇతర సిబ్బంది శుక్రవారం కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం యెల్లంపేట గ్రామ పరిధిలో రూట్ వాచ్ నిర్వహించారు. ఈ సందర్భంగా హీరో యాక్టివా వాహనం (నంబర్: �ం+ 17 దీూ 5823)పై అక్రమంగా 10 లీటర్ల నాటుసారాను తరలిస్తున్న యెల్లంపేట గ్రామానికి చెందిన గుగులోత్ సుగుణ భర్త రాజును గుర్తించారు. ఆమెపై ఎక్సైజ్ అధికారులు ప్రొహిబిషన్ కేసు నమోదు చేశారు. అక్రమ నాటుసారా తయారీ, నిల్వ, రవాణా, విక్రయాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ అధికారులు హెచ్చరించారు. అక్రమ మద్యం కార్యకలాపాలను అరికట్టేందుకు నిరంతరం నిఘా కొనసాగిస్తూ, ప్రత్యేక తనిఖీలు, దాడులు నిర్వహిస్తామని తెలిపారు.

నామకరణ మహోత్సవములో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి

కామారెడ్డి, అక్టోబర్ 30 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా మండల కేంద్రంలో బిక్నూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కుంచాల శేఖర్ చిన్న కూతురు యొక్కకుమారుడు నామకరణ మహోత్సవ కార్యక్ర మంలో మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల్ గౌడ్ పాల్గొని ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీ నల్లపు శ్రీనివాస్, బి ఆర్ఎస్ నాయకులు కనుగంటి నాగరాజ్ బొబ్బాసాని శంకర్ వార్డు సభ్యులు నేతుల మల్లేశం నాగరాపు ఎల్లయ్య ఆసంశెట్టి పోచయ్య, బుర్రి లింగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

ఉమ్మడి జిల్లా స్థాయి ఎస్ జి ఎఫ్ అథ్లెటిక్స్ పోటీలకు విశేష స్పందన

- హాజరైన 250 మంది క్రీడాకారులు.
- పోటీలను ప్రారంభించిన జిల్లా ఎస్జీఎఫ్ కార్యదర్శి బన్సీలాల్.

కరీంనగర్ అక్టోబర్ 30 తెలంగాణ పత్రిక





జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి బాలబాలికల అథ్లెటిక్స్ పోటీలకు విశేష స్పందన లభించింది. జిల్లా కేంద్రంలోని ప్రాంతీయ క్రీడా పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన ఈ పోటీలకు ఉమ్మడి జిల్లాలోని కరీంనగర్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాల నుంచి 250 మంది క్రీడాకారులు హాజరయ్యారు. జిల్లా ఎస్జీఎఫ్ కార్యదర్శి ఎల్ బన్సీలాల్ క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న ఈ పోటీలకు అధిక సంఖ్యలో బాలబాలికలు హాజరు కావడం ఆనందంగా ఉందన్నారు. ప్రతిభగల క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఈ పోటీలను సజావుగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీల్లో ప్రతిభ చాటే క్రీడాకారులను తెలంగాణ రాష్ట్ర స్థాయి ఎస్జీఎఫ్ అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొనే ఉమ్మడి జిల్లా జట్లకు ఎంపిక చేయనున్నామన్నారు. అండర్ 14, అండర్ 17 వయసు విభాగాలలో బాలబాలికలకు ఈ పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. హాజరైన బాలబాలికలకు వేరువేరుగా రన్స్, జంప్స్, త్రోస్, వాకింగ్ అంశాలలో పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు పథకాలను ప్రదానం చేశారు. ఈ పోటీల నిర్వహణలో కన్వీనర్ పోతన శ్రీనివాస్ తో పాటు ఫిజికల్ డైరెక్టర్లు డాక్టర్ ఎజాజ్ అహ్మద్, ఎం చంద్రశేఖర్ ఎస్ రమేష్, జావీద్, దుర్గా, కృష్ణవేణి, శ్రీనివాస్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం : మేయర్ కొలగాని శ్రీనివాస్



కరీంనగర్ జిల్లా అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో స్వచ్ఛభారత్ మిషన్ కింద కరీంనగర్ లోని డంపింగ్ యార్డ్ బయోమైనింగ్ టెండర్లు పూర్తయ్యాయని తెలిపారు మేయర్ శ్రీ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ త్వరలోనే డంపింగ్ యార్డ్ శాశ్వత పరిష్కారం చూపుతామని తెలిపారు స్థానిక కార్పొరేషన్ లోని 41 డివిజన్లో రూ: 12 లక్షలతో అభివృద్ధి పనులకు ఈరోజు శంకుస్థాపన చేసిన ఆయన డంపింగ్ యార్డ్ కోసం యు సి ఎఫ్ ద్వారా మరొక రూ: 80 కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు కార్పొరేషన్ లో ఎన్నోరకాల డెవలప్మెంట్ చేస్తున్న ప్రతిపక్షాలు నాయకులు తమ ఉనికి కోసమే అసత్య ప్రచారాలు చేస్తున్నాయన్నారు ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు స్థానిక కార్పొరేటర్ మరియు బిజెపి నాయకులు డివిజన్ ప్రజలు పాల్గొనడం జరిగింది.

వైస్ చైర్‌పర్సన్ భర్త వెంట వస్తే తప్పు కాదా

-కాంగ్రెస్ కౌన్సిలర్ల ఎదురుదాడి

కామారెడ్డి ,అక్టోబర్ 30 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ భర్త పెత్తనంపై బీఆర్ఎస్ కౌన్సిలర్లు చేస్తున్న ఆరోపణలపై కాంగ్రెస్ కౌన్సిలర్లు ఘాటుగా స్పందించారు. మీ ప్రెస్‌మీట్‌లోనే వైస్ చైర్‌పర్సన్ భర్త, కౌన్సిలర్ల భర్తలు ఎందుకు ఉన్నారని ప్రశ్నించారు. శుక్రవారం కాంగ్రెస్ కౌన్సిలర్లు స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీసీ కెమెరాల యాక్సెస్ చైర్‌పర్సన్ భర్త వద్ద ఉందని ఏ ఆధారాలతో ఆరోపిస్తున్నారని నిలదీశారు. గత పాలకవర్గం నుంచే కెమెరాలు ఉన్నాయి. కొన్ని నెలల క్రితం కెమెరాలు కనిపించకుండా పోయాయని గుర్తించి సమగ్ర విచారణ జరిపించాలని, ఫైల్స్ ఏమైనా మాయమయ్యాయా అని పరిశీలించాలని కమిషనర్‌కు లిఖితపూర్వకంగా లేఖ ఇచ్చాం. ఇప్పటివరకు స్పందన లేదు. కమిషనర్‌ను ప్రశ్నించాల్సింది పోయి మాపై నిరాధార ఆరోపణలా?అని అన్నారు. దమ్ముంటే ఎస్పీ ఆఫీసుకు రావాలని సవాల్ విసిరారు. ప్రజలు తిరస్కరించినా పార్టీల బలంతో పదవిలో ఉన్న రవి ఖబర్దార్! సీసీ కెమెరాల దొంగతనంలో నీ పాత్ర లేకపోతే దేనికి భయం? దామీ వైస్ చైర్‌పర్సన్, మీ కౌన్సిలర్లను తీసుకుని ఎస్పీ ఆఫీసుకు రా అక్కడే తేల్చుకుందాం. సీసీ కెమెరాలు ఎలా మాయమయ్యాయి, యాక్సెస్ ఎవరికి ఉందో ఫిర్యాదు చేసి విచారణ జరిపిద్దాం అని పేర్కొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు బీజేపీ సన్నద్ధం

-శేరిలింగంపల్లి నియోజకవర్గ స్థాయి సమావేశంలో పార్టీ శ్రేణులకు అభయ్ పాటిల్ దిశానిర్దేశం

తెలంగాణ పత్రిక, శేరిలింగంపల్లి, అక్టోబర్ 30:



రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఎన్నికల సన్నద్ధతపై ప్రత్యేక సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలకు తెలంగాణ సహ ఇన్‌చార్జి అభయ్ పాటిల్ ఎన్నికల కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. పట్టభద్రుల ఓటరు నమోదు, పార్టీ శ్రేణుల సమన్వయం, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై ప్రధానంగా చర్చించారు. ఈ సమావేశానికి తెలంగాణ సహ ఇన్‌చార్జి అభయ్ పాటిల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి ఆళె భాస్కర్, రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావు, అజిత్ సినాపతి, ములుగు ఇన్‌చార్జి నరేష్ తదితర రాష్ట్ర నాయకులు హాజరయ్యారు. పలు మోర్చాల సభ్యులు, జిల్లా, డివిజన్ అధ్యక్షులు సమావేశంలో పాల్గొన్నారు. రంగారెడ్డి జిల్లా పార్టీ కార్యవర్గం తరఫున జిల్లా ప్రధాన కార్యదర్శి మైపాల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు చెన్నమనేని శ్రవంతి, అనిల్ గౌడ్, మాణిక్, దుర్గ ప్రసాద్, కృష్ణంరాజు, రాధాకృష్ణ యాదవ్, మణిభూషణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభయ్ పాటిల్ మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అర్హులైన పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేయించడంతో పాటు ఎన్నికల ప్రచారానికి ఇప్పటి నుంచే సమాయత్తం కావాలని దిశానిర్దేశం చేశారు. అదేవిధంగా నవంబర్ 2న కేంద్ర హోంమంత్రి అమిత్ షా పాల్గొననున్న కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు సమష్టిగా కృషి చేయాలని సూచించారు.

మర్కోడులో వైభవంగా శ్రీ కనకదుర్గమ్మ, శివాలయంలో విగ్రహ ప్రతిష్ట

ఆళ్లపల్లి అక్టోబర్ 30(తెలంగాణ పత్రిక)





మండలం మర్కోడు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ కనకదుర్గమ్మ ఆలయంతో పాటు శివాలయంలో విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమాలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. బుధవారం నుంచి వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హోమాలు, యాగాలు, మంత్రోచ్ఛారణలతో ఆధ్యాత్మిక కార్యక్రమాలు కొనసాగాయి. శుక్రవారం శుభముహూర్తంలో అమ్మవారి, పరమశివుని విగ్రహాలకు ప్రాణప్రతిష్ఠ నిర్వహించి, ధ్వజస్తంభాలను ప్రతిష్ఠించారు. అమ్మవారి కృపతో గ్రామ ప్రజలకు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, పాడిపంటలు సమృద్ధిగా కలగాలని, పరమశివుని ఆశీస్సులతో గ్రామంలో శాంతి, సౌభాగ్యం నెలకొనాలని పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాలను పుష్పాలు, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. ప్రతిష్ఠా కార్యక్రమానికి గ్రామస్థులు, పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని, శివుడిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. విగ్రహ ప్రతిష్ఠ అనంతరం ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. దీంతో మర్కోడు గ్రామంలో భక్తి, ఆధ్యాత్మికత వెల్లివిరిసింది. శనివారం శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారికి భక్తులు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించనున్నారు. బోనాల కార్యక్రమంతో ప్రతిష్ఠా మహోత్సవాలు ముగియనున్నాయి. ఆలయాల నిర్మాణం, విగ్రహ ప్రతిష్ఠతో గ్రామానికి ఆధ్యాత్మిక శోభ చేకూరిందని గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఇందిరమ్మ ఇల్లుతో పేద కుటుంబంలో కొత్త వెలుగులు

-సోలిపేటలో సాకారమైన నిరుపేద కుటుంబం సొంతింటి కల

-గృహప్రవేశ వేడుకలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక)



పేదల సొంతింటి కలను నెరవేర్చడమే లక్ష్యంగా ప్రజాప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తోంది. ప్రభుత్వ సంక్షేమ పథకం ద్వారా ఇల్లు మంజూరు కావడంతో రంగారెడ్డి జిల్లా, షాబాద్ మండలం సోలిపేట గ్రామానికి చెందిన ప్రసన్న దయాకర్ కుటుంబంలో ఆనందం వెల్లివిరిసింది. నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ వేడుకను కుటుంబ సభ్యులు, గ్రామస్తుల సమక్షంలో ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ గృహప్రవేశ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన గృహాన్ని సందర్శించారు. కుటుంబ సభ్యులతో కలిసి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని వారికి శుభాకాంక్షలు అందజేశారు. పేద కుటుంబాలకు సొంతింటి సౌకర్యం కల్పించడం ద్వారా వారి జీవితాల్లో భరోసా, భద్రత కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. సొంత ఇల్లు అనేది ప్రతి పేద కుటుంబం జీవితకాల స్వప్నమని, ఆ కల నెరవేరినప్పుడు కలిగే ఆనందం వెలకట్టలేనిదని పలువురు అభిప్రాయపడ్డారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో ప్రసన్న దయాకర్ కుటుంబం సంతోషం వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావాలి చంద్రశేఖర్, సర్పంచులు ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, స్వరూప, మహేందర్ గౌడ్, నాయకులు రవీందర్, యాదయ్య, శ్రీనివాస్ రెడ్డి, సుభాష్ రెడ్డి, రఫీక్, కిషోర్, సూర్య, గౌరీ, దయాకర్, మాణిక్యం, రాఘవరెడ్డి, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్ నినో కరువు కాదు... కాంగ్రెస్ తెచ్చిన కరువు

-రాష్ట్రం లో తుగ్లక్ పాలన చేస్తున్న రేవంత్ రెడ్డి

-బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య

రాజన్న సిరిసిల్ల, తెలంగాణ పత్రిక అక్టోబర్ 30:



ఎల్ నీ నో తో వచ్చిన కరువు కాదు..కాంగ్రెస్ తెచ్చిన కరువు.. రైతులను కడుపు లో పెట్టుకుని . రైతులకు సాగు నీరు ఇచ్చి రైతు బంధు,రైతు భీమా ఇచ్చి, పంటలను కొని రైతులకు అండగా నిలిచిన ఘనత కెసిఆర్ ది... రాష్ట్రం లో తుక్లక్ పాలన చేస్తున్న రేవంత్ రెడ్డి.. కేసీఆర్ పాలన లో కరెంట్ ఎట్లా ఉన్నది...? మీ కాంగ్రెస్ పాలన లో కరెంట్ ఎట్లా ఉన్నదో గ్రామాల్లో రైతులు,ప్రజలు చెపుతారు. కెసిఆర్, కేటీఆర్ పై విప్ ఆది శ్రీనివాస్ నిరాధారమైన ఆరోపణలు చేయడం మానుకోవాలి... కేసీఆర్ కేటీఆర్ ల పై విమర్శించే స్థాయి నీకు లేదని హెచ్చరిక కూ టి లో రాయి తీయ నో డు.ఏట్లో రాయి తీస్తాడా? ఆది శ్రీనివాస్ వ్యవహారం ఉందని ఎద్దేవా చేశారు నీ నియోజక వర్గం వేములవాడ లో కరువు ఉన్నదా? లేదా? ప్రజలను అడుగుతే చెపుతారు. చేతనైతే ..వేములవాడ ఆలయాన్ని యాదాద్రి ఆలయం తరహా లో రాజన్న ఆలయాన్ని దమ్ముంటే నిర్మించు...సిమెంట్ తో కాదు.శిలల తో కట్టాలి.. కమిషన్ ల తో ఆలయ నిర్మాణం చేస్తున్నారు.. అబద్ధపు మాటలు చెప్పి..పబ్బం గడుపుతున్నావ్ అని విమర్శించారు. ఇప్పటికైన ఇచ్చిన హామీలు అమలు చేయాలని, లేనియెడల ప్రజా క్షేత్రం లో గుణపాఠం తప్పదని హెచ్చరించారు. న్యాఫ్స్ కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావుప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాటలు హాస్యాస్పదం గా ఉన్నవి.వరి వేయొద్దని రైతుల నుంచి సెల్ఫ్ డిక్లరేషన్ అడగడం.ఇప్పటి వరకు చూడలేదు రైతులకు సర్కార్ ఏం చేసింది కన్నెపల్లి నుంచి నీటి ఎత్తి పోయకుండా .కిందకు నీళ్లు పోతుంటే చోద్యం చేస్తున్నారు.. కేసీఆర్,కేటీఆర్ లను తిట్టడమే విప్ ఆది శ్రీనివాస్ పని పెట్టుకున్నాడు.. రేవంత్ రెడ్డి మెప్పు కోసం ఆరాట పడుతున్నాడు.అన్ని రంగాలకు హామీలే, ఆంక్షలు పెట్టిన కాంగ్రెస్ సర్కార్.బేకార్ మాటలు బంద్ చేసి, రైతులకి ఏ విధంగా న్యాయం చేయాలి..? ఏం చేయాలో? ఏ విధంగా ఆదుకోవాలి అని ఆలోచించాలి. మూసి సుందరి కరణ తొందరెందుకు? ప్రజాధనం వృథా చేయకుండా .రైతుల్ని ఆదుకోవాలని కేటీఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రజా శ్రేయస్సు కోసం ప్రభుత్వం పాటు పడాలి..లాభ నష్టాలు గురించి ఆలోచించవద్దు. ఇప్పటికైన విమర్శలు మానుకుని, రైతుల్ని ఆదుకోవాలి..ఈ సమావేశం లో పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, న్యాలకొండ రాఘవ రెడ్డి, కుంబాల మల్లారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్,సింగిల్ విండో చైర్మన్ లు బండి దేవదాస్ గౌడ్, గుండారపు కృష్ణారెడ్డి,అన్ని మండలాల అధ్యక్షులు, కౌన్సిలర్లు,బి ఆర్ ఎస్ పార్టీ నేతలు ఉన్నారు.

బాలల హక్కుల పరిరక్షణతోనే బంగారు భవిష్యత్తు





-జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్.
-పోక్సో చట్టం, బాలల భద్రతపై అవగాహన తప్పనిసరి.
-పాత పాల్వంచ జెడ్పీహెచ్ఎస్‌లో 'సురక్షిత్ బచ్‌పన్ అభియాన్'.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక అక్టోబర్ 30

చిన్నారుల హక్కులను కాపాడటం, వారికి సురక్షితమైన వాతావరణాన్ని అందించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డిఎల్ఎస్ఎ) కార్యదర్శి, న్యాయమూర్తి ఎం. రాజేందర్ పేర్కొన్నారు. 'సురక్షిత్ బచ్‌పన్ అభియాన్' (సురక్షిత బాల్యం అభియాన్) కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పాత పాల్వంచలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో (జడ్పీహెచ్ఎస్) ప్రత్యేక న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ.. విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, వ్యక్తిగత భద్రత బాలల రక్షణ చట్టాలపై కనీస అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ముఖ్యంగా పోక్సో (పి ఓ సి ఎస్ ఓ) చట్టం, గుడ్ టచ్ – బ్యాడ్ టచ్, బాలలపై జరిగే వేధింపులు, దోపిడీ ఇతర నేరాల నివారణకు సంబంధించిన చట్టాలను విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అర్థమయ్యే రీతిలో వివరించారు. ఏదైనా ఆపద లేదా వేధింపులు ఎదురైనప్పుడు పిల్లలు భయపడకుండా, తమ సమస్యలను ఉపాధ్యాయులకు లేదా తల్లిదండ్రులకు నిర్భయంగా చెప్పుకునేలా పాఠశాలల్లో స్నేహపూర్వక, సురక్షిత వాతావరణాన్ని కల్పించాలని ఉపాధ్యాయులకు దిశానిర్దేశం చేశారు. బాలల భద్రత పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి, అనుమానాస్పద ఘటనలు దృష్టికి వచ్చినప్పుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు.బాలల రక్షణ హక్కుల పరిరక్షణపై విద్యార్థుల చేత న్యాయమూర్తి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం. పావని, జూనియర్ న్యాయవాది బి. మంగీలాల్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

రూ.75 లక్షలతో ఉర్దూ ఘర్ నిర్మాణానికి శంకుస్థాపన

-63 మంది ముస్లిం ఆడబిడ్డలకు రూ.63 లక్షల విలువైన షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

జగిత్యాల, అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల పట్టణంలోని తీన్ ఖని ప్రాంతంలో రూ.75 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఉర్దూ ఘర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి షాదీముబారక్ పథకం ద్వారా 63 మంది ముస్లిం ఆడబిడ్డలకు మంజూరైన రూ.63 లక్షల విలువైన చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల జిల్లా కేంద్రంలో రూ.235 కోట్ల వ్యయంతో 400 పడకల ఆసుపత్రిని నిర్మిస్తున్నామని తెలిపారు. రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులకు మంత్రులతో కలిసి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో కొన్ని వసతుల పరంగా ఇబ్బందులు ఉన్న నేపథ్యంలో విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలు కల్పించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. ఈ పాఠశాల ద్వారా సుమారు 2,600 మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. అర్బన్ హౌసింగ్ కాలనీలో మసీదు నిర్మాణానికి స్థలం కేటాయించడంతో పాటు నిధులు కూడా మంజూరు చేయడం జరిగిందన్నారు. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. జగిత్యాల ఖిల్లా అభివృద్ధి పనుల కోసం రూ.40 లక్షల నిధులు మంజూరయ్యాయని త్వరలోనే ఆ పనులకు భూమిపూజ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఈఈ లక్ష్మణ్ రావు డీఈ మిలింద్ ఎంఆర్ఓ రామ్మోహన్ మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ జీనత్ పర్వీన్ మున్నా గిరి నాగభూషణం కొత్త మోహన్ గట్టు సతీష్ కొండ అరుణ బడుగు పద్మ క్యాదసు నవీన్ తదితరులు పాల్గొన్నారు.






ప్రజల ప్రాణాలతో చెలగాటం గుంతల రోడ్డుపై గమ్యం చేరేదెలా

-పద్మాజివాడి ఎక్స్ రోడ్డు నుండి బాన్సువాడ కి వెళ్లే రహదారి

కామారెడ్డి ,అక్టోబర్ 30 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల పద్మాజివాడి ఎక్స్ రోడ్డు నుండి బాన్సువాడ వైపు వెళ్లే రహదారి అధ్వానంగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు రోడ్డుపై ఏర్పడిన గుంతలు వాహనాలు. వెళ్లినప్పుడు లేచే దుమ్ముతో ప్రయాణం ప్రమాదకరంగా మారుతుందోఅని. స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రహదారికి తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. గుంతలు తప్పించబోయి ప్రమాదాల బారిన పడే పరిస్థితి. ఈ మార్గంలో ప్రతిరోజు ఆర్టీసీ బస్సులు. కార్లు. ఆటోలు. ద్విచక్ర వాహనాలతోపాటు. భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. రోడ్డుపై గుంతల కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు గుంతలను తప్పించుకునే క్రమంలో ప్రమాదానికి గురవుతున్నారు కొన్ని రోజుల క్రితం రెండు కారు లు ఢీకొన్నాయి. ప్రజా ప్రతినిధులు సైతం ఇదే రహదారి నుండి ఫంక్షనులకు వివిధ కార్యక్రమాలకు హాజరవుతుంటారు. అయినప్పటికీ రహదారి దుస్థితిపై ఎందుకు దృష్టి సాధించడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. పద్మాజివాడి ఎక్స్ రోడ్డు నుండి బాన్సువాడ వైపు వెళ్లే రహదారిని సంబంధిత శాఖ అధికారులు



క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. ముందుగా గుంతలు పూడ్చి అత్యవసర మరమ్మత్తులు చేపట్టడంతోపాటు అవసరమైన నిధులు కేటాయించి. శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రమాదాలు జరిగి స్థలం గుర్తించి సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లిన తర్వాత హడావిడి చేసే కంటే ప్రమాదాలు జరగకముందే అధికారులు స్పందించాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు ఈ రహదారిపై దృష్టి సారించి మరమ్మత్తులు చేపట్టాలని కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు, మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి



-అదనపు కలెక్టర్ నగేష్

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 30 అక్టోబర్

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు, మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో అవసరమైన సదుపాయాలు కల్పించి ప్రమాదాల సంఖ్యను తగ్గించాలని జిల్లా అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన రోడ్ సేఫ్టీ కమిటీ, మత్తు పదార్థాల నియంత్రణ సమావేశంలో జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై, మత్తు పదార్థాలు నియంత్రణపై అదనపు కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో మత్తు పదార్థాలు నియంత్రించి, యువత మత్తుకు బానిస కాకుండా చూడాలని, బ్లాక్ స్పాట్లను గుర్తించాలని ఆయా ప్రాంతాల్లో ప్రమాదాలకు గల కారణాలను క్షేత్రస్థాయిలో విశ్లేషించి, ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలతో సమగ్ర యాక్షన్ ప్లాన్ రూపొందించి నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. రహదారులపై భారీ వాహనాల పార్కింగ్‌ను నియంత్రించాలి అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ..భారీ వాహనాలను రహదారులపై పార్కింగ్ చేయడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, రహదారులపై వాహనాల రాకపోకలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూడాలని సూచించారు. రోడ్డు భద్రతా నిబంధనల అమలుపై సంబంధిత శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, గుర్తించిన బ్లాక్ స్పాట్ల వద్ద ప్రమాదాల నివారణకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సమావేశంలో జెడ్పీ సీఈవో ఎల్లయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రావు,సంబధిత ఏ సి పి లు,ట్రాఫిక్ అధికారులు,మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారు, తదితర రోడ్ భద్రత కమిటీ సభ్యులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

స్నేహబంధానికి సరికొత్త నిర్వచనం.. ఆపదలో మిత్రుడి కుటుంబానికి అండగా డిగ్రీ స్నేహితులు!

-క్లాస్‌మేట్ కుటుంబానికి రూ.పది వేల ఆర్థిక సహాయం అందజేత



పెద్దవంగర, అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక):

ఆపదలో ఉన్న మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచి డిగ్రీ స్నేహితులు మానవత్వాన్ని చాటుకున్నారు. స్నేహబంధం విలువను చాటుతూ రూ. పదివేల ఆర్థిక సహాయం అందించి తమ ఉదారతను చాటుకున్నారు. పెద్దవంగర మండలం చిట్యాల గ్రామానికి చెందిన తమ డిగ్రీ క్లాస్‌మేట్ పోతుకునూరి ప్రవీణ్ భార్య సుమలత అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న డిగ్రీ మిత్రులు స్పందించారు. బాధిత కుటుంబం కష్టకాలంలో ఉందని గుర్తించి ఆర్థికంగా అండగా నిలవాలనే ఉద్దేశంతో మిత్రులంతా కలిసి రూ.10 వేల సహాయాన్ని అందజేశారు.స్నేహం అంటే కేవలం చదువుకునే రోజుల్లో కలిసి ఉండటం, సంతోషాలను పంచుకోవడమే కాకుండా కష్టసమయాల్లోనూ ఒకరికొకరు అండగా నిలవడమేనని తమ ఆచరణతో నిరూపించారు. ఆపదలో ఉన్న మిత్రుడి కుటుంబానికి చేయూత అందించిన వారి సేవాభావం పలువురి ప్రశంసలు అందుకుంది.ఈ కార్యక్రమంలో అనుమాండ్ల ప్రవీణ్ రెడ్డి, గౌరీ సోమన్న, గద్దల సురేష్, పెండ్యాల దయాకర్, బానోతు రవి, అన్నం నవీన్ రెడ్డి, లేతాకుల మహేందర్ రెడ్డి, మచ్చ సతీష్, గార కుమార్ స్వామి, గంజి శ్యామ్ రెడ్డి తదితర డిగ్రీ మిత్రులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రౌండ్ టేబుల్ సమావేశం



కామారెడ్డి , అక్టోబర్ 30, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటిజన్స్ ఫోరం భవనంలో మెదక్,నిజాంబాద్ ఉమ్మడి జిల్లాల అడ్వైజర్ జీ.వై దాస్ ఎల్లం, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఫిరంగి రాజేశ్వర్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పలువురు ఉద్యమకారులు,కళాకారులు నక్సలైట్స్ హాజరై వారి భవిష్యత్ కార్యాచరణ గురించి మాట్లాడడం జరిగింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో కామారెడ్డి నియోజకవర్గంలో అన్ని మండలాల ఉద్యమకారులకు పార్టీల అతీతంగా ఉండాలని సూచించారు. ఉద్యమకారుల విన్నపం తెలంగాణ ఉద్యమంలో ప్రాణ త్యాగాలు చేసిన ఉద్యమకారుల హక్కుల కోసం ప్రధాన డిమాండ్లు చేశారు. 25 వేల పింఛన్, 250 గజముల ఇంటి స్థలం, 10 లక్షల గృహ నిర్మాణం, 10 లక్షల ఆరోగ్య బీమా, ఉద్యమకారులకు గుర్తింపు కార్డు, బస్సు రైలు ల పాసు, ఉద్యమకారులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ కార్యక్రమాలకు ఆగస్టు 15న జనవరి 26న జూన్ 2న ఆవిర్భవ దినోత్సవాలకు ప్రత్యేక ఆహ్వానం ఏర్పాటు కల్పించాలి. తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం,భద్రత, గౌరవం కల్పించాలని కోరారు. అనంతరం కామారెడ్డి జిల్లా కమిటీ మండలాల కమిటీ ఏర్పాటు చేసి పలువురిని ఎన్నుకోవడం జరిగింది. కామారెడ్డి మండలం రాజయ్య, కామారెడ్డి టౌన్ రమేష్ గుప్తా, మాచారెడ్డి మండలం శీతల శ్యామ్, బిక్నూర్ మండలం లింగారెడ్డి, దోమకొండ మండలం ఫిరంగి రాజేశ్వర్, బిబిపేట మండలం చేపియ్యాల ప్రభాకర్, పాల్వంచ మండలం సోటం ఎల్లయ్య ఎన్నుకోవడం జరిగి ప్రత్యేక అభినందలు తెలిపారు.

కల్యాణ్‌నగర్--వెంగళరావునగర్ మార్గంలో వృథాగా పోతున్న తాగునీరు



జూబ్లీహిల్స్ తెలంగాణ పత్రిక

పైపులైన్ వాల్వ్ లీకేజీతో రోడ్డుపైకి ఎగజిమ్ముతున్న నీరు.. పట్టించుకోని జలమండలి అధికారులుహైదరాబాద్: కల్యాణ్‌నగర్ నుంచి వెంగళరావునగర్ వెళ్లే ప్రధాన రహదారిపై తాగునీరు భారీగా వృథా అవుతోంది. రహదారి పక్కన ఏర్పాటు చేసిన నీటి పైపులైన్ వాల్వ్ లీకేజీ కావడంతో నీరు ఉధృతంగా బయటకు ఎగజిమ్ముతూ రోడ్డుపై ప్రవహిస్తోంది. దీంతో విలువైన తాగునీరు పెద్ద మొత్తంలో వృథా అవుతోంది. ఒకవైపు ఎల్‌నినో ప్రభావంతో పలు ప్రాంతాల్లో నీటి ఎద్దడి సమస్యలు తలెత్తుతుండగా, మరోవైపు పైపులైన్ లీకేజీల కారణంగా వేలాది లీటర్ల తాగునీరు వృథాగా పోతున్నా సంబంధిత జలమండలి అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపై నీరు ప్రవహించి నిల్వ ఉండటంతో అటుగా వెళ్లే పాదచారులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా జలమండలి అధికారులు స్పందించి పైపులైన్ వాల్వ్ లీకేజీకి తక్షణమే మరమ్మతులు చేపట్టి, తాగునీటి వృథాను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా బిజినె

సైబర్ నేరాలపై అవగాహనకు మెదక్‌లో ఫ్లాష్ వాక్

-సైబర్ మోసాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

-జెండా ఊపి ప్రారంభించిన జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 30 అక్టోబర్





సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు, వాటి బారిన పడకుండా అప్రమత్తం చేయడమే లక్ష్యంగా మెదక్ పట్టణంలో శుక్రవారం ఫ్లాష్ వాక్ నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ జెండా ఊపి ఫ్లాష్ వాక్‌ను ప్రారంభించారు. అంబేద్కర్ చౌరస్తా నుంచి రామాలయం మీదుగా రాందాస్ చౌరస్తా వరకు ఈ ఫ్లాష్ వాక్ కొనసాగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు రోజుకో కొత్త పద్ధతిలో ప్రజలను మోసం చేస్తున్నారని, ముఖ్యంగా ఆన్‌లైన్ మోసాలు, నకిలీ లింకులు, పెట్టుబడుల పేరుతో మోసాలు, డిజిటల్ అరెస్టుల పేరుతో బెదిరింపుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తుతెలియని వ్యక్తులకు ఓటీపీ, బ్యాంకు ఖాతా వివరాలు, వ్యక్తిగత సమాచారం వెల్లడించవద్దని తెలిపారు. అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకుండా జాగ్రత్త వహించాలని కోరారు. సైబర్ నేరానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రజల్లో సైబర్ భద్రతపై అవగాహన పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఐపీఎస్, డీఎస్పీలు సుభాష్ చంద్రబోస్, రంగనాథ్, సీఐలు మహేష్, ఆర్ఐలు శైలేందర్, రామకృష్ణ, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాల అమలులో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలి

-కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి ,అక్టోబర్ 30, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు వీబీ--జీ రామ్ జీ పథకం ద్వారా పశుగ్రాస సాగును ప్రోత్సహించాలి కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఛాంబర్‌లో శుక్రవారం నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో వివిధ ప్రభుత్వ పథకాల అమలు, పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం, అభివృద్ధి పనుల పురోగతి, ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు చేపట్టాల్సిన ముందస్తు చర్యలపై జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వీబీ--జీ రామ్ జీ పథకం కింద కూలీల భాగస్వామ్యాన్ని పెంచడంతో పాటు, అర్హులైన కూలీల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో అధిక ఉష్ణోగ్రతలు, వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున పశువులకు పచ్చిమేత కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఇందులో భాగంగా వీబీ--జీ రామ్ జీ పథకం ద్వారా పశుగ్రాస సాగును ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమం కింద ఒక్కో లబ్ధిదారునికి గరిష్ఠంగా ఒక ఎకరం వరకు పశుగ్రాసం సాగు చేసుకునే అవకాశం కల్పించనున్నట్లు, ఐదు రకాల అనువైన గడ్డి విత్తనాలతో సాగు చేపట్టనున్నట్లు తెలిపారు. ఒక్కో ఎకరం పశుగ్రాస సాగుకు సుమారు రూ. 18,000 అంచనా వ్యయం ఉంటుందని, దీని ద్వారా సుమారు 30 పని దినాల కూలీ ఉపాధి కల్పించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పశువులకు అవసరమైన పచ్చిమేత అందుబాటులోకి రావడంతో పాటు పశుసంపద పరిరక్షణ, పాల ఉత్పత్తి పెంపు, రైతుల ఆదాయాభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు ఉపాధి కల్పించడంతో పాటు ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం, ప్రధానమంత్రి ఆవాస్ యోజన--గ్రామీణ పథకాలకు సంబంధించి లబ్ధిదారుల జాబ్ కార్డులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హతలను నిర్ధారించాలని అధికారులను ఆదేశించారు. గిరిజన ఆవాస ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన అనుమతుల ప్రక్రియను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు. భూ భారతి పథకానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. భూ పునఃసర్వే పనుల పురోగతిని సమీక్షిస్తూ, నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనులను గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే, సింగూరు జలాశయం నుంచి నీటి సరఫరాకు సంబంధించి రూపొందిస్తున్న ప్రతిపాదనలను సమీక్షించారు. తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమగ్ర ప్రణాళిక రూపొందించాలని, ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రభుత్వ పథకాల అమలులో నిర్లక్ష్యం వహించకుండా, క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. పశుసంపద పరిరక్షణ, రైతుల ఆదాయాభివృద్ధి, గ్రామీణ కూలీలకు ఉపాధి కల్పనకు ప్రాధాన్యమిస్తూ, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా సాధించాలని ఆదేశించారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దామోదర్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ అధికారి విజయపాల్ రెడ్డి, గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారి రమేష్, జిల్లా అటవీ శాఖ అధికారి సూరజ్, రెవెన్యూ డివిజన్ అధికారులు, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి, అదనపు జిల్లా సర్వే మరియు భూ రికార్డుల అధికారి, మండల ప్రత్యేక అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్, తహసీల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, గృహ నిర్మాణ శాఖ ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైలు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి

-కొత్తూరు రైల్వే స్టేషన్ సమీపంలో విషాద ఘటన

-మృతుడి వివరాల కోసం పోలీసుల ఆరా.. ఆచూకీ తెలిస్తే సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక)



రంగారెడ్డి జిల్లా,కొత్తూరు రైల్వే స్టేషన్ పరిధిలో జరిగిన రైలు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృత్యువాత పడ్డాడు. గురువారం అక్టోబర్ 29న ఉదయం సుమారు 10 గంటల సమయంలో కాచిగూడ నుంచి అశోకపురం వైపు వెళ్తున్న ఎక్స్‌ప్రెస్ రైలు (12785) కింద పడి సుమారు 30 నుంచి 35 సంవత్సరాల వయస్సు గల వ్యక్తి మృతి చెందినట్లు రైల్వే పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై స్టేషన్ మాస్టర్ విష్ణువర్ధన్ ఫిర్యాదు చేయడంతో రైల్వే హెడ్ కానిస్టేబుల్ డి. మల్లేశ్వర్ కేసు నమోదు చేసుకుని విచారణ ప్రారంభించారు. ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి ఎవరనే విషయాన్ని గుర్తించేందుకు పోలీసులు వివిధ కోణాల్లో వివరాలు సేకరిస్తున్నారు. మృతుడు ఎరుపు రంగు టీషర్ట్, నీలం రంగు ప్యాంటు ధరించి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. అతడి కుడి చేతిపై, ఎడమ భుజంపై శంఖం ఆకారంలో టాటూలు ఉన్నాయని, ఇవి గుర్తింపు కోసం ముఖ్యమైన ఆనవాళ్లుగా ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రాథమిక అంచనా ప్రకారం మృతుడు ఒడిశా లేదా బీహార్ రాష్ట్రానికి చెందిన వ్యక్తి అయి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. మృతదేహాన్ని షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచారు. మృతుడి గురించి తెలిసినవారు, అతడి కుటుంబ సభ్యులు లేదా బంధువుల ఆచూకీ తెలిసినవారు షాద్‌నగర్ రైల్వే పోలీసులకు సమాచారం అందించాలని అధికారులు కోరుతున్నారు. వివరాలకు ఫోన్ చేయగలరు,9948090426 మృతుడి గుర్తింపు ప్రక్రియలో ప్రజలు సహకరించి పోలీసులకు సమాచారం అందించాలని రైల్వే పోలీసులు విజ్ఞప్తి చేశారు.

పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది

-టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

కామారెడ్డి, అక్టోబర్ 30 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా సారంపల్లి గ్రామంలోని 6వ వార్డులో సంగిశెట్టి అంజవ్వ--రాజయ్య దంపతుల నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, నూతన గృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అంజవ్వ--రాజయ్య దంపతులకు నూతన వస్త్రాలు, వంట సామగ్రిని అందజేసి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేద ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉంటుందని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడంలో ఇందిరమ్మ ఇళ్లు ఎంతో ఉపయోగపడుతున్నాయని, ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలతో ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా నూతన గృహప్రవేశం చేసుకున్న అంజవ్వ--రాజయ్య కుటుంబానికి సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోని, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మామిళ్ల అంజన్న, కామారెడ్డి జిల్లా సేవాదళ్ అధ్యక్షులు మున్సిపల్ కౌన్సిలర్ గడ్డమీది మహేష్, డిసిసి ఉపాధ్యక్షులు సబ్బాని కృష్ణ హరి, పంపరి లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్లు, జమీల్, రవీందర్ గౌడ్, చాట్ల వంశీ, యూత్ నాయకులు, బండారి శ్రీకాంత్,మున్ను, ఆబిద్, రాహుల్, హైమద్, నవీన్, పండు శ్రీకాంత్, శశి, గ్రామ సభ్యులు ఉన్నారు.

నేతాజీ నగర్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం

- నెలకొన్న సమస్యలపై జలమండలి అధికారుల దృష్టికి.

-పరిష్కరించిన బేరి రామచందర్ యాదవ్.

తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి శేలింగంపల్లి నియోజకవర్గం అక్టోబర్ 30.



శేర్లింగంపల్లి లోని గచ్చిబౌలి డివిజన్ నల్లగండ్ల నేతాజీ నగర్ కాలనీలో నెలకొన్న సమస్యలపై జలమండలి అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించారు కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్. నేతాజీ నగర్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నుండి మురుగునీరు ఇండ్లలోకి వస్తుందని కాలనీ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని జలమండలి అధికారులకు సమాచారం అందించారు. ఈ విషయం సూపర్వైజర్ సురేష్ కి సమాచారం ఇవ్వగా వారు సిబ్బందిని పంపించి కాలనీలో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యని దగ్గరుండి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకున్నారు కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్, అసోసియేషన్ సభ్యులు కాలనీ సభ్యులు శంకర్ నాయక్, దశరథ్ నాయక్, గణేష్ నాయక్, రాంబాబు నాయక్. సమస్యను జలమండలి సిబ్బంది అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మురుగునీటి సమస్యను పరిష్కరించారు.

రాజన్న ఆలయ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

-దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్

-రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష

-వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ -30, తెలంగాణ పత్రిక.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి, భక్తులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ అధికారులకు సూచించారు.వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో చేపడుతున్న శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనుల పురోగతిపై శుక్రవారం హైదరాబాద్‌లో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హన్మంతరావు అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు.ఈ సందర్భంగా రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనుల పురోగతి, వివిధ దశల్లో ఉన్న పనులు, టెండర్ ప్రక్రియ, , భక్తులకు కల్పించాల్సిన మౌలిక వసతులు తదితర అంశాలపై సమీక్షించారు. ఇప్పటికే చేపట్టిన పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయడంతో పాటు, మంజూరైన పనులకు సంబంధించిన ప్రక్రియను వేగవంతం చేయడంపై చర్చించారు.ఆలయ అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకెళ్లాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని ప్రిన్సిపల్ సెక్రటరీ సూచించారు. ఉన్నతాధికారుల సూచనలకు అనుగుణంగా ఆలయ అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులకు తెలిపారు.ఈ సమావేశంలో ఆర్ అండ్ బీ సీఈ రాజేశ్వర్ రెడ్డి, దేవాదాయ శాఖ ధార్మిక సలహాదారు గోవింద హరి తదితరులు పాల్గొన్నారు.